పేజీలు :12
వేల :5/-

మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR)

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 180 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 01-10-2026 పేజీలు 15 వేల 5/-

అమెరికా, సింగపూర్‌లలో కేటీఆర్ పెట్టుబడులు

ఆయన భార్య, అత్త పేర్లపై హైటెక్ సిటీ వద్ద 3 ఫైవ్‌స్టార్ హోటళ్లు.. సర్వీస్ అపార్ట్‌మెంట్

ఆర్నెల్ల కిందటే వారి పేరుమీదికి మారాయి

ఇది అబద్ధమైతే నా పేరు మార్చుకుంటా

కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన ఆస్తులు, బంధువుల ఆస్తులపై శ్వేతపత్రం అడగాలి

దళితుడిని అధ్యక్షా అని పిలవాల్సి వస్తుందనే రెండున్నరేళ్లుగా కేసీఆర్ అసెంబ్లీకి రావట్లే

ఇక సిరిసిల్లపై గురి.. ఇక్కడ గెలిచే ఎమ్మెల్యేని మంత్రిని చేస్తాం..

సభలో సీఎం రేవంత్

హైదరాబాద్, సెప్టెంబరు 30 మీడియా టుడే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అమెరికా, సింగపూర్‌లలో పెట్టుబడులు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఉన్న మూడు దక్కన్ సెరాయ్ ఫైవ్‌స్టార్ హోటళ్లు, ఎట్ హోమ్ సర్వీస్ అపార్ట్‌మెంట్ కూడా కేటీఆర్‌వేనన్నారు. ఆంధ్రావాళ్ల పేరుమీద ఉన్న ఈ రూ.వేల కోట్ల విలువైన ఆస్తులు ఆరు నెలల కిందటే కేటీఆర్ పేరుమీదికి మారాయని తెలిపారు. మూడు దక్కన్ సెరాయ్ హోటళ్లు కేటీఆర్, ఆయన భార్య, అత్త పేరుమీద ఉన్నట్లు తాను నిరూపించలేకపోతే తన పేరు మార్చుకుంటానన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన ఆస్తులతోపాటు కేసీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు, ఆయన బంధువుల ఆస్తులపై శ్వేతపత్రం అడగాలని సవాల్ చేశారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. “తండ్రి కొడుకులం కలిసుండటానికి హైదరాబాద్‌లో యోగ్యమైన ఇల్లు లేక.. తన తండ్రి చెట్ల కింద, తాను నానక్‌రామ్‌గూడ రాళ్ల సందుల్లో బతుకుతున్నామన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నడు. అవలీలగా అబద్ధాలు చెబుతున్నడు. జన్వాడ, శంకర్‌పల్లి, మొయినాబాద్‌లలోని కేటీఆర్, ఆయన చెల్లెలు, ఆయన బావ ఫాంహౌస్‌లు, ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ సరిపోకపోతే.. హైటెక్ సిటీ పక్కన ఉన్న దక్కన్ సెరాయ్ హోటల్లో కలిసుండొచ్చు కదా?” అని రేవంత్ అన్నారు. కేటీఆర్‌కు ఉన్న మూడు దక్కన్ సెరాయ్ హోటళ్లలో.. ఒక్కో హోటల్లో 190 రూములు ఉన్నాయని, కేసీఆర్ కుటుంబంతోపాటు వారి జాతి మొత్తం వచ్చినా ఆ హోటల్లోని రూములు సరిపోతాయని వ్యాఖ్యానించారు. ఈ వివరాలను ‘పార్ట్- 2’లో కూర్చోబెట్టి అడుగుదామనే అసెంబ్లీలో చెప్పలేదన్నారు. “కేటీఆర్‌కు వందల ఎకరాల భూములు, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌లో బంగళాలు ఉన్నాయి. అమెరికా, సింగపూర్‌లలో పెట్టుబడులూ ఉన్నాయి. ఒకనాటి దుబాయి పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుక్కి.. ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎట్ల వచ్చినయి? సిరిసిల్ల నుంచి దుబాయికి వెళ్లిన కార్మికుల బతుకులు ఎట్లున్నయి? సిరిసిల్ల ఓట్లు.. పచ్చనోట్లుగా మారి వేల కోట్ల విలువైన ఆస్తులు ఎట్ల వచ్చినవో ఒక్కసారి ఆలోచన చేయండి” అంటూ సిరిసిల్ల ప్రజల్ని ఉద్దేశించి రేవంత్ అన్నారు. కేటీఆర్‌ను భజాన మోసిన ఈ ప్రాంత ప్రజల బతుకులు అట్లాగే ఉన్నాయని, చేనేత కార్మికుల బతుకులు చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే.. ఇక్కడి నుంచి గెలిచిన బిడ్డ క్యాబినెట్లో మంత్రి అయి వస్తారని ప్రకటించారు. పెద్ద కొడుకులా తోడుండి కష్టాలు తీరుస్తారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పద్మశాలి నేతను గెలిపించి శాసనమండలికి పంపిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్, కేటీఆర్‌లకు గతమే తప్ప భవిష్యత్తు ఉండబోదని రేవంత్ జోస్యం చెప్పారు. సిరిసిల్లలో ఇక బీఆర్ఎస్ జెండా ఎగరబోదన్నారు. రాష్ట్రంలో 2034 వరకూ తమ ప్రజా పాలననే ప్రజలు అధికారంలో ఉంచుతారని ధీమా వ్యక్తం చేశారు.



దళితుడిని అధ్యక్షా అనాల్సి వస్తుందనే..

దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చుంటే కేసీఆర్ ఓర్వలేకపోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దళితుడిని అధ్యక్షా అనాల్సి వస్తుందనే గత రెండున్నరేళ్లుగా ఆయన అసెంబ్లీకే రావడంలేదన్నారు. అసెంబ్లీ ముందు స్పీకర్‌కు జరిగిన అవమానం అందరూ చూశారని, స్పీకర్‌ను పట్టుకుని అలా తిట్టడం హర్షించదగినదేనా? అని ప్రశ్నించారు. “అట్లెందుకు తిడతవు దొరా.. అంటూ ఎర్రవల్లి దగ్గర డప్పు కొట్టి అడిగితే.. పసుపు నీళ్లతో కడుగుతవా? దొర అహంకారమా నీకు?” అంటూ కేసీఆర్‌పై రేవంత్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని 20 శాతం దళితులు, పది శాతం గిరిజనులు ఈ అవమానాన్ని మర్చిపోలేరన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో కడిగించిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం నుంచి బహిష్కరించే దాకా ఈ దళిత సమాజం వదలబోదన్నారు. కుటుంబ పాలన, గడీల ముందర బాంచెన్ దొర బతుకులు కావాలా? లేక దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు అధికారం ఉండే ఇందిరమ్మ రాజ్యం కావాలా.. అన్నది ప్రజలే తేల్చుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి, మహ్మ?షగౌడ్‌ల జోడీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రెండోసారి అధికారంలోకి తీసుకురానుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన విజయశాంతిని ఎమ్మెల్సీని చేసుకున్నామని, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను, చాకలి ఐలమ్మ మనుమరాలిని మహిళా కమిషన్ సభ్యులుగా నియమించుకున్నామని తెలిపారు. “కేసీఆర్ మొదలు పెడితే.. రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నడని ఆయన బంట్రోతులు అంటున్నరు. కరీంనగర్ కలెక్టర్ కార్యాలయాన్ని వారే పూర్తిచేసి ఉంటే.. రిబ్బన్ కటింగ్ చేయడానికి బదులు బస్టాండ్‌లో జేబులు కత్తిరించుకుంటూ తిరిగారా?” అని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆడబిడ్డలకు పెట్టే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు తీసుకున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. వచ్చే బతుకమ్మకు ఆడబిడ్డలకు చిలకపచ్చ రంగు చీర ఇస్తామని ప్రకటించారు.

తెలంగాణలో వచ్చేది మా ప్రభుత్వమే

బీజేపీతో ఎలాంటి పొత్తు ఉండదు

ఇండియా టుడే సదస్సులో కేటీఆర్ స్పష్టీకరణ



హైదరాబాద్,సెప్టెంబరు 30 మీడియా టుడే

తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొచ్చిలో నిర్వహించిన ఇండియా టుడే సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రీకాల్, రిగ్రేట్, రీవోల్ట్(ఆర్ఆర్ఆర్) పరిస్థితి కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు పునరాలోచిస్తున్నారని చెప్పారు. బీజేపీతో బీఆర్ఎ?సకు ఎలాంటి పొత్తు ఉండదని, 26 ఏళ్లలో బీజేపీతో ఒక్కసారీ పొత్తుపెట్టుకోలేదని గుర్తు చేశారు.

2న ‘జైల్ భరో ఆందోళన్’

హైదరాబాద్,సెప్టెంబరు 30 మీడియా టుడే



కేంద్ర ఎన్నికల సంఘం వైఖరిని నిరసిస్తూ మహాత్మా గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2న ముంబైలోని శివాజీ పార్క్ వేదికగా ‘జైల్ భరో ఆందోళన్’ చేపట్టనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. బుధవారం ముంబైలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ఎన్నికల సంఘం పనితీరు దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందంటూ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముంబైలో ప్రారంభం కానున్న ఈ ఆందోళనను త్వరలోనే దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాలకు విస్తరింపజేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. మరోవైపు, ఈసీ తీరును తప్పుపడుతూ అక్టోబర్ 4న ముంబైలో మహా మార్చ్ నిర్వహించనున్నారు.

ఫారం 6కు ‘సర్’ ధ్రువీకరణ అక్కర్లేదు: ఈసీ

ఓటు నమోదుకు ఫారం ఒక్కటీ సమర్పిస్తే చాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: మీడియా టుడే



ఓటు నమోదుకు సమర్పించే ఫారం-6 దరఖాస్తులో అదనపు వివరాల ధ్రువీకరణ ఇక అవసరం లేదు. తెలంగాణ, ఏపీ సహా ప్రత్యేక సమగ్ర సర్వే (సర్) పూర్తయిన అన్ని రాష్ట్రాల్లో ఈ అనుబంధ ధృవీకరణను ఎన్నికల సంఘం (ఈసీ) తొలగించింది. సర్ నిర్వహించే రాష్ట్రాల్లోనే ఇది కొనసాగుతుందని స్పష్టం చేసింది. సర్ సమయంలో ఫారం-6కు అదనంగా ఒక డిక్లరేషన్‌ను ఈసీ జోడించింది. గత సర్‌లోని తమ వివరాలు లేదా తమ తల్లిదండ్రులు, అవి కూడా లేకపోతే నాయినమ్మ/అమ్మమ్మ, తాతయ్య వివరాలు (పోలింగ్ బూత్ నంబర్, క్రమ సంఖ్య తదితర) నమోదు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ ఇబ్బంది తప్పింది. ఈసీఐనెట్ యాప్, పోర్టల్‌తోపాటు, రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారుల పోర్టళ్ల నుంచి ఈ అనుబంధ ధృవీకరణను తొలగించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. దీంతో ఇకపై ఓటు కోసం దరఖాస్తు చేసుకునేవారు ఫారం-6 ఒక్కటి సమర్పిస్తే చాలు.

నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



హైదరాబాద్, సెప్టెంబరు 30:మీడియా టుడే

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం జరగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు తగిన సమాచారంతో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్ల కరువు భత్యాల(డీఏ)పై చర్చ జరగనుంది. దసరా నుంచి రెండు డీఏలను అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో డీఏలకు క్యాబినెట్ ఆమోదం తెలపనుంది. ధరణి, 22-ఏ, ఇతర రెవెన్యూ శాఖ అంశాలు, సాగునీటి పారుదలపై చర్చించే అవకాశాలున్నాయి. క్యాబినెట్ సమావేశంలో సిరిసిల్లలోని సుందరయ్య నగర్, బద్దం ఎల్లారెడ్డి నగర్, రాజీవ్ నగర్, పద్మానగర్‌లలో ఉన్న ఆరు వేల ఇళ్లకు హక్కులు కల్పించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. కాలనీలు ఏర్పాటై 30-40 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు అక్కడుంటున్న వారి ఇళ్లకు సంబంధించి క్రయ విక్రయాలు, వారసత్వ బదిలీ చేసుకునేందుకు అవకాశం లేదు. ఈ మేరకు అక్కడుంటున్న వారి ఇళ్లపై వారికే పూర్తి హక్కులు కల్పించేలా క్యాబినెట్‌లో ఆమోదం తెలిపే అవకాశం ఉందని తెలిసింది. మరోవైపు ఈషా ఫౌండేషన్‌కు కొంత భూమిని కేటాయించేందుకు అవకాశం ఉందని, సంబంధిత ఫైలు క్యాబినెట్ అజెండాలో ఉందని సమాచారం.

సంతకాలు లేకున్నా జీఎస్టీ నోటీసులు సబబే

అధికారి పేరు,హోదా ఉంటే చాలు: హైకోర్టు

జీఎస్టీ నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన 200కుపైగా పిటిషన్ల కొట్టివేత

రూ.1500 కోట్ల బకాయిల వసూలుకు ఓకే



హైదరాబాద్, సెప్టెంబరు 30 : మీడియా టుడే

వస్తు సేవల పన్ను(జీఎస్టీ) వసూళ్ల అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. జీఎస్టీ అధికారులు జారీ చేసే షోకాజ్ నోటీసులు, బ్యాంకు ఖాతాల జప్తు ఉత్తర్వులపై రాతపూర్వకంగా లేదా డిజిటల్ సంతకాలు లేకపోయినా అవి చట్టబద్ధమైనవేనని స్పష్టం చేసింది. జీఎస్టీ షోకాజ్, అటాచ్‌మెంట్ ఆర్డర్‌పై అధికారి పేరు, హోదా ఉంటే చాలని పేర్కొంది. జీఎస్టీ విభాగం వినియోగిస్తున్న కంప్యూటర్ బేస్డ్ నోటీసు జారీ విధానాన్ని, అందుకోసం వినియోగిస్తున్న టెక్నాలజీని, డిజిటల్ కీ, డిజిటల్ సంతకం విధానాన్ని సమర్థించింది. ఈ మేరకు జీఎస్టీ నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన 200కు పైగా పిటిషన్లను కొట్టేసింది. ఈ నేపథ్యంలో దాదాపు రూ.1500 కోట్ల బకాయిలు ఆయా వ్యాపారులు, సంస్థల నుంచి ప్రభుత్వానికి వసూలు కానున్నాయి.సంతకాలు లేకుండా జారీ చేసిన జీఎస్టీ నోటీసులు చెల్లవని, అవి చట్ట విరుద్ధమని పేర్కొంటూ హైకోర్టులో దాదాపు 200కు పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. డిజిటల్ సంతకాలు ఉంటాయని అధికారులు చెబుతున్నప్పటికీ సదరు నోటీసులను డౌన్‌లోడ్ చేసుకుంటున్నప్పుడు డిజిటల్ సంతకాలు కాగితంపై కనిపించడం లేదని పిటిషనర్లు ఆరోపించారు. ఈ పిటిషన్లపై తొలుత విచారణ చేపట్టిన ద్విసభ్య ధర్మాసనం సంతకాలతో కూడిన నోటీసులు మళ్లీ జారీ చేయాలని గతంలో తీర్పు ఇచ్చింది. అయితే అదే అంశంపై మరిన్ని పిటిషన్లు దాఖలు కావడంతో ఈ అంశంపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్, జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం సుదీర్ఘంగా విచారణ చేపట్టింది. అన్ని వర్గాల వాదనలు విన్న త్రిసభ్య ధర్మాసనం.. జీఎస్టీ కంప్యూటర్ బేస్డ్ నోటీసు జారీ ప్రక్రియను సమర్థించింది. డిజిటల్ సంతకాలు కనిపించినా కనిపించకపోయినా జీఎస్టీ నోటీసులు చట్టబద్ధమేనని పేర్కొంది. జీఎస్టీ నోటీసులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే జీఎస్టీ చట్టం నిర్దేశించిన విధానంలో అప్పీలు చేసుకోవచ్చని స్పష్టంచేసింది. అలాగే ప్రస్తుత కేసుల్లో ప్రభుత్వం జారీ చేసిన జీఎస్టీ డిమాండ్ నోటీసులకు సంబంధించిన బకాయిలను పిటిషనర్లు రెండు వారాల్లోగా చెల్లించాలని పేర్కొంది.

పహల్గాం ఉగ్రవాది మూసా హతం

శ్రీనగర్, సెప్టెంబరు 30: మీడియా టుడే



గత ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం దాడిలో పాల్గొన్న లష్కర్ ఎ తొయిబా ఉగ్రవాది, మోస్ట్ వాంటెడ్ సులేమాన్ షా అలియాస్ హాషిమ్ మూసాను భద్రతా బలగాలు బుధవారం ఓ ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. బుద్గామ్ జిల్లాలోని యూస్‌మార్గ్ కొరాగ్ ప్రాంతంలో ఉగ్రవాదుల కదలికలపై సమాచారం అందుకున్న జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ జవాన్లు, భారత సైన్యం సంయుక్తంగా ఆపరేషన్ కొరాగ్ నిర్వహించి మూసాను హతమార్చాయి. పహల్గాంలో దాడికి పాల్పడ్డ నలుగురు ఉగ్రవాదుల ఫొటో గతంలోనే వైరల్ అయింది. ఫొటోలోని మిగతా ఉగ్రవాదులను ఇప్పటికే వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మట్టుబెట్టగా బుధవారం మూసాను అంతమొందించారు. ఎదురుకాల్పుల్లో మూసా హతమయ్యాయడని భద్రతా బలగాలకు చెందిన చినార్ కోర్ తెలిపింది. ఆపరేషన్ కొరాగ్‌లో మూసా హతమవడంతో పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదులందరినీ మట్టుబెట్టినట్లయింది.

రేవంత్.. సిరిసిల్ల అభివృద్ధిని చూసి నేర్చుకో

కేటీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు: హరీశ్‌రావు



హైదరాబాద్,సెప్టెంబరు 30 : మీడియా టుడే

“పోలీసులు, కాంగ్రెస్ గుండాలు, కార్యకర్తలను తీసుకొని సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్లపై దండయాత్రకు వెళ్తున్నాడట. దండయాత్ర చేయడానికి సిరిసిల్ల ఏమైనా శత్రురాజ్యమా..? తెలంగాణలో లేదా..? కేటీఆర్‌కు ముందు.. తరువాత ఎలా అభివృద్ధి జరిగిందో సిరిసిల్ల ప్రజలను అడగండి. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అద్భుతంగా, ఆదర్శ నియోజకవర్గంగా సిరిసిల్లను కేటీఆర్ తీర్చిదిద్దారు. సిరిసిల్లకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమం ఎలా చేయాలో రేవంత్ నేర్చుకొని రావాలి” అని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. బుధవారం సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులోని జోరాస్ట్రియన్ క్లబ్‌లో జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదు సన్నాహక సమావేశంలో హరీశ్ మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మెదటి ఏడాదే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను నమ్మించి వంచించారని ఆరోపించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న రెండు పట్టభద్ర ఎమ్మెల్సీ నియోజకవర్గాలు, ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం తథ్యమని అన్నారు. కాగా, మంచిర్యాల జిల్లా(జైపూర్) సింగరేణి విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తయ్యే కరెంటును రాజస్థాన్‌కు కట్టబెట్టడం తగదని, ఆ ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

మీడియా టుడే
గురువారం అక్టోబర్ 01, 2026

కేటీఆర్ పాస్‌పోర్ట్ జప్తు కుట్ర

రేవంత్ రెడ్డిది మరుగుజ్జు మనస్తత్వమంటూ ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు తీవ్ర ధ్వజం!



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 30: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను తీవ్రతరం చేసిందని, అందులో భాగంగానే ఆయన పాస్‌పోర్ట్‌ను జప్తు చేయాలనే కుట్రకు తెరలేపిందని ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాజ్యాంగ బద్ధమైన సంస్థ యాంటీ కరెప్షన్ బ్యూరో-ాజదీ కోర్టు ద్వారా ఈ కుట్ర పన్నడం అత్యంత దుర్మార్గమైన అధికార దుర్వినియోగం, సీఎం రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వానికి, ఈర్ష్యాసూయలకు అద్దం పడుతోందని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ప్రజలచే ఎంపికైన నేతపై నీచ రాజకీయాలు

కేటీఆర్ ఒక రాజ్యాంగబద్ధమైన శాసనసభ్యుడిగా, రెండుసార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తుచేశారు. దేశంలోనే గుర్తింపు పొందిన ఒక ప్రధాన రాజకీయ పార్టీకి ఆయన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్నతమైన స్థానంలో కొనసాగుతున్నారని తెలిపారు. ఇటువంటి ఔన్నత్యాన్ని , రాజ్యాంగ నిబద్ధత కలిగిన ఒక ప్రజానేత పాస్‌పోర్ట్‌ను జప్తు చేయాలని కోర్టుల ద్వారా ఆర్డర్లు తెప్పించడం వెనుక రేవంత్ రెడ్డి ఈర్ష్య, అసూయ, ద్వేషపూరిత మనస్తత్వం స్పష్టంగా కనిపిస్తోందని శ్రవణ్ దాసోజు విమర్శించారు.

ఏసీబీని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం

రాష్ట్రంలో యాంటీ కరెప్షన్ బ్యూరో పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో, ఆయన చేతిలో తోలుబొమ్మలా పనిచేస్తోందని ఆరోపించారు. కోర్టులను తప్పుదోవ పట్టించడానికి, ప్రతిపక్షాన్ని అణచివేయడానికి, రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీని నీచంగా వాడుకుంటోందనేదానికి గతంలో అనేక ఉదాహరణలు ఉన్నాయని, ఇప్పుడు కేటీఆర్ విషయంలోనూ అదే జరుగుతుందని దుయ్యబట్టారు.

అంతర్జాతీయ వేదికలపై కేటీఆర్ గళాన్ని ఆపలేరు

కేటీఆర్ విదేశాలకు వెళ్లకుండా, విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రసంగాలు చేయకుండా అడ్డుకోవాలని, కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సాధించిన విజయాలను ప్రపంచానికి చాటిచెప్పకుండా కుట్ర పన్నుతున్నారని శ్రవణ్ దాసోజు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుండిర్వస్తోనే వ్యవహారం. ఇది 'గ్లోబల్ విలేజ్' అని, హైదరాబాద్‌లో కూర్చొని జూమ్, టీమ్స్, గూగుల్ మరియు ఇతర కాన్ఫరెన్స్ టెక్నాలజీల ద్వారా ప్రపంచం మొత్తంతో మాట్లాడే సాంకేతికత అందుబాటులో ఉందని ఆయన హితవు పలికారు. కనీస విజ్ఞత, విద్యాసంస్కారాలు లేకుండా ఒక మూర్ఖుడిలా రేవంత్ సర్కార్ వ్యవహరిస్తోందని విమర్శించారు.

అరచేత్తో సూర్యకాంతిని ఆపలేరు

కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, తెలంగాణ ఉద్యమ చరిత్రను, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి తెలపడాన్ని ఆపడం ఎవరి తరం కాదని హెచ్చరించారు. కేటీఆర్ ప్రాబల్యాన్ని చూసి ఓర్వలేక కులు రాజకీయాలు చేస్తున్న రేవంత్ మోసాలు ఎండగడుతాం. సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సాధించిన ప్రగతిని ప్రపంచానికి తెలియజేయడాన్ని అడ్డుకోవడం రేవంత్ రెడ్డి అండ్ కంపెనీ వల్ల కాదని స్పష్టం చేశారు. కనీస విజ్ఞత లేకుండా, అధికార దురహంకారంతో ఏసీబీ పోలీసులతో తోలుబొమ్మలాట ఆడిస్తూ ఏసీబీ కోర్టులో పిటిషన్లు వేయడం, దానిపై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు ఇవ్వడం కేవలం ఒక జోక్‌లాంటిదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఈ నీచ రాజకీయాలను, కక్షసాధింపు చర్యలను మానుకోవాలని, లేదంటే ప్రజల నుంచి తీవ్ర తిరుగుబాటును ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్సీ డా. శ్రవణ్ దాసోజు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తం కావాలి

అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు చేయించాలి: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) , సెప్టెంబర్ 30 న్యూస్ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి, వారి ఓట్లను పెద్ద ఎత్తున నమోదు చేయించేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం జిల్లెలగూడలోని సామ యాదిరెడ్డి గార్డెన్స్‌లోమహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ ట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశానికి సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, డివిజన్, కాలనీ పరిధిలో ఉన్న పట్టభద్రులను గుర్తించి, ఓటు నమోదుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గానికి ఓటర్ల జాబితాను తాజాగా రూపొందించే ప్రక్రియ కొనసాగుతోంది. అర్హత తేదీ నవంబర్ 1, 2026 కాగా, పట్టభద్రులు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6, 2026 చివరి తేదీగా అధికారులు ప్రకటించారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదై ఉన్నవారు కూడా ఈసారి తాజా జాబితాలో చేరేందుకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తలు సమష్టిగా పనిచేసి సురభి వాణీదేవి గెలుపునకు కృషి చేసిన విషయాన్ని సబిత ఇంద్రారెడ్డి గుర్తుచేశారు. అదే సమన్వయం, పట్టుదలతో రాబోయే ఎన్నికల్లోనూ ప్రతి కార్యకర్త తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. అభ్యర్థి ఎవరైనా కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త తన పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి, వారికి అవసరమైన సమాచారం అందించి, నమోదు ప్రక్రియలో సహకరించాలని కోరారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా గ్రామాలు, డివిజన్లు, కాలనీల వారీగా కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సన్నాహక సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యారంగానికి బడ్జెట్‌లో 20 శాతం నిధులు కేటాయించాలి

బాలాపూర్ మండలంలో తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ పర్యటన

- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని డిమాండ్



బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 30 న్యూస్ తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ప్రతినిధులు బాలాపూర్ మండలంలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ముఖ్యంగా బాలాపూర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలను సందర్శించిన ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పాఠశాలకు సంబంధించిన సమస్యలు, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం లెనిన్ నగర్, చింతలకుంటలోని ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. లెనిన్ నగర్‌లో మధ్యలోనే నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణాన్ని పరిశీలించిన ప్రతినిధులు.. నిర్మాణం పూర్తికాకపోవడంతో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరాలను సేకరించారు. అనంతరం బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ పాఠశాల ఎదుట కమ్యూనిటీ సమావేశం నిర్వహించి స్థానిక ప్రజలతో విద్యా రంగం, స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ పీపుల్స్ ఫ్రంట్ ప్రతినిధులు ప్రతి మండలానికి రెండు తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను పెంచి, విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి మురళి, స్రుజన యాదవ్, ప్రొఫెసర్ పద్మజ, కుమారన్న, తెలంగాణ శ్యామ్, ఎం.వి. ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, వెంకటస్వామి సాధన కమిటీ సభ్యులు మారబోయిన నరేందర్, కొల్లూర్ భీమేష్, సూర్యగంటి రంజిత్ కుమార్, రాజ్ మంగ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీలకు చెందిన నేతలు గట్టు కొండల్, కుమార్, గట్టు మహిపాల్, గట్టు బాలకృష్ణ, ముకుందం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

100 పడకల ఆసుపత్రి మంజూరు ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

అభివృద్ధి మాది... ఆర్భాటం మీదా - జీవో బీఆర్ఎస్‌ది.. శిలాఫలకం కాంగ్రెస్‌దా?

రూ.26 కోట్ల నిధులు, జీవో నెంబర్ 442 తేదీ 09.08.2023 ప్రభుత్వ రికార్డులే రుజువు చేస్తున్నాయి

ఎమ్మెల్యే కమీషన్ల కోసమే ఆసుపత్రి పనుల్లో జాప్యం - సోషల్ మీడియా యుగంలో మీ అబద్ధాలు దాగవు మంత్రి !


నాడు కేసీఆర్ హయాంలో ఉచిత డయాలసిస్.. నేడు కాంగ్రెస్ పాలనలో రోగులకు అవస్థలు!

మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



కోదాడ, సెప్టెంబర్ 30 (మీడియా టుడే)-: కోదాడ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. వినూత్నంగా జీవో నెంబర్ 442 ఉన్న టీ షర్ట్ ను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కోదాడలో కాంగ్రెస్ పార్టీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి ఒక పెద్ద అబద్ధాన్ని నిజం చేయాలని చూస్తున్నారని, 100 పడకల ప్రభుత్వాసుపత్రిని తామే తీసుకొచ్చినట్లు డబ్బా కొట్టుకుంటున్నారని బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వ రికార్డుల సాక్షిగా వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నానని ఆయన తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పెరుగుతున్న జనాభాకు, కోదాడ ప్రజల అత్యవసర వైద్య అవసరాలకు అనుగుణంగా, మాతా--శిశు ఆరోగ్యాన్ని లక్ష్యంగా చేసుకుని 30 పడకల ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయించానని తెలిపారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో, తన పట్టుదలతో రూ. 26 కోట్ల నిధులు మంజూరు చేయించామని పేర్కొన్నారు. జీవో నెంబర్ 442, తేదీ 09-08-2023 (+.ా. చీశీ.442, ఝీవస 09-08-2023) ద్వారా నిధులు మంజూరు చేసింది నాటి బీఆర్ఎస్ ప్రభుత్వమే కాదా? అని ప్రశ్నించారు. ఆగస్టు 2023లో రాష్ట్రంలో అధికారంలో ఉన్నది ఎవరో ప్రజలకు తెలుసని అన్నారు. "నేను తెచ్చిన నిధులు, నేను తెచ్చిన జీవోపై మీ పేర్లు చెక్కుకుంటే అది మీ అభివృద్ధి అయిపోదు.. అబద్ధం అవుతుంది" అని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే నెల తిరక్కుండానే ముగ్గురు మంత్రులు కోదాడకు వచ్చి హడావుడిగా కొబ్బరికాయలు కొట్టి, శిలాఫలకాలు వేశారని ఆయన విమర్శించారు. అయితే కొబ్బరికాయ కొట్టిన రోజే నిధులు ఉన్నప్పుడు, దాదాపు ఒక సంవత్సరం పాటు అక్కడ తట్టెడు మట్టి ఎందుకు పోయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ నిద్రమత్తుపై, చేతకానితనంపై కోదాడ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాతే పనులు ప్రారంభించారని, ప్రారంభించిన పనులు కూడా నేటికీ నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. పనుల్లో సొంత పెత్తనాలు, కాంట్రాక్టుల కమిషన్ల దందా ఎక్కువైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే తన తెలివితేటలన్నీ హాస్పిటల్ బిల్డింగ్‌పైనే చూపిస్తున్నారని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. వేసిన బండలు తీయించడం, మళ్లీ కొత్త బండలు వేయించడం తప్ప అభివృద్ధి ఎక్కడుందని ప్రశ్నించారు. కమిషన్ల కోసం, అహంకారం కోసం పనులు ముందుకు సాగకుండా అడ్డుకోవడంలోనే ఎమ్మెల్యే సమయం అంతా సరిపోతోందని ఆరోపించారు. "వారానికి ఒకసారి హెలికాప్టర్ వేసుకుని రావడం, గాలి మాటలు మాట్లాడడం, అంతా నా గొప్పతనమే అని పత్రికల్లో కలర్‌ఫుల్ ప్రకటనలు ఇచ్చుకోవడం ఉత్తమ్ కు ఫ్యాషన్ అయిపోయింది" అని అన్నారు. "దయచేసి ఇప్పటికైనా ఇలాంటి చిల్లర వేషాలు మానేయి ఉత్తమ్!" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. "నువ్వు మేనేజ్ చేసి, నువ్వు చెప్పినట్టు రాసే పత్రికల రోజులు కావు ఇవి. ఇది సోషల్ మీడియా యుగం. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉంది. గూగుల్‌లో కొడితే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో కాపీ నిమిషంలో బయటపడుతుంది" అని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో 100 పడకల ఆసుపత్రితో పాటు కోదాడ ప్రభుత్వాసుపత్రిలో కిడ్నీ రోగుల కోసం ఐదు పడకల డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయించి, వందలాది మందికి ఉచిత వైద్యం అందించామని బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. అయితే కాంగ్రెస్ పాలనలో ఆ డయాలసిస్ సెంటర్ ఎందుకు ఆగిపోయిందని ప్రశ్నించారు. "ఉత్తమ్.. ఒక మంత్రిగా పెరుగుతున్న డయాలసిస్ బాధితుల ప్రాణాల కోసం నువ్వు తీసుకున్న చర్యలేమిటి?" అని నిలదీశారు. తన శాసనసభ్యత్వ కాలంలో ప్రజల కోసం తెచ్చిన ప్రతి రూపాయి కోదాడ అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టానని, ప్రజల కోసం తాను ప్రారంభించిన ప్రతి పని పూర్తయ్యే వరకు తన పోరాటం ఆగేది లేదని బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. "ఈ 100 పడకల హాస్పిటల్ జీవో మరియు రూ.29 కోట్ల నిధులు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని మీరు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే" అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బొల్లం మల్లయ్య యాదవ్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "కోదాడ ప్రజలకు అబద్ధాలు చెప్పి తప్పుదోవ పట్టించినందుకు మీరు ముక్కు నేలకు రాస్తారా?" అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గాలి మాటలు, అబద్ధాల ప్రచారాలు కట్టిపెట్టి ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని, లేకపోతే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు తగిన బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ నరేష్, కరీం పిట్టల భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటన



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి) కూకటపల్లి నియోజవర్గంలోనిబిఅల్లాపూర్ డివిజన్‌లోని శబ్దార్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించారు. రాజీవ్ గాంధీ నగర్‌లో నీటి సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన ప్రాంతాన్ని పరిశీలించి వెంటనే పెండింగ్‌లో ఉన్న వాటర్ కనెక్షన్‌ను కలపాలని అధికారులను ఆదేశించారు. అలాగే కట్ట వద్ద రోడ్డు నిర్మాణానికి రూ. 1.75 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాలకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్, మంచినీరు వంటి కనీస సదుపాయాల సమస్యలు ఎదురవుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 30 న్యూస్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నరసింహారెడ్డిని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ల అజయ్, ఉపాధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, మహేశ్వరం మండల క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు బుసనగారి స్వామి, మహేశ్వరం మండల ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఉపాధ్యక్షులు బాట రాజు, తుక్కుగూడ డివిజన్ ×చీఖజ జనరల్ సెక్రటరీ కోదాసు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడం, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించినట్లు తెలిపారు.

'సీఎం ప్రవాసీ ప్రజావాణి'


వేదికపై గల్ఫ్ సోషల్ వర్కర్స్‌కు ప్రశంస

గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సామాజిక సేవకులు, సంఘాల పాత్ర కీలకం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 30: హైదరాబాద్ ప్రజాభవన్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' వేదికపై గల్ఫ్ సామాజిక సేవకులు పొన్నం సత్యనారాయణ (దుబాయి), సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (సాటా) రియాద్ ప్రతినిధి ఖాజా ముజాములుద్దీన్‌కు మంగళవారం ప్రత్యేకంగా అభినందనలు, సత్కారం లభించింది. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్‌పర్సన్, 'సీఎం ప్రజావాణి' ఇన్‌చార్జి గద్వాల్ విజయలక్ష్మి, స్టేట్ నోడల్ ఆఫీసర్ కె. విద్యాసాగర్ ఇద్దరు సామాజిక సేవకులను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో సామాజిక సేవకులు, ప్రవాస సంఘాల పాత్ర కీలకమని వారు పేర్కొన్నారు. ఎంబసీలు, కాన్సులేట్లతో సమన్వయం చేసుకుంటూ గల్ఫ్ కార్మికులకు అత్యవసర సమయాల్లో అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సీఎం ప్రవాసీ ప్రజావాణి లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్లు గంగుల మురళీధర్ రెడ్డి, మహమ్మద్ బషీర్ అహ్మద్, కెపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముద్దుబిడ్డ చికిత తానిపర్తికి సాహిల్ జాదవ్‌కు ముఖ్యమంత్రి అభినందనలు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 30: జపాన్‌లో జరుగుతున్న ఆసియా క్రీడలు 2026లో మిక్స్‌డ్ కాంపౌండ్ ఆర్చరీలో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడమే కాకుండా 2028లో లాస్ ఏంజెల్స్‌లో జరగబోయే ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి అర్హత సాధించిన తెలంగాణ ముద్దుబిడ్డ చికిత తానిపర్తితో పాటు సాహిల్ జాదవ్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు. ఆసియా క్రీడల్లో ఒకేరోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేసిన ఆర్చరీ క్రీడాకారిణి చికిత రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. పెద్దపల్లికి చెందిన తానిపర్తి చికిత ప్రతిభను గుర్తించి ఆమెను వెన్నంటి ప్రోత్సహించిన తల్లిదండ్రులు, కోచ్‌లను ముఖ్యమంత్రి గారు అభినందించారు. కాంపౌండ్ ఉమెన్స్ టీమ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించడంతో పాటు మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సాహిల్ జాదవ్‌తో కలిసి దక్షిణ కొరియాపై విజయం సాధించి స్వర్ణ పతకం కైవసం చేసుకున్న చికిత పేరు తెలంగాణ క్రీడారంగ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. చికిత నిరంతర సాధన, పట్టుదల, దృఢసంకల్పంతో సాధించిన ఈ విజయం క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.

దున్న కుర్రకి ఆధునిక ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స



కోదాడ, సెప్టెంబర్ 30 (మీడియా టుడే)-: కోదాడ మండలం గణపవరం గ్రామానికి చెందిన పాడిరైతు దున్న కుర్రను ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ ఢీకొనగా వెనుక కాలు విరిగి నుజ్జు నుజ్జు అయ్యింది. వైద్యంకోసం కోదాడ పట్టణం ప్రాంతీయ పశు వైద్యశాలకు తరలించారు. సుమారు 70 కిలోల బరువున్న దూడ కాలు ఎముక ముక్కలుగా విరిగి నుజ్జవ్వడాన్ని పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య గేదెలకు ఎక్స్ రే సౌకర్యం అందుబాటులో లేకపోవడం తో నేరుగా విరిగిన కాలు కి శస్త్ర చికిత్స నిత్వహించి చిన్న చిన్న ముక్కలుగా విరిగి పోయిన ఎముకలను తొలగించి మిగిలిన ఎముక ముక్కలను జత చేస్తూ రెండు రాడ్లు మరియు ప్లేట్ బిగించి ఇక రాదు అనుకున్న కాలుని పునర్నిమించారు. అనంతరం మాట్లాడుతూ చిన్న పరిమాణం లో ఉన్న కోళ్లు కుక్కలు దూడల్లో ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు విజయవంతం అవుతున్న పెద్ద పశువుల్లో బరువు ఎక్కువకావడం వలన అంత బరువు మోయగలిగే రాడ్ లు అందుబాటులో లేకపోవడం ఒక వేళ ఉన్నా పశువు కంటే రాడ్ ల ఖర్చు ఎక్కువగా ఉండడం వలన పూర్తిస్థాయిలో ఆర్థోపెడిక్ సర్జరీలు సవాలుతో కూడుకున్నవిగా ఉన్న తరుణంలో ఉన్న కొద్ది పాటి వనరులతోనే రైతుకి ఏమాత్రం ఖర్చు లేకుండా క్లిష్టమయిన ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతంగా చేయడం జరిగింది అన్నారు శస్త్ర చికిత్సలో సిబ్బంది చంద్రకళ, కర్ణ పాల్గొన్నారు

ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి

అభ్యర్థిత్వం ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానం

కృతజ్ఞతలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు నూతి



మీడియా టుడే ఖమ్మం (అర్బన్) ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు ఏఐసీసీ నుండి అధికారిక ప్రకటన వెలువడింది. అభ్యర్థిత్వం ప్రకటించినందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహచర మంత్రివర్గ సభ్యులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యావంతుల ప్రతినిధిగా, పార్టీకి నిబద్ధత కలిగిన నేతగా రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. గెలుపు కోసం ఖమ్మం జిల్లాలోని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఓటర్ల నమోదులోనే గెలుపు పునాది ఉందని, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు,జిల్లా నాయకులు,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్లాక్ మండల, పట్టణ, కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత ,మాజీ ప్రజా ప్రతినిధులు,అనుబంధ సంఘాల నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించాలని కోరారు. సర్వోత్తం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రేణులు అందరు ఎన్నికల ప్రచారంలోకి దిగాలని సూచించారు.

నిరుపేద నిరాశ్రయులకు బస్టాండ్ దిక్కు

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 30):



అచ్చంపేట పట్టణంలోని నిరాశ్రయులకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణయే ఆశ్రయంగా మారింది. ఉదయం భిక్షాటన చేసి ఆకలి తీర్చుకుంటూ రాత్రికి బస్టాండ్ చేరుకొని అక్కడే నిద్రిస్తున్నారు. కుటుంబాల ఆదరణకు నోచుకోక పలువురు ఇలా జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం నిరాశ్రయులకు, నిరాశ్రయ కేంద్రాలు నిర్మిస్తే ఉపయోగాలుగా ఉంటాయని సామాజిక సేవకులు కోరుతున్నారు.

ప్రజా ప్రణాళికతోనే సమగ్ర అభివృద్ధి

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 30):



అచ్చంపేట మండలం గుంపన పల్లి గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధి పథక రూపకల్పన పై పథకం రూపకల్పన పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ వనరులు, మౌలిక వసతుల గుర్తింపులో సోషల్ రిసార్ట్స్, మ్యాపింగ్, ప్రాధాన్యాన్ని టీవీ మహేష్ వివరించారు. అభివృద్ధిలో స్థానికుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, కార్యదర్శి ధనరాజ్, ఎఫ్ ఏ సత్య, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జంగిల్ సఫారీ సేవలు

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 30):



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వులో తాత్కాలికంగా నిలిపివేసిన జంగిల్ సఫారీ సేవలు గురువారం నుంచి పున: ప్రారంభం కానున్నాయి. ఎఫ్డిఓ అమ్రాబాద్ ఆధ్వర్యంలో పున: ప్రారంభం కార్యక్రమం నిర్వహించనున్నారు. పర్యాటకులు జంతు ప్రేమికులు గమనించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా అటవీ అధికారి రేవతి చంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్ జి ఎఫ్ ఐ ఫుట్బాల్ నాగర్ కర్నూల్ జట్ల ప్రతిభ



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 30):
నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 70 ఎస్ జి ఎఫ్ ఐ ఫుట్బాల్ పోటీల్లో నాగర్ కర్నూల్ మండల బాలుర జట్లు విజేతలుగా నిలిచాయి డివైఎఫ్ఓ సీతారాం, సామా రమేష్, పోటీలను పర్యవేక్షించారు. క్రీడాకారులను రాష్ట్రస్థాయి జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యదర్శి రమణ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, తిమోతి కోచ్ లు, వెంకట్ రాములు, నరేష్ పాల్గొన్నారు.

భక్త మార్కండేయ ఆలయ నూతన కమిటీ ఎన్నిక

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 30):



అచ్చంపేట పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దాసు నాగరాజు. ప్రధాన కార్యదర్శిగా సిల్వేరు ధనరాజ్, కోశాధికారిగా కర్నాటి రాములు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ నూతనంగా ఎన్నికైన కమిటీకి పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ కమిటీ ఎన్నిక



ములుగు, సెప్టెంబర్ 30 (మీడియా టుడే):
నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బొడ్రాయి వద్ద నాయి బ్రాహ్మణుల సమావేశం నిర్వహించి నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షులుగా అన్నం తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా ముత్యాల రవి, ఉపాధ్యక్షులుగా ముత్యాల రాకేష్, ప్రధాన కార్యదర్శిగా చిక్కుల రాకేష్, కార్యదర్శులుగా మురహరి రమేష్, ఓదెల నర్సన్న, కోశాధికారిగా మొగిలిచర్ల రమేష్, ప్రచార కార్యదర్శులుగా మాచర్ల కోటి, మొగిలిచర్ల నాగరాజును ఎన్నుకున్నారు. సభ్యులుగా ఎం. సత్యరాజు, గౌతమ్, కృష్ణ, స్వామి తదితరులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులంతా ఐక్యతతో ముందుకు సాగాలని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

గీతంలో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2026



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 30 :
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాల విభాగం (టీఎంసీజీ), ప్రత్యామ్నాయ వృత్తి సేవల విభాగం ఆధ్వర్యంలో బుధవారం గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ను నిర్వహించింది. విదేశాలలో శరదృతువు (ఫాల్) 2027లో ఉన్నత విద్యా ప్రవేశాల కోసం చేపట్టే అడ్మిషన్ల ప్రక్రియపై సంపూర్ణ అవగాహనను కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేశారు. ఈ ఫెయిర్ లో ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, సింగపూర్, స్విట్జర్లాండ్, యూకే, యూఎస్ చెందిన పలు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులకు మాస్టర్స్ ప్రోగ్రామ్ వివరాలను తెలుసుకోవడానికి, ప్రవేశ ప్రక్రియను అర్థంచేసుకోవడానికి, స్కాలర్ షిప్పులు, ఆర్థిక సహాయం, దరఖాస్తు విధానాలపై అవగాహన పొందడానికి ఇది వీలు కల్పించింది. ఆయా విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో విద్యార్థులు ముఖాముఖి సంభాషించి, ఆయా కోర్సులలో చేరడానికి తగిన మార్గదర్శనంతో పాటు ఫీజు మినహాయింపు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ సమక్షంలో ప్రారంభించారు. టీఎంసీజీ మేనేజర్ ఎస్. సఫా దీనిని సమన్వయం చేశారు.

పీఎం సూర్య ఘర్‌పై మూడు రోజుల అవగాహన శిబిరం

ములుగు సెప్టెంబర్ 30(మీడియా టుడే)



పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడు రోజుల పాటు ములుగు డివిజన్ కార్యాలయంలో సేవా సేతు అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు శ్రీ. బి . బిక్షపతి ఎస్ఈ ములుగు సర్కిల్ మరియు రాజేందర్ జిల్లా మేనేజర్, టీజీ రెడ్కో తెలిపారు. ఈ శిబిరంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, విద్యుత్ బిల్లుల తగ్గింపు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో సోలార్ విక్రేతలు, బ్యాంకర్ల ప్రతినిధులు పాల్గొని రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు విధానం, బ్యాంకు రుణ సౌకర్యాలు, ఆర్థిక సహాయం మరియు పథకం అమలుకు సంబంధించిన అంశాలను వివరిస్తారు. అలాగే రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థపై ప్రత్యక్ష ప్రదర్శన, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు (=ఔాం), వెల్ఫేర్ అసోసియేషన్లు మరియు ఆసక్తి ఉన్న ప్రజలు ఈ మూడు రోజుల శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరై పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.వేదిక: టి.జి.ఎన్.పి . డి.సి.ఎల్. ములుగు డివిజన్ కార్యాలయం.బండారుపల్లి రోడ్,ములుగు. తేదీలు: అక్టోబర్ 1, 2, 3, 2026

ఎండిపోయిన పంటలకు ఎకరానికి 70 వేల నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్యనాయక్

మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 30):



అచ్చంపేట మండలం లోని చెంచు పలుగు తండా రైతుల పంట పొలాలను సిపిఎం అచ్చంపేట నియోజకవర్గం బృందంబుధవారం పరిశీలించారు. గిరిజన రైతులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ మాట్లాడుతూ కొన్ని ఎకరాల భూమిలో పత్తి పంటను సాగు చేయడం జరిగిందని, వేసిన పంటకు విత్తనాలు, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, కూలీలకు కూలి, మిగతా ఖర్చులన్నీ ఎకరాకు 70 వేల వరకు ఖర్చు అయ్యాయని గుర్తు చేశారు. వర్షాలు సకాలంలో పడకపోవడంతో నీళ్లు లేక ఎర్ర తెగులుతో పంట గిటారుగా మారి ఎర్రగా ఉందని దీంతో పత్తి చేను కాయలు తక్కువ మోతాదులో కాషాయని అందువల్ల దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని, రైతులు సిపిఎం బృందానికి తమ గోడును చెప్పుకున్నారని,రైతు అప్పుల ఫాలు అయ్యే పరిస్థితి ఏర్పడిందని, చేసిన కష్టం కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని, ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు.వర్షాలు లేకపోవడం ఒక కారణం అయితే కరెంటు సరఫరా కూడా నిరంతరాయంగా రావాల్సింది కేవలం 10 గంటలు మాత్రమే ఇస్తుండడంతో బోర్లు ఉన్న కరెంటు లేక ఉపయోగం లేకుండా పోయిందని, వారు అన్నారు.కాబట్టి కరెంట్ సరఫరా పూర్తిస్థాయిలో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దిగుబడి లేకపోవడంతో పంటలు రైతాంగం తీవ్రంగా నష్టపోయారని కాబట్టి వ్యవసాయ రుణాలన్నీ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఎకరానికి 70 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సైదులు, అమ్రాబాద్ మండల కార్యదర్శి మల్లేష్, సిపిఎం నాయకురాలు దేవుల,రైతులు వాల్యా, లచ్చ, గోపాల్, రాజు, చాంప్లి, గోపాల్ నాయక్, శ్రీను ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా దినోత్సవం

స్త్రీఆరోగ్యం గా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది

మహిళల ఆరోగ్యమే ఉత్తమ సమాజ అభివృద్ధికి సూచిక - పాలెం వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక



మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి . (సెప్టెంబర్ 30):
తెలంగాణ ప్రభుత్వం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రవేశ పెట్టిన ప్రత్యేకమైన కార్యక్రమమే ఆరోగ్య మహిళా కార్యక్రమం అని నాగర్ కర్నూలు జిల్లా పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం ప్రియాంక తెలిపారు.ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం ప్రత్యేకంగా స్త్రీల కొరకు ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే రిఫరల్ చేయడం ద్వారా మహిళల ఆరోగ్యం సంతానోత్పత్తి లైంగిక ఆరోగ్య సమస్యలు మరియు హృదయ సంబంధ వ్యాధులు క్యాన్సర్ మానసిక బ్యాగులు మధుమేహం అధిక రక్తపోటు ఆస్టియోపోరోసిసు నెలసరి సమస్యలు మధుమేహం అధిక రక్తపోటు సామాజిక మానసిక ఆర్థిక అంశాలు ఇందులో ముడిపడి ఉన్నట్లు తెలిపారు. మహిళల ఆరోగ్యమే ఆరోగ్యకర సమాజానికి పునాది అని తెలిపారు మహిళలు శారీరకంగా మానసికంగా మరియు సామాజికంగా పరిపూర్ణంగా ఉండే స్థితినే ఆరోగ్యం అంటారు అని తెలిపారు.ప్రతి స్త్రీ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తాజా కూరగాయలు ఆకుకూరలు పండ్లు తృణ ధాన్యాలు మరియు తగినంత నీరు తీసుకోవాలని డాక్టర్ ప్రియాంక గారు తెలిపారు. వ్యాయామం లేదా ప్రతిరోజు శారీరక శ్రమ చేయడం వల్ల శరీరం చురుగ్గా ఉంటుంది అని తెలిపారు.అలాగే రోజు కనీసం ఏడు నుండి ఎనిమిది గంటలు ప్రశాంతమైన నిద్ర అవసరమని అలాగే మానసిక ప్రశాంతత ఒత్తిడిని తగ్గించుకుంటూ సానుకూల ధోరణితో ఉండాలని తెలిపారు మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడమే మనిషికి లభించే నిజమైన మరియు గొప్ప సంపదని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనేది మన పెద్దలు ఎంతో అనుభవంతో చెప్పిన సత్యమైన నానుడి అని మనిషికి ధనము ఆస్తులు హోదా అంతస్తులు ఎన్ని ఉన్నప్పటికీ శరీరం రోగాల పాలైతే ఆ సంపదను అనుభవించే లేరు అని అందుకే సంపద కంటే ఆరోగ్యమే నిన్న అని పెద్దలు తెలిపాని అన్నారు.మహిళ ఆరోగ్యంగా ఉండటం ఆమెతోపాటు కుటుంబానికి చాలా అవసరం కానీ స్త్రీలు ఇంటి వంట పనుల్లో పడి వారి ఆరోగ్య కరమైన అలవాట్లు పక్కన పెట్టేస్తారు దీనివల్ల ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయి అని డాక్టర్ తెలిపారు స్త్రీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 50 నుంచి 100 వరకు వివిధ రకాల సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారని వారికి ఎంతో ఓపికతో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ అవసరమైన అన్ని పరీక్షలు తెలంగాణ టీ హబ్ ద్వారా ద్వారా రక్త మూత్ర కెమెరా మొదలకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆరోగ్యకర మైన సమాజాన్ని సృష్టించడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు .ఆరోగ్యకర సమాజం కొరకు ప్రతి భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

సుదూర వాణిజ్యంలో గుజరాత్ ది కీలక భూమిక

చారిత్రక ఆధారాలతో సహా వివరించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ సుచంద్ర ఘోష్

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 30:
చారిత్రక కాలం నుంచి సుదూర వాణిజ్య నెట్ వర్కులలో గుజరాత్ కీలక భూమిక పోషిస్తోందని, ముఖ్యంగా భరుకచ్ఛ (బారిగజా), అనహిలపుర (అనహిలపట్టణం), సోమనాథలను ఉటంకిస్తూ, చారిత్రక ఆధారాలతో సహా హైదరాబాద్ విశ్వవిద్యాలయం, చరిత్ర విభాగం ప్రొఫెసర్ సుచంద్ర ఘోష్ వివరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఆసియా అధ్యయన కేంద్రం (సీఏఎస్) ఆధ్వర్యంలోని పట్టణీకరణ, లింగం, కార్మిక (యూజీఎల్) సంభాషణల ఉపన్యాస శ్రేణిలో భాగంగా, 'తొలినాళ్లలో గుజరాత్ లోని ఓడరేవు, అంతర్గత పట్టణ కేంద్రాల మధ్య వాణిజ్య నెట్ వర్కుల అమరిక: రెండు నగరాల వాణిజ్య స్వరూపాలను విశ్లేషించడం' అనే అంశంపై బుధవారం ఆమె ఉపన్యసించారు. పెరిప్లస్ మారిస్ ఎరిథ్రాయి, టోలెమీ రచనలు, జాతక సాహిత్యం, శాసనాలు, కైరో జెనిజా పత్రాలతో సహా సాహిత్య, శాసన, పురావస్తు ఆధారాలను ఉటంకిస్తూ, ప్రొఫెసర్ సుచంద్ర ఘోస్ తన ఉపన్యాసాన్ని కొనసాగించారు. గుజరాత్ దక్కన్, ఉత్తర భారతదేశం, ఎర్ర సముద్రం, పశ్చిమాసియా, విస్తృత హిందూ మహాసముద్ర ప్రపంచంతో అనుసంధానించే విస్తృతమైన సముద్ర, భూమార్గ నెట్ వర్కులను ఘోష్ వివరించారు. పశ్చిమ భారతదేశంలోని ఒక ప్రధాన ఓడరేవుగా భరుకచ్ఛా ప్రాముఖ్యతను, తీరప్రాంత, అంతర్-ప్రాంతీయ మార్గాలతో అనుసంధానించిన ఒక ముఖ్యమైన అంతర్గత వాణిజ్య కేంద్రంగా అనాహిలాపుర ఆవిర్భావాన్ని ఆమె ప్రముఖంగా ప్రస్తావించారు. వ్యాపారులు, సరుకులు, ఆలోచనల కదలికలను ఈ ఉపన్యాసం అన్వేషించింది. ఓడరేవు నగరాలు, అంతర్గత పట్టణ కేంద్రాలు విస్తృత వాణిజ్య పరిసరాలలో పరస్పరం అనుసంధానించిన కేంద్రాలుగా ఎలా పనిచేశాయో వివరించింది. హిందూ మహాసముద్ర వాణిజ్యం, పట్టణీకరణ యొక్క చారిత్రక అభివృద్ధిలో గుజరాత్ ముఖ్యమైన స్థానాన్ని ఈ



చర్చ నిర్ధరించింది. ఈ సమావేశానికి డాక్టర్ ఎం.వి.శ్రీకాంత, డాక్టర్ శ్రీజిత బసక్ అధ్యక్షత వహించగా, డాక్టర్ దేబద్రిత చక్రవర్తి నిర్వహిం చారు. ఈ ఉపన్యాసం గుజరాత్ లో వాణిజ్యం, పట్టణాభివృద్ధి, వాణిజ్య నెట్ వర్కుల పరిణామ క్రమాన్ని విశదీకరించింది.

గుర్తురతండాలో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ



మల్లంపల్లి, సెప్టెంబర్ 30 (మీడియా టుడే):
గుర్తురతండా గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన డిజిటల్ రేషన్ కార్డులను గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ రాజు నాయక్ లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ రాజు నాయక్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని కుటుంబాలు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.గ్రామస్థాయిలో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు సహకరించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. కొత్త డిజిటల్ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అమర్సింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యులు రాము నాయక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు జోషి, మాజీ సర్పంచ్ నాజీరోద్దీన్, సీనియర్ నాయకులు ఇందల్, వీరన్న, రమేష్ తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్‌కు కీలక బాధ్యతలు మాదిగ సంఘం హర్షం

భైంసా సెప్టెంబర్ 30 మీడియా టుడే జిల్లా ప్రతినిధి
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జాతీయ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ముధోల్ మాదిగ సంఘం అధ్యక్షుడు, పాంగ్ర సర్పంచ్ నామత్కర్ దిగంబర్ శుభాకాంక్షలు తెలిపారు. నిర్మల్ జిల్లా నుంచి ముగ్గురికి సంఘంలో కీలక బాధ్యతలు కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.గత 32 ఏళ్లుగా సామాజిక వర్గం కోసం నిరంతరం పనిచేస్తూ, ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన ఉద్యమంలో భాగస్వాములైన నాయకులకు ఈ బాధ్యతలు దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు వారు చేసిన కృషి, ఉద్యమంలో చూపిన పట్టుదల కారణంగానే నిర్మల్ జిల్లాకు ప్రాధాన్యత కల్పించారని తెలిపారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగాలని, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడవాలని నామత్కర్ దిగంబర్ కోరారు.గత శాసనసభ ఎన్నికల సమయంలో సామాజిక వర్గం నుంచి బీజేపీకి మద్దతుగా ఓట్లు వేయడంతో పాటు ప్రచారం చేయాలని నాయకత్వం సూచించినప్పటికీ, కొందరు ఎంఆర్‌పీఎస్ నాయకులు ఆ సూచనలను పట్టించుకోకుండా ఇతర రాజకీయ నాయకులతో కలిసి ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఇకపై ఎంఆర్ఎఫ్, ఎంఆర్‌పీఎస్ నిర్ణయాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో ముందుకు సాగాలని ముధోల్ మాదిగ సామాజిక వర్గం తరఫున కోరుతున్నట్లు తెలిపారు.



ఆత్మహత్యలకు కాదు...న్యాయపోరాటానికి ముందుకు రండి!

సమస్య ఎంత పెద్దదైనా చట్టపరమైన పరిష్కారం ఉంది ప్రజలు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకోవద్దు

బాధితులకు అండగా తెలంగాణ జేఏసీ --- న్యాయ సహాయం అందిస్తాం -నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి



బాపట్ల కృష్ణమోహన్,మీడియా టుడే,సెప్టెంబర్ 30:

నల్లగొండ జిల్లాకు చెందిన రైస్ మిల్లర్ మహేందర్ రాసినట్లు ప్రచారంలో ఉన్న సూసైడ్ లేఖలో తనకు రూ.167 కోట్ల మేర ఆర్థిక నష్టం జరిగిందని, కొంతమంది వ్యక్తుల వల్ల తాను తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని పేర్కొన్న అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలంగాణ జేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ పురుషోత్తం రెడ్డి అన్నారు.సెటిల్‌మెంట్ పేరుతో డబ్బులు చెల్లించాల్సి వచ్చిందని, తనకు రావాల్సిన భారీ మొత్తాన్ని అడ్డుకున్నారని, తన కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని మహేందర్ లేఖలో పేర్కొన్నట్లు సమాచారం ఉందన్నారు. లేఖలో కొంతమంది రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర వ్యక్తుల పేర్లను ప్రస్తావిస్తూ ఆరోపణలు చేసినట్లు తెలుస్తోందన్నారు.అయితే లేఖలోని ఆరోపణలు నిజమా కాదా అనేది సమగ్ర దర్యాప్తు ద్వారా తేలాల్సిన అంశమని పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు. ఎవరిపైనా ముందస్తుగా తీర్పు చెప్పకుండా, అన్ని కోణాల్లో నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఆయన కోరారు.

ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

రైతులు, కౌలు రైతులు, కార్మికులు, వ్యాపారులు, విద్యార్థులు, విద్యార్థినులు, మహిళలు, యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా ఏ వర్గానికి చెందిన వారైనా జీవితంలో ఎదురయ్యే సమస్యల కారణంగా క్షణికావేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడవద్దని పురుషోత్తం రెడ్డి విజ్ఞప్తి చేశారు.“ప్రాణం పోతే సమస్యకు పరిష్కారం ఉండదు. సమస్య ఎంత పెద్దదైనా దానికి ఒక చట్టపరమైన మార్గం ఉంటుంది. అన్యాయం జరిగిందని భావిస్తే న్యాయపోరాటం చేయాలి. ఒంటరిగా బాధపడకుండా సహాయం కోరాలి” అని ఆయన అన్నారు.తెలంగాణ జేఏసీ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ జి. కరుణాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పురుషోత్తం రెడ్డి ఈ ప్రకటన చేశారు.లితెలంగాణ జేఏసీ 5 ప్రధాన డిమాండ్లులి(1): మహేందర్ సూసైడ్ లేఖలో పేర్కొన్న ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి.(2): రూ.167 కోట్ల ఆర్థిక వివాదానికి సంబంధించిన భాగస్వామ్య ఒప్పందాలు, లావాదేవీలు, పత్రాలు, బ్యాంకు లావాదేవీలను చట్టపరంగా పరిశీలించాలి.(3): సూసైడ్ లేఖలో ప్రస్తావించిన వ్యక్తుల పాత్రపై ఆరోపణల ఆధారంగా కాకుండా, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి.(4): ఆర్థిక, భూ, వ్యాపార, కుటుంబ లేదా ఇతర వివాదాల్లో చిక్కుకున్న ప్రజలకు న్యాయపరమైన సహాయం అందించేందుకు ప్రత్యేకంగా స్పందించే వ్యవస్థను అధికారులు ఏర్పాటు చేయాలి.(5): ఆత్మహత్యల నివారణకు ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, తీవ్రమైన సమస్యల్లో ఉన్న వ్యక్తులకు తక్షణ సహాయం, కౌన్సెలింగ్ మరియు న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ప్రజలకు తెలంగాణ జేఏసీ కార్యాచరణ పిలుపు

ప్రజలు ఎవరైనా ఆర్థిక మోసానికి గురైనా, భూ వివాదంలో చిక్కుకున్నా, వ్యాపార భాగస్వామి మోసం చేసినా, అధికారుల వద్ద సమస్య పరిష్కారం కాకపోయినా, రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లు ఎదురైనా ఆత్మహత్యను ఆలోచించకుండా ముందుగా న్యాయ సహాయం పొందాలని తెలంగాణ జేఏసీ విజ్ఞప్తి చేస్తోంది.“మీ సమస్యను దాచుకోవద్దు... మీ బాధను ఒంటరిగా మోసుకోవద్దు... చట్టం ద్వారా పోరాడండి. న్యాయం కోసం మీతో పాటు తెలంగాణ జేఏసీ ఉంటుంది” అని పురుషోత్తం రెడ్డి తెలిపారు.న్యాయ సహాయం లేదా సమస్యపై చట్టపరమైన మార్గదర్శకత్వం అవసరమైన వారు నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ పురుషోత్తం రెడ్డిని సంప్రదించవచ్చని తెలిపారు.“ప్రాణం విలువైనది... సమస్య తాత్కాలికం ఆత్మహత్య కాదు న్యాయపోరాటమే మార్గం!”

‘షాడో’ వ్యాఖ్యలపై చైర్‌పర్సన్ భావోద్వేగం

ఆడపిల్లను గౌరవించండి.. మహిళలపై వ్యక్తిగత వ్యాఖ్యలు తగవు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 30)

గద్వాల మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ‘షాడో’ అంటు సోషల్ మీడియాలో వచ్చిన వ్యాఖ్యలపై చైర్‌పర్సన్ తుమ్మల జయలక్ష్మి భావోద్వేగానికి గురయ్యానట్లు సమాచారం.మహిళా ప్రజాప్రతినిధుల పట్ల గౌరవంగా వ్యవ హరించాలని, రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆమె అన్నారు.సభలో ఆమె మాట్లాడుతూ. రాజకీయంగా విమర్శలు చేయడాన్ని తాను తప్పుపట్టడం లేదని అయితే మహిళను కించపరిచేలా మాట్లాడటం బాధ కలిగించిందన్నారు. ఆడపిల్లను గౌరవించాలి. మన ఇంట్లోనూ అక్కాచెల్లెళ్లు, ఆడపిల్లలు ఉన్నారు. మహిళా ప్రజాప్రతినిధిని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు ఆ గౌరవాన్ని గుర్తుంచుకోవాలి” అని అన్నారు.తన భర్తను ‘షాడో’గా పేర్కొంటూ పోస్ట్ చేసిన వ్యక్తి భార్య కూడా మహిళా కౌన్సిలర్‌గానే ఉన్నారని గుర్తుచేశారు. ఆమె ఏదైనా కారణంతో మున్సిపాలిటీకి రాలేని సమయంలో ఆమె తరఫున భర్త వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటం, పనులను చూసుకోవడం జరుగుతుంటుందని పేర్కొన్నారు.అలా మహిళా కౌన్సిలర్ తరఫున ఆమె భర్త వచ్చి పనులు చూసుకుంటే సహజంగా భావిస్తున్నప్పుడు.నా భర్త నాకు అండగా, ధైర్యంగా పక్కన ఉంటే మాత్రం ‘షాడో’ అని ఎందుకు అంటున్నారు?” అని ఆమె ప్రశ్నించారు.తన భర్త పక్కన ఉండటం వల్ల తాను చైర్‌పర్సన్‌గా నిర్వహిస్తున్న బాధ్యతలకు ఎలాంటి భంగం కలగదన్నారు. మహిళలను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం సరికాదని, పార్టీలకు అతీతంగా అందరూ మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలని కోరారు.



మున్సిపాలిటీలో వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా అన్ని వార్డుల అభివృద్ధికి కౌన్సిలర్లు కలిసి పనిచేయాలని చైర్‌పర్సన్ సూచించారు.

ముప్పై ఐదు గ్రామాల బస్సుల పేపర్ లీక్ పై అధికారులు ఘరం ఘరం

ఇల్లంతకుంట మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30



సిఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల కు వస్తున్న సందర్భంగా 35 గ్రామాల నుండి ప్రజలను తరలించడానికి .. బస్సుల డ్యూటీలు వేసిన అధికారుల .. లేఖ బయటకొచ్చిన .. లేఖ లీక్‌పై అధికారులు ఆరా తీస్తున్నారు . పేపర్ లీకు ఎలా జరిగింది దీనికి సూత్ర దారి ఎవరు అని కలెక్టర్, జెడ్పీ సీఈవో దృష్టికి వెళ్ళడం జరిగింది .. క్రిశాంక్ ట్వీట్.. ప్రతిపక్షాల విమర్శలు..ఇలా ఇల్లంతకుంట మండలంలో మొదలైన ఈ వ్యవహారం రాష్ట్రస్థాయిలో హాట్‌టాపిక్‌గా వేడి వేడి గా మారింది. సీఎం కార్యక్రమానికి సంబంధించి ఉద్యోగులకు కేటాయించిన డ్యూటీలపై అధికారికంగా ఎలాంటి వివరణ వస్తుందోనన్న ఆసక్తి నెలకొంది.

ఇల్లంతకుంట ఎంపీడీవోపై బిఆర్ఎస్ నేత విమర్శలు.

ఉద్యోగులకు జన సమీకరణ బాధ్యతలు అప్పగించడంపై అభ్యంతరం చేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వ ఉద్యోగులతో మీటింగ్‌లకు జన సమీకరణ చేయించడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాల్సిన ఎంపీడీవో.. ఉద్యోగులకు జన సమీకరణ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంపీడీవో పని తీరుపై విమర్శలు చేసిన నర్సింహారెడ్డి.. అధికారులు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని కోరారు. ఎంపీడీవోపై తాను చేసిన వ్యాఖ్యల ఉద్దేశం ఇదేనని ఆయన స్పష్టం చేశారు.

పదవి విరమణ సన్మాన మహోత్సవానికి హాజరైన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 30)

గద్వాల నియోజకవర్గం కె. టి దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో మండల విద్యాధికారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్. విజయభాస్కర్ పదవి విరమణ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విజయభాస్కర్ దంపతులకు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు.అదే విధంగా గద్వాల జిల్లా కేంద్రంలో రాంప్రసాద్ ఫంక్షన్ లో నందు నీటి పారుదల శాఖ అధికారులు కేశవ్ రావు పదవి విరమణ సందర్భంగా శాలువా కప్పి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ. .వీరు తమ ఉద్యోగ జీవితంలో గద్వాల ప్రాంతంలో ఎన్నో సేవలు అందించారునేడు పదవి విరమణ పొందుతున్న. శేష జీవితం వారి కుటుంబ సభ్యులతో ఆయు రారోగ్యాలతో అష్టై శ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మెన్ హనుమంతు, జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,రామకృష్ణ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, నాయకులు రంగారెడ్డి, ఉరుకుందు వెంకటేష్,రాముడు,



మహాదేవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భాజాపా యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులుగా బుంగమట్ల మహేష్ నియామకం

మండల బాజాపా యువమోర్చా అధ్యక్షులుగా మైసోళ్ళ చిన్న మత్స్యగిరి నియామకం

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 30



భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా కమిటీ లో వలిగొండ మండలానికి చెందిన బుంగమట్ల మహేష్ కు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా ప్రాధాన్యం కల్పించడం. వలిగొండ మండల యువమోర్చా అధ్యక్షుడిగా మైసోళ్ళ చిన్న మత్స్యగిరి ల నియామకాన్ని ప్రకటించిన యువమోర్చా జిల్లా అధ్యక్షులు రామచందర్. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బుంగమట్ల మహేష్ మైసోళ్ళ చిన్న మత్స్యగిరి లు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించినటువంటి బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ కి, బిజెపి మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ కి, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు దయ్యాల కుమార్ కి , అదేవిధంగా మండలానికి చెందిన రాష్ట్ర , జిల్లా, మండల పదాధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని. రానున్న రోజుల్లో భారతీయ జనతా యువ మోర్చా విద్యార్థుల సమస్యల పట్ల, ప్రభుత్వం అనేక రకాల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు భారతీయ జనతా యువమోర్చా జిల్లా, మండల కమిటీలు నిరంతరం శ్రమిస్తామని భాజపా జిల్లా యువ మోర్చ ఉపాధ్యక్షులు బుంగమట్ల మహేష్ యువ మోర్చ మండల అధ్యక్షులు మైసోళ్ళ చిన్న మత్స్యగిరి లు పత్రిక ప్రకటనలో తెలిపారు.

సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ ఆధ్వర్యంలో గ్రామ మ్యాప్ అవగాహన సదస్సు

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30 /మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పనకబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ ఆధ్వర్యంలో గ్రామ మ్యాప్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రాబోయే రోజుల్లో ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, వివి-జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామ మ్యాప్ ను రూపొందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి కేతావతి అలివేలు,టెక్నికల్ అసిస్టెంట్ జాఫర్,ఫీల్డ్ అసిస్టెంట్ రాంపాక రవి, పాల్గొన్నారు.సర్పంచ్ రేణుక అనిల్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ఈ మ్యాప్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ జాఫర్ గ్రామ మ్యాప్ ద్వారా గ్రామంలోని కుంటలు, చెరువులు, పొలాలు, ఇండ్లు ఎక్కడెక్కడ ఉన్నాయో వివరించారు. ఇప్పటికే ఊట కుంటలు తీసుకున్న రైతుల అనుభవాలను తెలియజేస్తూ, కొత్త రైతులు ఊట కుంటలు తీసుకునే విధానం,దాని వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ ఁ సోషల్ జస్టిస్ కమిషన్

(ఎన్హెచ్ఆర్ఎస్జేసి)తెలంగాణ రాష్ట్ర చైర్మన్‌గా ఎన్. మల్లికార్జున్ నియామకం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:



నేషనల్ హ్యూమన్ రైట్స్ ఁ సోషల్ జస్టిస్ కమిషన్ (చీఫ్అశీఅుశ్రీ ఎబఎుఅ =అస్త్రవ్ర్ఁం ఁ ఁాశీఎఅుశ్రీ జీబర్అఎవ జశీఎఎఅంంఅశీఅ –=వస్త్రన. ణవశ్రీవ్ష్టఅ) సంస్థ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ (మాస్ కమ్యూనికేషన్స్) గా ఎన్. మల్లికార్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ జాతీయ అధ్యక్షుడు మరియు స్థాపకులు డాక్టర్ మెహతాబ్ రే (ణతీ. మీఁవ్ష్ట్రుఎ =ుఎ) నియామక ఉత్తర్వులను విడుదల చేశారు.సమాజం, యువత,పిల్లలు,విద్యార్థులు, ఉద్యోగులు,మహిళలు మరియు సాధారణ ప్రజలలో మానవ హక్కులపై చైతన్యం, అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.?తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సంక్షేమం మరియు సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎన్. మల్లికార్జున్ తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సగ్గు వేణుమాధవ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, జితేందర్ సింగ్ రాణా స్టేట్ జనరల్ సెక్రెటరీ, డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు తెలంగాణ స్టేట్ స్పోక్స్ పర్సన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ, సిహెచ్ రమణారెడ్డి స్టేట్ చైర్మన్ సోషల్ సర్వీసెస్, డాక్టర్ రెడ్యా నాయక్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, భాస్కర్ పటేల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ, శ్రీకాంత్ స్టేట్ కమిటీ మెంబర్ మరియు రాష్ట్ర నాయకులు, మానవ హక్కుల నేతలు సామాజికవేత్తలు ఈ నియామకం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

తైక్వాండో కరాటే విద్యార్థులను అభినందించిన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 30)



గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తైక్వాండో కరాటే మధ్యప్రదేశ్ ఇండోర్లో జరిగే తైక్వాండో నేషనల్ టోర్నమెంట్ కు ఎంపికైన జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్లో మంచి ప్రదర్శన ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి గద్వాల నియోజకవర్గానికి, మీ తల్లిదండ్రులకు, మాస్టర్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ తైక్వాండో సెక్రెటరీ మాస్టర్ కే శ్రీహరి మాజీ డి వై ఎస్ ఓ కృష్ణయ్య సీనియర్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా టెక్నికల్ చైర్మన్ శ్రీనివాసులు శెట్టి రామాంజనేయులు. రామేశ్వరి టీం.మేనేజర్ గా టీం కోచ్గా హరి కృష్ణ హరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పిఎసిఎస్ చైర్మన్ : గరిశే రవి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 30



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ముడుపు వెంకటరెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. అతనికి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేసారు. అట్టి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన చెక్కును బుధవారం రోజు పిఎసిఎస్ కార్యాలయం వద్ద వలిగొండ పిఎసిఎస్ చైర్మన్ గరిషే రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, పైల్వాన్ పురం గ్రామ సర్పంచ్ బద్దం కరుణశ్రీ పవన్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వనగంటి జహాంగీర్, పైల్వాన్ పురం ఉప సర్పంచ్ పల్లెపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ , నాయకులను ముందస్తు అరెస్ట్

ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 30



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బుధవారం రోజు సిరిసిల్ల లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రానున్న నేపథ్యంలో ఇల్లంతకుంట మండల బీజేపీ, బీఆర్ఎస్ , నాయకులను ఇల్లంతకుంట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వం పోలీస్ లతో ప్రశ్నించే గొంతుకల నాయకులను అరెస్టు చేయించడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు సీఎం వస్తున్నారని చెప్పి తమను అక్రమంగా అరెస్టు చేయించారని నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతున్నందుకే అరెస్ట్ చేయడం పై మండిపడ్డారు. వీరిలో అనంతగిరి మాజీ ఎంపిటిసి గొట్టిపర్తి పర్శరాములు, మండల ఎఎంసి మాజీ డైరెక్టర్ ఏండ్ర చందన్, బీ జె వై ఎం మండల అధ్యక్షుడు మంత్రి అరుణ్ , రడం ప్రవీణ్, రాగటి రమేష్ తో పాటు తదితరులున్నారు.

దేవస్థాన సేవకులకు ఘన వీడ్కోలు

పదవీ విరమణ పొందిన దేవనాదం

రాధాకృష్ణ అవధానిని సన్మానించిన శశిధర్‌రెడ్డి



అమీన్పూర్, సెప్టెంబర్ 30 (మీడియా టుడే)

:బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి సేవలందించిన కార్యనిర్వహణ అధికారి గ్రేడ్-1 దేవనాదం, వేద పండితులు శ్రీకృష్ణ యజుర్వేద పారాయణదార్ రాధాకృష్ణ అవధాని పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి వారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీరంగూడ గుట్ట దేవస్థానానికి, భక్తులకు వారు అందించిన సేవలు అభినందనీయమన్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ దేవస్థాన అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, వేద పండితులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవనాదం, రాధాకృష్ణ అవధానిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

పాలం పంచాయతీలో ఇరువర్గాల ఘర్షణ

గద్వాల పట్టణంలో ఘటన.. పలువురికి గాయాలు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 30)

గద్వాల పట్టణంలోని బాలభవన్ సమీపంలో పాలం పంచాయతీ విషయంలో ఇరువర్గాల మధ్య బుధవారం ఘర్షణ చోటుచేసుకుంది. కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య కొంతకాలంగా పాలం విషయంలో వివాదం కొనసాగుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో మాటామాటా పెరగడంతో ఇరువర్గాలు పరస్పరం ఘర్షణకు దిగినట్లు సమాచారం.ఘర్షణలో పలువురికి గాయాలైనట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.అయితే ఘర్షణకు అసలు కారణం, గాయపడిన వారి సంఖ్య, ఘటనపై కేసుల నమోదు, అరెస్టులకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల అధికారిక ప్రకటన అనంతరం వెల్లడికానున్నాయి.

తిమ్మాపురం గ్రామంలో కంటి పరీక్ష శిబిరం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో వాసవి ఆప్టికల్ వరల్డ్ వలిగొండ వారు ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షలు శిబిరం నిర్వహించారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి వారివారి సమస్యలను బట్టి మందులతో తగ్గేవారికి మందులను,కళ్ల అద్దాలు కావాల్సిన వారికి తగ్గింపు ధరలలో కళ్ల అద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో కంటి నిపుణులు కయ్యుముద్దీన్ మహమ్మద్, అసిస్టెంట్ ప్రవీణ్,గ్రామస్తులు ఈ కంటి శిబిరాన్ని ఉపయోగించుకున్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి ధర్నా



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ మున్సిపల్ కార్యాలయం ముందు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో బీజేపీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో దొంగ పోలీస్ ఆట నడుస్తుంది.దొంగ దొరికినా జడ్జి శిక్ష వేస్తలేడు.కొత్త పాలకవర్గం ఏర్పడి 7 నెలల కాలం నుండి కొన్ని కోట్ల బిల్లు పెట్టి మున్సిపల్ లో దోచేస్తున్నారు.ఇక్కడ ఎలాంటి టెండర్ వేయరు.చైర్మన్ ది కమిషనర్ ది ఇష్టారాజ్యం. నచ్చిన కాడికి నచ్చినంత దోచుకోవాలి.చేతగాని దద్దమ్మ కమిషనర్ కి చైర్మన్ కుటుంబం మీద అంత ప్రేమ ఉంటే ఇంట్లో పాచి పని చేయాలి. లేకుంటే డ్రైవర్ పని చేయాలి అంతేగాని ప్రజలు రక్తంతో కడుతున్న పన్నులను ఇష్టరీతిన దుర్వినియోగం చేస్తూ ప్రతి ఒక్క కాంట్రాక్ట్ గాని పనులుగాని చైర్మన్ కుటుంబానికి అప్పజెప్పి దాంట్లో వాటాలు తీసుకుంటూ ఉంటాం అంటే ఊరుకునే ప్రసక్తి లేదు . ఇద్దరు బీజేపీ కౌన్సిలర్లు మున్సిపాలిటీలో జరుగుతున్న ఖర్చుల వివరాలు అడిగితే ఇంత వరకు ఇవ్వలేదు. మున్సిపాలిటీలో ఇంటి నెంబర్లు ఉంటాయి కానీ ఇల్లులు ఉండవ్ కుక్కలు పట్టుకున్నట్టు ఫోటోలు ఉంటాయి వాటి బిల్లు పెట్టుకుంటారు కానీ కుక్కలు మాత్రం పట్టుకోరు కోతులను పట్టుకున్నట్టు కూడా ఫోటోలు ఉంటాయి. బిల్లులు పెట్టుకుంటారు కానీ కోతులను పట్టుకోరు ఒక స్ట్రీట్ లైట్ కు 500 రూపాయలు ఉంటది కానీ ?3,000 ఒక్క లైట్ కి బిల్లు పెట్టి తీసుకుంటారు. అలాగే ప్రతివార్డుకు10నుంచి 100 చెట్లు పంచి సుమారు పది లక్షల బిల్లు పెట్టుకుంటారు . శానిటేషన్ డిపార్ట్మెంట్లో అతి పెద్ద స్కామ్ నడుస్తుంది. బ్లీచింగ్ పౌడర్ దోమల మందు పేరు మీద లక్షలు దోచేశారు. ఇప్పటికీ కేవలం ఓన్లీ మున్సిపల్ రీఫ్రెష్మెంటు స్నాక్స్ పేరుతో 15 లక్షలు స్వాహా చేశారు.బతుకమ్మ పండుగకు ప్రతి ఏటా మూడు లక్షలు అయితే ఈ సంవత్సరం 10 లక్షల బిల్లులు పెట్టారు. వినాయక నిమజ్జనం పేరు మీద కొన్ని లక్షలు జెసిబిల పేరు మీద రాశారు చేశారు.కొత్త చైర్మన్ కాగానే కొత్త జేసీబీ తర్వాత 7 నెలల కాలంలో మల్ల ఇంకో జేసీబీ కూడా కొన్నాడు.ఇప్పటికీ జెసిబి పేరుమీద ట్రాక్టర్ల పేరుమీద చైర్మన్ కుటుంబానికి ఎన్ని లక్షల బిల్లు ఇచ్చారు అన్నది ప్రజలకు తెలియాలి. ఎందుకంటే మాకు తెలిసిన నివేదిక ప్రకారం ఇప్పటికీ చైర్మన్ జేసీబీ లకే కొన్ని లక్షలు చెల్లించారు అంటే మున్సిపల్ లో ఏ విధంగా దోపిడి గురవుతుందో ప్రజల గమనించాలి.అలాగే వినాయక నిమజ్జనం ఏర్పాట్ల మీద 6 లక్షల బిల్లు పెట్టారు.బీసీ కాలనీ లో 200 ఫీట్ల బోర్ వేసి 1 లక్ష బిల్లు పెట్టిర్రు.గణతంత్ర దినోత్సవం ఎంత గణంగా చేసిర్రో తెల్వదుగాని 1 లక్ష బిల్లు పెట్టిర్రు.ఇక్కడ దాంతోపాటు ఇక్కడ నుండి కౌన్సిలర్ అందరు కూడా ఇలాంటి సమాచారం గాని ఏది గాని ఉండదు. ఒక ఇంటి నెంబర్ తీసుకోవాలి అన్న ఒక పర్మిషన్ తీసుకోవాలి అన్న చైర్మన్ భర్తకు చెప్పే తీసుకోవాలి.ఇక్కడ చేతగాని దద్దమ్మ చవట మున్సిపల్ కమిషనర్ ఈరోజు కమిషనర్గా చేతగాని నీకు కుర్చీ ఎందుకు ఇంట్లో కూర్చో.మొన్న ఒక పెద్ద సారుని అడిగిన ఎందిసారు ఇంత దోపిడీ జరుగుతుంది ప్రజల సొమ్ము ఇట్లా అక్రమంగా దోచుకుంటున్నారు ఎమ్మెల్యేకి తెలిసే జరుగుతుందా అని అడిగిన ఆయనకు కూడా కమిషన్ ఇవ్వాలండి ప్రతి జనరల్ బాడీ మీటింగ్ కి పర్సెంటేజ్ ఇవ్వాలి అన్నాడు. ఇలాగే జరిగితే పట్టణ ప్రజలు తిరగబడి మున్సిపల్ కార్యాలయంని ముట్టడించే పరిస్థితి వస్తుందని ఈసందర్భంగా హెచ్చరిస్తూ ఉన్నాను.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బోడ రాధ, కౌన్సిలర్ మాధవి,జిల్లా కార్యవర్గ సభ్యులు భువనగిరి శ్యామ్, బెలిదే అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నరేష్, సురేష్, ఉపాధ్యక్షిలు చిత్తర్ల కృష్ణ, ఆలేటి కర్ణ, అవుల సత్యం, మంజుల సీనియర్ నాయకులు లెంకల పల్లి శ్రీనువాస్, వాసు దేవరెడ్డి,బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోడ బుచ్చి బాబు, శ్రీశైలం, అజయ్,దేవ, వినోద్, వంశీ, శ్రీనాథ్, నవీన్, శ్యాం, ప్రవీణ్, నవీన్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మటూరులో 70వ ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మటూరు గ్రామంలో కీ.శే. తుమ్మల ప్రసూనరెడ్డి మెమోరియల్ ఛాంపియన్షిప్ 2026--27లో భాగంగా 70వ ఎస్జీఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. కబడ్డీ వంటి దేశీయ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆదరణ కలిగి ఉన్నాయని, ఇలాంటి పోటీల ద్వారా ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, జట్టు స్ఫూర్తి, కష్టపడే తత్వం క్రీడల ద్వారా అలవడతాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మైదానాలు, క్రీడా వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి క్రీడలను కెరీర్గా కూడా ఎంచుకోవాలని సూచించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా



సంఘాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, పోటీలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, విద్యార్థులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం

హక్కులపై అవగాహనతోనే ప్రజల్లో చైతన్యం -ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించిన అధికారులు

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలి



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం రోజు పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తమకు కల్పించిన హక్కులు ఏమిటో తెలుసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, హక్కులపై అవగాహన ఉన్నప్పుడే వాటిని సమర్థవంతంగా వినియోగించుకోగలమని వక్తలు పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకునీ తిమ్మాపురం గ్రామంలో పౌర హక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఆత్మకూరు(ఎం)మండల తహశీల్దార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మికిష్టయ్య మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులపై ప్రజలు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. తమ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా సంబంధిత అధికారులను ఆశ్రయించి, చట్టపరమైన మార్గాల్లో సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. హక్కులను తెలుసుకోవడంతో పాటు వాటిని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో పాల్గొన్న గిర్దవార్ ఏ యాదయ్య పౌరులు తమ హక్కులను ఎలా వినియోగించుకోవాలో వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొనే భూ సమస్యలపై స్పందిస్తూ, భూములకు సంబంధించిన సమస్యలు తలెత్తినప్పుడు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని, విద్య వ్యక్తిగత అభివృద్ధితో పాటు సామాజిక పురోగతికి దోహదపడుతుందని యాదయ్య తెలిపారు. విద్య ద్వారా జ్ఞానం, చైతన్యం పెంపొందించుకుని సమాజంలో ఉన్నత స్థానాలను సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవడంతో పాటు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు మహేష్, జీపీఓ మాడ్గుల నరసింహ, కార్యాలయ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

విబి జి రామ్ జీ, గ్రామపంచాయతీలో జరుగు అభివృద్ధి పనులపై వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వీబీ–జీ రామ్ జీ (ఎబీ–+ =ూవీ +), గ్రామ పంచాయతీలలో చేపడుతున్న ఇతర అభివృద్ధి పనులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు మరియు కార్యదర్శులు హాజరై సమావేశంలో పాల్గొన్నారు. ఈజీఎస్ (జు+ూ) బృందం కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నోడల్ అధికారి శ్రీ జి. జలంధర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, ఏపీఓ శ్రీ పరశు రాములు, ఏపీఎం అంజయ్య, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా గ్రామ పంచాయతీలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వీబీ–జీ రామ్ జీ పథకం అమలు, సోక్ పిట్



నిర్మాణం, ఎల్ నినో ప్రభావం, పనుల పురోగతి తదితర అంశాలపై మంత్రి గారు పలు సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శ కాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఆదర్శ గ్రామంగా నిల వాలని అలాగే రివార్డ్ కూడా ఉంటుం ది అని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన బుడిగె సతీష్‌గౌడ్

మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 30)



హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం పలు అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి సూచించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు, కష్టసుఖాల్లో భాగస్వాములు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాలని పేర్కొన్నారు.బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎవరికి ఇబ్బంది వచ్చినా స్థానిక నాయకులతో కలిసి వారికి అండగా నిలుస్తూ సతీష్‌గౌడ్ చేస్తున్న సేవలను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

ఎక్స్టర్నల్ మూల్యాంకన విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్

మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 30)

విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టిన ఎక్స్టర్నల్ మూల్యాంకన విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. బుధవారం గూడూరు మండల కేంద్రంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ల వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్ ముఖ్యఅతిథిగా, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పార్నంది రామయ్య గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంతర సమగ్ర మూల్యాంకనం (సిసిఈ) ప్రధాన లక్ష్యం విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం పరిశీలించడం, వారి లోటుపాట్లను గుర్తించి ఎప్పటికప్పుడు సరిదిద్దడమేనన్నారు. సిసిఈ లక్ష్యాలకు విరుద్ధంగా ఎక్స్టర్నల్ మూల్యాంకన విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థులపై అదనపు పరీక్షల ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని నిరంతరం గమనించే సంబంధిత ఉపాధ్యాయులకు కాకుండా ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో జవాబు పత్రాలను మూల్యాంకనం చేయించడం వల్ల ఉపాధ్యాయుల బోధనా సమయం వృథా అవుతుందనిపేర్కొన్నారు.విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉపాధ్యాయుల బోధనా సమయాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్స్టర్నల్ మూల్యాంకన విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ



సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మద్దెల వీరస్వామి, జిల్లా కార్యదర్శులు దాసరి ఉపేందర్, గుగులోత్ దేవ్‌సింగ్, దారం శ్రీను, ఆల్ ఇండియా ఆదివాసీ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి. పగడయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులోని మన గ్రోమోర్ కోరమండల్

సెంటర్లో నకిలీ విత్తనాల మాయజాలం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మన గ్రోమోర్ కోరమండల్ సెంటర్లో నకిలీ విత్తనాల మాయజాలం. రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టి మోసం చేస్తున్న గ్రోమోర్ యాజమాన్యం. కావేరి చింటూ అనే వరి విత్తనాలు అంట కట్టిన ఆలేరులోని మన గ్రోమోర్ కోరమండల్ సెంటర్ వారు. వారు ఇచ్చిన వరికి బదులు పంట మొత్తం వడిపిలు పండిన వైనం.రైతులు ఆందోళన చెందుతున్నారు.

గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ దోహదం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామం బుధవారం రోజు గ్రామ సర్పంచ్ నర్రముల రామలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ మ్యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాబోయే రోజుల్లో ఎల్–నినో ప్రభావంతో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని వీబీ–జీ రామ్ జీ పథకం ద్వారా గ్రామ మ్యాప్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి గ్రామ మ్యాప్ ఎంతో దోహదపడుతుందని అన్నారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ గ్రామంలోని కుంటలు, చెరువులు, వ్యవసాయ భూములు, ఇళ్లు తదితర వివరాలను మ్యాప్ ద్వారా రైతులకు వివరించారు. ఇప్పటికే ఊట కుంటలు ఏర్పాటు చేసుకున్న రైతుల అనుభవాలను తెలియజేస్తూ, కొత్తగా ఊట కుంటలు ఏర్పాటు చేసుకునే విధానం, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ బి రమేష్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు జె యాదిరెడ్డి, జాఫర్, ఉప సర్పంచ్ తండ రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్రాముల ధనలక్ష్మి, గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ,పిఎసిఎస్ సర్వసభ్య

సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం పిఎసిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు, డైరెక్టర్లు, రైతులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు

చేయాలి : బీసు చందర్ గౌడ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30
/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు రెండో విడత పేదలకు అర్హులైన వారికి మాత్రమే మంజూరు చేయాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అన్ని పథకాలు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ళు కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేసారని దీని కారణంగా నిజమైన అర్హులకు నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా రెండో విడత నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక చేయాలనీ ఆలా జరగని యెడల ప్రజల నుండి తీవ్ర నిరసనను ఎదుర్కోవాల్సి వస్తుందాన్నారు దానికి బిఆర్ఎస్ నాయకత్వం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా రైతు బందు కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, కోరే కోరే బిక్షపతి, పంజాల వెంకటేష్,మాజీ సర్పంచ్ పర్వతాలు,మామిడి శ్రీనివాస్ రెడ్డి, కోరి వెంకన్న, నాతి రాజు,నాతి స్వామి, మజ్జిగ రాంబాబు, సోలిపురం రామ్ రెడ్డి, యువజన నాయకులు చుంచు నాగరాజు, మహ్మద్ అహ్మద్, తదితరుల పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

సిఐ రామకృష్ణారెడ్డి

నడిగూడెం సెప్టెంబర్ 30, మీడియా టుడే:



విద్యార్థులు చెడు వ్యసనాలు మత్తుకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలనుంచుకొని లక్ష్యం దిశగా ముందుకు సాగాలని మునగాల సిఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు బుధవారం నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ శాఖ జాతీయ సేవా పథకం యూనిట్ వన్ అండ్ టు ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు సైబర్ నేరాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు కృషి చేస్తూ డ్రగ్స్ రహిత నేర రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలన్నారు సమావేశంలో నడిగూడెం ఎస్సై తేజస్విని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కర్నాటి శ్రీధర్ అధ్యాపకులు సిహెచ్ కృష్ణ బి మహేష్ ఉపేందర్ జాతీయ సేవా పథకం యూనిట్ అధికారి నాగరాజు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలిసారి కళాశాలకు విచ్చేసిన సిఐ రామకృష్ణారెడ్డిని అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

అంగన్ మిలన్ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



జగిత్యాల మీడియా టుడే– సెప్టెంబర్ 30

నరేంద్ర మోదీ గారి 25 సంవత్సరాల సుపరిపాలన సేవా సంకల్పంలో భాగంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జగిత్యాల పట్టణంలోని ఉప్పరి పేట సెంటర్‌లో అంగన్ మిలన్ సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అంగన్‌వాడీ టీచర్లు మరియు ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలను గుర్తించి, వారి సేవలకు గౌరవం కల్పించడం. నరేంద్ర మోదీ గారి పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారి సేవలను అభినందిస్తూ, మహిళలు మరియు చిన్నారుల సంక్షేమం, ఆరోగ్యం, పోషణ విషయంలో వారు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దురిశెట్టి మమత గారు, పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి గారు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సింగు అంజలి గారు, మహిళా మోర్చా అధికార ప్రతినిధి కదార్ల లావణ్య గారు, ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్ గారు, ఇట్యాల రాము గారు, చెన్నాడి మధురిమ గారు, దురిశెట్టి రమణయ్య గారు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి SGF హ్యాండ్ బాల్ క్రీడలకు ఎంపికైన ఖేడ్ మైనారిటీ గురుకుల బాలుర విద్యార్థులు



సిద్దిపేట జిల్లా చేర్యాలలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ క్రీడల్లో నారాయణఖేడ్ పట్టణం లోని మైనారిటీ గురుకుల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో ఇద్దరు గణేష్, వంశి , అండర్ - 14 విభాగంలో ఇద్దరు విద్యార్థులు అర్షద్, కుమార్ ఉమ్మడి జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని వీరు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక అయినట్లు సిద్దిపేట జిల్లా ఎస్జీఎఫ్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ మరియు మండల విద్యాధికారి తెలిపారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు ఖేడ్ మైనారిటీ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రాములు వ్యాయామ ఉపాధ్యాయులు అజీజ్, సంతోష్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పి.డి మరియు పి.ఇ.టి లు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, హ్యాండ్ బాల్ క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

సఫాయి మిత్రుల భద్రతకు ప్రాధాన్యం

పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీ

మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి



సూర్యాపేట, సెప్టెంబర్ 30 (మీడియా టుడే):
సఫాయి మిత్రుల భద్రత, గౌరవం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హన్మంత రెడ్డి తెలిపారు. స్వచ్ఛతా హి సేవా--2026 కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు, పీపీఈ కిట్లను కమిషనర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని అన్నారు. విధి నిర్వహణ సమయంలో కార్మికులు తప్పనిసరిగా రక్షణ పరికరాలను వినియోగించాలని సూచించారు.పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, గౌరవం, భద్రతకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ హన్మంత రెడ్డి పేర్కొన్నారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్య పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న సఫాయి మిత్రుల సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీల ఏర్పాటు






యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 30:రామన్నపేట,ప్రతినిధి
రామన్నపేట నకిరేకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ వేముల వీరేశం ఆదేశాల మేరకు,కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల అధ్యక్షుడు పున్న జగన్మోహన్ అధ్యక్షతన మండలంలోని బాచుప్పల,సూరారం, కుంకుడుపాముల, తుర్కపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు,కమిటీ సభ్యులకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజారెడ్డి,మరియు ఈ కార్యక్రమంలో బత్తుల కృష్ణగౌడ్,రచ్చ లక్ష్మణ్, ఎండీ అక్రమ్,శంభాల వెంకన్న,బాచుప్పల సర్పంచ్ మాధవి భూపాల్,సూరారం సర్పంచ్ బమిటిక శ్రీనివాస్,తుర్కపల్లి సర్పంచ్ వరలక్ష్మి పిచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు లింగస్వామి, శ్రీనివాస్ రెడ్డి,జాన్ రెడ్డి, సైదులు,బొక్క పురుషోత్తం రెడ్డి, దిండిగల సత్తయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందజేయాలి


బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్



ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 30
వ్యవసాయ విద్యుత్ కోతలను నిరసిస్తూ, రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ అందజేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసారు.రైతులకు సకాలంలో సాగునీరు అందక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్పీడీసీఎల్ సహాయక ఇంజనీర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ తక్కువ వర్షపాతం, ఎల్-నినో ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో 24 గంటల నిరంతర విద్యుత్ హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతులని ఇబ్బందికి గురిచేస్తుందని అన్నారు. వరి పంట నేడు పొట్ట దశలో ఉందని రైతులను ఆదుకోవడానికి ఇప్పటికైనా సర్దుబాటు చర్యలు చేపట్టి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్, మండల ఉపాధ్యక్షులు చింతలపల్లి తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి బొల్లం రామ్ సాగర్, మండల కోశాధికారి పిల్లి గోపాల్ ,మండల కార్యవర్గ సభ్యులు గడ్డం కొండల్ రెడ్డి మండల నాయకులు గజగోని శంకర్రావు పాల్గొన్నారు.

కొడకండ్ల మండల కేంద్రంలో నే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం

ఎమ్మెల్యే హామీ -సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే సెప్టెంబర్ 30:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకశీగ విద్య రంగ అభివృద్ధికోసం నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం ఎమ్మెల్యే సహకారం తో కొడకండ్ల మండల కేంద్రంలోనే త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో శంకుస్థాపన చేయనున్నట్లు సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం రోజు సర్పంచ్ నివాసం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పై వస్తున్నా వదంతులను ఎమ్మెల్యే యశ్వనిరెడ్డి రెడ్డి తో మాట్లాడినట్లు వివరించారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలం లో నిర్మాణం కోసం యశస్వినీ రెడ్డి సహకారం పట్ల పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో శంకుస్థాపన జరుగుతుందన్నారు. సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యెన్నం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్,మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, మసురం రవీందర్ ధర్మరపు బిక్షపతి, బతుల వెంకన్న, అందే వెంకన్న,మనోహర్, మార్గం రవీందర్,అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాజరు తగ్గితే చర్యలు తప్పవు

60 శాతంలోపు హాజరున్న పాఠశాలల హెచ్ఎంలకు నోటీసులు

ఎఫ్ఆర్ఎస్ నిబంధనలు పాటించకుంటే రెండు ఇంక్రిమెంట్లు నిలిపివేత

ప్రాథమిక విద్యార్థులకు టాలెంట్ సెర్చ్ పరీక్షలు - మాస సమీక్షా సమావేశం లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట, సెప్టెంబర్ 30 (మీడియా టుడే):
విధుల పట్ల అలసత్వం వహించే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ సెప్టెంబర్ మాస సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని ఎంఈవోలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ ప్రగతి, అధికారుల తనిఖీలు, స్పాట్ అసెస్మెంట్, పీఎం శ్రీ పనులు, మధ్యాహ్న భోజన నాణ్యత, భవిత కేంద్రాల పనితీరుపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.

69 శాతం హాజరుపై అసంతృప్తి :
జిల్లాలో ప్రస్తుతం విద్యార్థుల సగటు హాజరు కేవలం 69 శాతం మాత్రమే ఉండడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 60 శాతం కంటే తక్కువ హాజరు నమోదైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు వెంటనే నోటీసులు జారీ చేసి, లిఖితపూర్వక వివరణ కోరాలని సూచించారు .ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నెలలో 15 రోజుల కంటే తక్కువ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) హాజరు నమోదైన ఉపాధ్యాయుల నుంచి తక్షణమే వివరణ తీసుకోవాలని ఆదేశించారు. ఒకే ఉపాధ్యాయుడు వరుసగా మూడు నెలల పాటు ఎఫ్ఆర్ఎస్ నిబంధనలను పాటించకపోతే రెండు ఇంక్రిమెంట్లను నిలిపివేసే విధంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫలితాలపై ప్రత్యేక సమీక్ష :
వచ్చే నెల నుంచి మండల స్థాయిలో మాత్రమే కాకుండా ఉపాధ్యాయుల వారీగా కూడా పనితీరును సమీక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నుంచి నిర్వహించనున్న సమ్మేటివ్ పరీక్షల ఫలితాలపై కూడా ప్రత్యేకంగా సమీక్ష చేపడతామని వెల్లడించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు టాలెంట్ సెర్చ్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హరి సింగ్, ప్లానింగ్ కో-ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, క్వాలిటీ కో-ఆర్డినేటర్ హరికృష్ణ, జిల్లాలోని ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు

నాణ్యతతో పనులు పూర్తి చేయాలి- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 30 (మీడియా టుడే):
అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల కారణంగా దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి, నాణ్యతతో పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.బుధవారం మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డితో కలిసి కలెక్టర్ సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు వినాయక నగర్, కృష్ణానగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీల్లో పర్యటించి రోడ్లు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. వినాయక నగర్ మెయిన్ రోడ్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల వల్ల దెబ్బతిన్న రోడ్లను పరిశీలించిన ఆయన, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కృష్ణానగర్ కాలనీలోని పార్కును సందర్శించి పార్కు అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఈఈతో చర్చించారు. వార్డులోని ఓపెన్ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు .వర్షాకాలంలో దోమల కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో మున్సిపల్ ఈఈ కిరణ్ కుమార్, పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవి, ఏఈ వెంకటేశ్వర్లు, ఏఈ అనిల్, వార్డు కౌన్సిలర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ పిఏసిఎస్ చైర్మన్ గరిషే రవి ఆధ్వర్యంలో అర్థ వార్షిక సర్వసభ్య సమావేశం

పిఏసిఎస్ అర్థవార్షిక జమ ఖర్చుల వివరాలు సమావేశంలో వివరించిన సీఈఓ

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 30
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అర్థవార్షిక సర్వసభ్య సమావేశం పిఏసిఎస్ చైర్మన్ గరిశే రవి అధ్యక్షతన బుధవారం రోజు నిర్వహించారు. ఈ సమావేశంలో రెడ్ల రేపాక గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ మాట్లాడుతూ పిఏసిఎస్ బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని అదేవిధంగా రైతులకు వ్యవసాయ సాగు సమయంలో ఎరువులను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. కంచన పల్లి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన బైక్ రుణాలను వసూలు చేయాలని అదేవిధంగా మూడు గ్రామాలకు ఒక ఎరువుల సరఫరా గోదాములను ఏర్పాటు చేసి రైతులకు ఎరువుల అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సహకార బ్యాంకులో గతంలో ఇచ్చిన బైకులు రుణాలు రికవరీ చేయడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక సహకార పరపతి సంఘం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఈ సందర్భంగా చైర్మన్ ను కోరారు. మండల రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా రైతులకు సరిపడా ఎరువులను అందించాలని ఈ సందర్భంగా ఆయన చైర్మన్ ను కోరారు. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాట్లాడుతూ గత చైర్మన్ చేసిన తప్పిదా లను చేయకుండా ఈ పాలకమండలి చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు పిఏసిఎస్ సీఈవో జమా ఖర్చుల వివరాలను క్లుప్తంగా రైతులకు వివరించాలని ఈ సందర్భంగా కోరారు గతంలో మంజూరు చేసిన బైకులు రికవరీ చేయడానికి డైరెక్టర్లు తమ వంతు సహకారాన్ని బ్యాంకు సిబ్బందికి అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పిఏసిఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి మాట్లాడుతూ గత పాలకమండలి వారి ఇష్టానుసారం బైక్ లోన్లను ఇతర లోన్లను ఇచ్చారని దాని రికవరీ చేయడానికి ఈ సిబ్బంది నానా ఇబ్బంది పడుతున్నారని బైక్ కు లోను మంజూరు చేసేటప్పుడు రైతు యొక్క ఏ ఆధారం లేకుండా గతంలో ఉన్న చైర్మన్ బైకులకు చెక్కులు అందించారని అట్టి బైకు లబ్ధిదారుడు వేరే ప్రైవేటు ఫైనాన్స్ లలో ఫైనాన్స్ చేసి అప్పు తీసుకున్నారని అట్టి బైక్కు రికవరీ చేయడానికి కూడా వీలు లేకుండా లోన్లు మంజూరు చేశారని గతంలో చేసిన తప్పిదాల వలన రుణాలు రికవరీ అవ్వడం లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకొవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వలిగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ పిఏసిఎస్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. పిఏసిఎస్ చైర్మన్ గరిశే రవి మాట్లాడుతూ గత పాలకులు చేసిన తప్పిదాలను చేయమని పిఏసిఎస్నహ ను రైతుల అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ పాలకమండలి నియామకం చేసినందుకు వలిగొండ పిఏసిఎస్ మంచి పేరు తెస్తామని రైతులు పండించిన ధాన్యానికి సరిపడా గోదాములు లేక ఇబ్బంది పడుతున్న రైతుల కోసం ఆరూరు గ్రామం వద్ద వలిగొండ పీఏసీఎస్ కు 10 ఎకరాల భూమిని అదేవిధంగా ఆరు ఊరు పిఏసిఎస్ కు 5 ఎకరాల భూమిని మంజూరు చేసింది త్వరలో గోదాంలు నిర్మిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో జరిగిన తప్పిదాలను జరగకుండా వలిగొండ సింగిల్ విండో పరిధిలోని రైతులందరి అందరి సహకారంతో పి ఎసిఎస్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉప సర్పంచ్ మల్గా మాధవి వెంకటేశం డైరెక్టర్లు బత్తిని లింగమ్మ ఎమ్మే మల్లేశం కట్ట లింగస్వామి గూడూరు మోహన్ రెడ్డి వనగంటి జహంగీర్ కలకూరి చంద్రయ్య బర్ల నరసింహ బంగారి మైపాల్ వనం నరసింహ డి సి సి బి మేనేజర్ సత్యలక్ష్మి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి డిసిసి కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ పట్టణ అధ్యక్షుడు జానకి రాములు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య గుండు దానయ్య బద్దం సంజీవరెడ్డి మైసోళ్ళ యాదగిరి మైసోళ్ళ లక్ష్మీనర్సు కొండూరు భాస్కర్ కొండూరు సాయి తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ -అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలి


డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు నిర్వహించాలి

25 నుంచి 60 ఏళ్ల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులను గుర్తించి నమోదు చేయాలి

ఫారం-18ను పట్టభద్రత ధృవీకరణ పత్రంతో సమర్పించి ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

గతంలో 84 వేల మంది నమోదు కాగా, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను నమోదు చేయడమే లక్ష్యం

పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



మీడియా టుడే ఖమ్మం (అర్బన్)
వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు, జాబితా తయారీపై ప్రత్యేక దృష్టి సారించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లో వరంగల్--ఖమ్మం-- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా తయారీ, ఎస్ఐఆర్ ప్రక్రియపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమావేశం నిర్వహించారు .జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో 1,75,858 అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు గుర్తించగా, వారిలో 1,69,802 మందికి నోటీసులు అందజేశామని, 1,36,208 మంది ఓటర్ల హియరింగ్ పూర్తి చేశామని తెలిపారు.పెండింగ్‌లో ఉన్న 5,460 ఫారం-6, 1,172 ఫారం-7 దరఖాస్తులు, 9,087 ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అభ్యంతరాల సమర్పణకు అక్టోబర్ 7 చివరి తేదీ అని, నవంబర్ 5 వరకు నోటీసుల ప్రక్రియ, అభ్యంతరాల పరిష్కారం అనంతరం నవంబర్ 9న తుది ఎస్ఐఆర్ జాబితా ప్రచురించే ప్రక్రియ ఉంటుందని తెలిపారు.ప్రతి పట్టభద్రుడిని ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయాలివరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రతి ఎన్నికల సమయంలో పట్టభద్రులు తప్పనిసరిగా తాజాగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.తేదీ: 31-10-2023 నాటికి పట్టభద్రులైన అర్హులు, 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని రూపొందించే ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం-18ను పట్టభద్రత ధ్రువీకరణ పత్రంతో సంబంధిత ఈఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.2 లక్షల మంది పట్టభద్రుల నమోదు లక్ష్యం:గతంలో ఖమ్మం జిల్లాలో సుమారు 84 వేల మంది పట్టభద్రులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యారని, ఈసారి కనీసం 2 లక్షల మంది పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు, పట్టణాల్లో వార్డు సభలు నిర్వహించి ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. టామ్‌టామ్ ద్వారా ప్రచారం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పోస్టర్లు, అవగాహన వీడియోలు రూపొందించి ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కళాశాలల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు:జిల్లాలోని ప్రతి డిగ్రీ, ప్రొఫెషనల్, పీజీ కళాశాలలో ప్రత్యేక ప్రచార దినోత్సవం నిర్వహించి కళాశాల నుండి గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారి వివరాలు తీసుకొని, అర్హులైన పట్టభద్రులను ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రతి మండలంలో మొత్తం ఓటర్ల జాబితాను పరిశీలించి, 25 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల ఓటర్లలో పట్టభద్రులైన వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కూడా చురుకుగా భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పరిధిలోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేసుకునేలా సహకరించాలని కోరారు.ఎమ్మెల్సీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలి:ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత ఓటు తదితర అంశాలపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఓటు వేయాలి, ప్రాధాన్యతా ఓటు విధానం ఎలా ఉంటుంది అనే అంశాలపై అవసరమైన అవగాహన వీడియోలను రూపొం దించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.వరంగల్ -ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి 01-11-2026ను అర్హత తేదీగా తీసుకొని ఓటరు జాబితా తయారీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఓటర్ జాబితా నమోదు నోట. నోటిఫికేషన్ 28-09-2026న, మొదటి పునఃప్రచురణ 15-10-2026న, రెండో పునఃప్రచురణ 25-10-2026న జరుగుతుందని తెలిపారు.ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు 06-11-2026 చివరి తేదీ అని పేర్కొన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా ముద్రణ 20-11-2026 నాటికి పూర్తి చేసి, 25-11-2026న డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తామని తెలిపారు.క్లెయిమ్స్, అభ్యంతరాలను 25-11-2026 నుంచి 10-12-2026 వరకు స్వీకరిస్తామని, వాటిని 25-12-2026 లోపు పరిష్కరించి, 30-12-2026న తుది ఓటరు జాబితాను ప్రచురించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఎమ్మెల్సీ ఓటరు నమోదు, జాబితా విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఎస్‌డీసీ సదానందం, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగ డిటి అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, బీఆర్ ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సీపీఎం పార్టీ ప్రతినిధులు డి. తిరుపతి రావు, ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధులు అన్నెం గోపాల్ రావు, జి.సూర్యనారాయణ,బీఎస్పీ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ మామునూరు విమానాశ్రయానికి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 30:

తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ విమానాశ్రయం వరంగల్ మామునూరులోనిర్మాణం చేపట్టనున్న నేపథ్యంలో బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ పౌరుషాన్ని నలుమూలల చాటి చెప్పిన బహుజన వీరుడు అతని యొక్క గౌడ జాతినే కాకుండా అన్ని వర్గాలను ప్రజలను పోరాట చైతన్యంతో తీర్చిదిద్ది గోల్కొండ కోటను కైవసం చేసుకున్న ధైర్యశాలి ఓరుగల్లు ప్రక్కన ఉన్న కైలాసపూర్ ఆయన పుట్టిన స్వగ్రామము వరంగల్ జిల్లా కావడం ఎంతో విశేషదాయకమన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి అయినా బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విమానాశ్రయంగా నామకరణం చేయాలని తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి బహుజన వీరుడు అయిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టడానికి మేధావులు,విద్యావేత్తలు, బహుజనులు,తెలంగాణ ప్రజలు, ఏకకంఠంతో నామకరణాన్ని ఏకీభవించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

అస్మాకు విద్య సేవరత్న అవార్డు



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 30:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట మండలం లో గత 27 ఏండ్లుగా ఒకే విద్యా సంస్థలో పని చేస్తూ వివిధ సేవలందిస్తున్న స్థానిక వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయిని అస్మాకు విద్య సేవారత్న అవార్డు వరించింది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న స్థానిక వివేకానందాస్ డివైన్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయినికి అస్మా టీచర్ కి అరుదైన గౌరవం దక్కింది.(ట్రస్మా)(తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో అస్మా టీచర్ కి 'లభించడం విద్యాబోధనలో ఆమె కనబరుస్తున్న ప్రతిభ, నిబద్ధతలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు.?ఈ సందర్భంగా అవార్డు సాధించిన ఉపాధ్యాయినినీ పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.?రాబోయే రోజుల్లో కూడా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆకాంక్షించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

నడిగూడెం, సెప్టెంబర్ 30. మీడియా టుడే:



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ లో భాగంగా బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులు, బాలికలు బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడటం అలరించింది. తెలంగాణ సాంప్రదాయము, సంస్కృతిని ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుందని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందని తెలంగాణ పండుగగా జరుపుకుంటున్నారని అన్నారు. బతుకమ్మ జరుపుకోవడానికి గల కారణాలను ఆమె వివరించారు. ఎంగిలి పువ్వుతో ప్రారంభించే బతుకమ్మ సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండారుపల్లిలో పోషణ మాసం

- పోషణ అభియాన్ కార్యక్రమం

కమరున్నిసాబేగం సూపర్‌వైజర్ గారి ఆధ్వర్యంలో

ములుగు మున్సిపాలిటీ



సెప్టెంబర్30(మీడియా టుడే)

అంగన్‌వాడీ పోషణ మాసం -- పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బండారుపల్లి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కేసెట్టి నవీన్ గారు, శిలివేరు సాంబయ్య గారు, కిషోర్ గారు, కో-ఆప్షన్ సభ్యులు కుక్కల నాగరాజు గారు, అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు మరియు తల్లులకు పౌష్టికాహారం, ఆరోగ్యం, పోషక విలువలపై అవగాహన కల్పించడం జరిగింది.పోషకాహారంతో ఆరోగ్యకరమైన కుటుంబం -- ఆరోగ్యకరమైన సమాజం.అని తెలియజేశారు

ఉద్యోగ విరమణ పొందిన గోలి దామోదర్ రెడ్డికి ఘన సన్మానం

ముఖ్య అతిథిగా హాజరైన డీఎంహెచ్ఓ

ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను కొనియాడిన అధికారులు, సిబ్బంది



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 30 మీడియా టుడే న్యూస్

నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో గోలి దామోదర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) ముఖ్య అతిథిగా హాజరై గోలి దామోదర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను డీఎంహెచ్ఓ కొనియాడారు.కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని దామోదర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అలాగే 108 సిబ్బంది శ్యామల మధు, పాలడుగుల రవి, బెజ్జంకి రమేష్, సదానందం, భిక్షపతి, నాగరాజు, ప్రవీణ్ పాల్గొని గోలి దామోదర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ అభినందనలు తెలిపారు.

వలిగొండ పిఎసిఎస్ చైర్మన్ గరిషే రవి ఆధ్వర్యంలో అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశం

పిఎసిఎస్ అర్ధవార్షిక జమ ఖర్చుల వివరాలు సమావేశంలో వివరించిన సీఈఓ



మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అర్ధవార్షిక సర్వసభ్య సమావేశం పిఎసిఎస్ చైర్మన్ గరిశే రవి అధ్యక్షతన బుధవారం రోజు నిర్వహించారు. ఈ సమావేశంలో రెడ్ల రేపాక గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ మాట్లాడుతూ పిఎసిఎస్ బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు మంజూరు చేసి రైతులను అదుకోవాలని అదేవిధంగా రైతులకు వ్యవసాయ సాగు సమయంలో ఎరువులను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. కంచన పల్లి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన బైక్ రుణాలను వసూలు చేయాలని అదేవిధంగా మూడు గ్రామాలకు ఒక ఎరువుల సరఫరా గోదాములను ఏర్పాటు చేసి రైతులకు ఎరువుల అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సహకార బ్యాంకులో గతంలో ఇచ్చిన బైకులు రుణాలు రికవరీ చేయడంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక సహకార పరపతి సంఘం లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఈ సందర్భంగా చైర్మన్ ను కోరారు. మండల రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాలని అదేవిధంగా రైతులకు సరిపడా ఎరువులను అందించాలని ఈ సందర్భంగా ఆయన చైర్మన్ ను కోరారు. మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాట్లాడుతూ గత చైర్మన్ చేసిన తప్పిదా లను చేయకుండా ఈ పాలకమండలి చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు పిఎసిఎస్ సీఈవో జమా ఖర్చుల వివరాలను క్లుప్తంగా రైతులకు వివరించాలని ఈ సందర్భంగా కోరారు గతంలో మంజూరు చేసిన బైకులు రికవరీ చేయడానికి డైరెక్టర్లు తమ వంతు సహకారాన్ని బ్యాంకు సిబ్బందికి అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పిఎసిఎస్ వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి మాట్లాడుతూ గత పాలకమండలి వారి ఇష్టానుసారం బైక్ లోన్లను ఇతర లోన్లను ఇచ్చారని దాని రికవరీ చేయడానికి ఈ సిబ్బంది నానా ఇబ్బంది పడుతున్నారని బైక్ కు లోను మంజూరు చేసేటప్పుడు రైతు యొక్క ఏ ఆధారం లేకుండా గతంలో ఉన్న చైర్మన్ బైకులకు చెక్కులు అందించారని అట్టి బైకు లబ్ధిదారుడు వేరే ప్రైవేటు ఫైనాన్స్ లలో ఫైనాన్స్ చేసి అప్పు తీసుకున్నారని అట్టి బైక్ను రికవరీ చేయడానికి కూడా వీలు లేకుండా లోన్లు మంజూరు చేశారని గతంలో చేసిన తప్పిదాల వలన రుణాలు రికవరీ అవ్వడం లో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని అలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకొవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం వలిగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ పిఎసిఎస్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. పిఏసిఎస్ చైర్మన్ గరిశే రవి మాట్లాడుతూ గత పాలకులు చేసిన తప్పిదాలను చేయమని పిఎసిఎస్లహా ను రైతుల అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ పాలకమండలి నియామకం చేసినందుకు వలిగొండ పిఎసిఎస్ మంచి పేరు తెస్తామని రైతులు పండించిన ధాన్యానికి సరిపడా గోదాములు లేక ఇబ్బంది పడుతున్న రైతుల కోసం ఆరూరు గ్రామం వద్ద వలిగొండ పీఏసీఎస్ కు 10 ఎకరాల భూమిని అదేవిధంగా ఆరు ఊరు పిఎసిఎస్ కు 5 ఎకరాల భూమిని మంజూరు చేసింది త్వరలో గోదాంలు నిర్మిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో జరిగిన తప్పిదాలను జరగకుండా వలిగొండ సింగిల్ విండో పరిధిలోని రైతులందరి అందరి సహకారంతో పి ఎసిఎస్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి ఉప సర్పంచ్ మల్గ మాధవి వెంకటేశం డైరెక్టర్లు బత్తిని లింగమ్మ ఎమ్మే మల్లేశం కట్ట లింగస్వామి గూడూరు మోహన్ రెడ్డి వసగంటి జహంగీర్ కలకూరి చంద్రయ్య బర్ల నరసింహ బంగారి మైపాల్ వనం నరసింహ డి సి సి బి మేనేజర్ సత్యలక్ష్మి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి డిసిసి కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ పట్టణ అధ్యక్షుడు జానకి రాములు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య గుండు దానయ్య బద్ధం సంజీవరెడ్డి మైసోళ్ళ యాదగిరి మైసోళ్ళ లక్ష్మీనర్సు కొండూరు భాస్కర్ కొండూరు సాయి తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

డాక్టర్ దశరథ్ ఎంఎస్‌కు అరుదైన గౌరవం

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా నియామకం.. అభినందనల వెల్లువ

కోదాడ, సెప్టెంబర్ 30 (మీడియా టుడే)-:

కోదాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, సీనియర్ సర్జన్, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దశరథ్ ఎంఎస్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు రెడ్‌క్రాస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నియామకంపై జిల్లా వ్యాప్తంగా వైద్యులు, రెడ్‌క్రాస్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ దశరథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.వైద్య రంగంలో సీనియర్ సర్జన్‌గా విశేష అనుభవం ఉన్న డాక్టర్ దశరథ్.. ప్రభుత్వ వైద్య సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. కోదాడ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, రోగులకు మెరుగైన వైద్య సేవల అందించడంలో కీలకంగా పనిచేస్తున్నారు. కరోనా విపత్కర సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్య సేవలు అందించారు.నిరుపేదలకు ఉచిత వైద్యం, రక్తదాన శిబిరాలు, అవయవదానంపై అవగాహన కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహణలో ఆయన సేవలు ప్రశంసలు అందుకున్నాయి. ఇదే సమయంలో కోదాడకు చెందిన సామాజిక కార్యకర్త కొమరగిరికి కూడా రెడ్‌క్రాస్ డైరెక్టర్ పదవి లభించింది.ఈ సందర్భంగా డాక్టర్ దశరథ్ ఎంఎస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రెడ్‌క్రాస్ సొసైటీకి కృతజ్ఞతలు తెలిపారు. రెడ్‌క్రాస్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా పనిచేస్తానని పేర్కొన్నారు.

కొమరగిరి రంగారావుకి రెడ్‌క్రాస్ డైరెక్టర్‌గా



బాధ్యతలు

కోదాడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొమరగిరి రంగారావుకి కూడా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ డైరెక్టర్‌గా నియామకం లభించింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఆయన సేవలను గుర్తించిన రెడ్‌క్రాస్ సొసైటీ ఈ బాధ్యతలను అప్పగించింది. నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, అవయవ దానంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాల్లో కొమరగిరి విశేషంగా సేవలందిస్తున్నారు. ఆయనకు డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించడంపై పలువురు అభినందనలు తెలిపారు.

జగిత్యాల జిల్లాలో ఘనంగా 'మాక్ పార్లమెంట్'

నాలుగు బిల్లుల ఆమోదం - విద్యార్థుల అద్భుత ప్రదర్శనను ప్రశంసించిన ఎసిఎల్ బి శ్రీ రాజ గౌడ్ డీఈఓ కె.రాము..



జగిత్యాల మీడియా టుడే-సెప్టెంబర్ 30

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం 'మాక్ పార్లమెంట్' (సమూనా పార్లమెంట్) కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువల పట్ల, చట్టసభల పనితీరు పట్ల చిన్న వయసు నుంచే అవగాహన కల్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ విద్యాసంబంధిత కార్యక్రమంలో జిల్లాలోని 16 పి.యం. శ్రీ పాఠశాలలకు చెందిన 32 మంది విద్యార్థులు ఎంతో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికార, ప్రతిపక్ష నాయకులుగా, మంత్రులుగా, మరియు స్పీకర్‌గా తమ పాత్రల్లో ఒదిగిపోయి సభను ఎంతో హుందాగా, వాస్తవిక పార్లమెంట్‌ను తలపించేలా నడిపించారు.ఈ మాక్ పార్లమెంట్‌లో భాగంగా విద్యార్థులు ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన అంశాలపై సభలో లోతైన చర్చలు జరిపారు:ఎల్ నినో, వాతావరణ మార్పు మరియు భారతదేశంపై దాని ప్రభావం. కృత్రిమ మేధస్సు (ఏ . ఐ)మరియు సమాజంపై దాని ప్రభావం. ధరల పెరుగుదల మరియు సామాన్య ప్రజలపై దాని ప్రభావం. ఎన్నికల సంస్కరణలు మరియు స్వేచ్ఛాయుత, నిష్పాక్షికమైన ఎన్నికలు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పాత్రను వివరిస్తూ ఈ కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, సభలో విద్యార్థులు నాలుగు రకాల బిల్లులను విజయవంతంగా ఆమోదించారు. ఏసిఎల్బి రాజా గౌడ్ గారు మాట్లాడుతూ సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు మాకు పార్లమెంట్ లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడానికి ఉపయోగపడతాయన్నారు విద్యార్థులు ఎంచుకు న్నాంశాలు చాలా అద్భుతంగా ఉన్నాయి... జిల్లా విద్యాధికారి రాము..జిల్లా విద్యాధికారి కె.రాము మాట్లాడుతూ విద్యార్థులను ప్రత్యేకంగా ప్రశంసిం చారు. "విద్యార్థులు ఎంచుకున్న జాతీయ, అంత ర్జాతీయ అంశాలపై చాలా అద్భుతంగా, తార్కికంగా మాట్లాడారు. పార్లమెంటరీ విధానాలు, సమకాలీన సమస్యలపై వారికి ఉన్న అవగాహన, వాగ్దాటి ఎంతో అభినందనీయం" అని డీఈఓ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను, ఆలోచనా దృక్పథాన్ని మరియు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.పాల్గొన్న ప్రముఖులు:ఇట్టి కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్స్ మహేష్, నీరజ మరియు జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులు జోగరవి, ప్రధాన కార్యదర్శి దాసరి రామస్వామి, ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ బోనగిరి దేవయ్య, కొమురయ్య, మహేష్, మహిపాల్, అజీమ్, జక్కుల రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ స్కూళ్ల నుంచి వచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.అనంతరం, ఇంతటి అద్భుత ప్రదర్శన ఇచ్చిన విద్యార్థులకు మరియు వారిని చక్కగా తీర్చిదిద్దిన గైడ్ టీచర్లకు అధికారులు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలను మరింత విరివిగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

మహేశ్వరం గ్రామంలో దర్గా ఉర్సు ఇ షరీఫ్ ఘనంగా

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి), సెప్టెంబర్ 30:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని హజ్రత్ సయ్యదినా యతిమ్ షావలి రహమతుల్లా అలై, హజ్రత్ సయ్యదినా గుమాన్ షా వలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఇ షరీఫ్ గ్రంధోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేశ్వరం జామా మసీదు ఇమామ్ సయ్యద్ అహ్మద్ అలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దర్గాకు గ్రంథం, గిలాఫ్, చాదర్, పూలను సమర్పించారు. అనంతరం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు.ఈ కార్యక్రమంలో దర్గా సేవకుడు మొహమ్మద్ షఫీ ఉద్దీన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యుడు షేక్ ఆజామ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ అబుబకర్ బావజీర్, సయ్యద్ ఆదిల్ అలీ, గ్రామ పెద్దలు మహమ్మద్ సమియోద్దీన్, మహమ్మద్ జైనులుద్దీన్, షేక్ అహ్మద్, మహమ్మద్ అబ్బాస్, మహమ్మద్ ముస్తాక్ ఖాద్రి, మహమ్మద్ అష్ఫాక్ ఖాదరి, సయ్యద్ ఫరీద్ ఖాద్రి, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ ఖాజా మైనుద్దీన్, మహమ్మద్ అసదుద్దీన్ పైజాన్, మహమ్మద్ ఉమానుద్దీన్, మహమ్మద్ రాహిల్ ఉద్దీన్, మహమ్మద్ ఐఫోన్ ఉద్దీన్,



మహమ్మద్ అనాజ్, మహమ్మద్ సాద్, మహమ్మద్ యాసిన్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ కరీం తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థుల ప్రతిభకు పట్టం



సూర్యాపేట, సెప్టెంబర్ 30 (మీడియా టుడే):

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి క్విజ్, స్పెల్ బీ, మాక్ పార్లమెంట్ పోటీలను బుధవారం సూర్యాపేటలోని ఐడీఓసీ కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్లు అనూషా, రవితేజ హాజరై పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. జిల్లా కోఆర్డినేటర్ హరికృష్ణ, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.క్విజ్ పోటీలలో ఝాన్సీ లక్ష్మీబాయి గ్రూప్, రవీంద్రనాథ్ టాగోర్ గ్రూప్ విజేతలుగా నిలిచాయి. స్పెల్ బీ పోటీల్లో జూనియర్ విభాగంలో సాత్విక్, పి. పవన్, జె. మేఘన బహుమతులు సాధించగా, సీనియర్ విభాగంలో సుహానా, మనోహర్, రహిత్య ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు.మాక్ పార్లమెంట్ ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యాలు, సమయస్ఫూర్తి, సామాజిక అవగాహన పెంపొందించేలా పోటీలను నిర్వహించారు.సోషల్ ఫోరం ఆధ్వర్యంలో వేముల సాయిదులు, కొప్పుల కిరణ్, నాగమణి, సుధార్షన్ రావు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు సమిష్టిగా కృషి చేసి పోటీలను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా అధికారులు, నిర్వాహకులు, ఉపాధ్యాయులు విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



ప్రభుత్వ భూమిని పరిశీలించిన జగిత్యాల రూరల్ తాసిల్దార్ ,మైనింగ్ ఏ.డి

జగిత్యాల మీడియా టుడే-సెప్టెంబర్ 30



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని మైనింగ్ ఏడి జైసింగ్ గారు, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్ గారు మరియు రెవెన్యూ సిబ్బంది బుధవారం పరిశీలించారు, అనంతరం రెండు చోట్ల కందకాలు తవ్వించి ఈ సందర్భంగా మైనింగ్ ఏడి జైసింగ్ గారు మాట్లాడుతూ.. నర్సింగాపూర్ గ్రామ శివారు లోని సర్వే నంబరు 437 పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ భూముల నుంచి మొరం తీసేందుకు ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా తీసి తరలిస్తే వాహనాలను జప్తు చేస్తామని మరియు అపరాధ రుసుమును వేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ భూమిలో హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ భూమిని పరిశీలించిన జగిత్యాల రూరల్ తాసిల్దార్ ,మైనింగ్ ఏ.డి



జగిత్యాల మీడియా టుడే-సెప్టెంబర్ 30

జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని మైనింగ్ ఏడి జైసింగ్ గారు, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్ గారు మరియు రెవెన్యూ సిబ్బంది బుధవారం పరిశీలించారు, అనంతరం రెండు చోట్ల కందకాలు తవ్వించి ఈ సందర్భంగా మైనింగ్ ఏడి జైసింగ్ గారు మాట్లాడుతూ.. నర్సింగాపూర్ గ్రామ శివారు లోని సర్వే నంబరు 437 పరిసర ప్రాంతాలు, ప్రభుత్వ భూముల నుంచి మొరం తీసేందుకు ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా తీసి తరలిస్తే వాహనాలను జప్తు చేస్తామని మరియు అపరాధ రుసుమును వేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ భూమిలో హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.

పాఠశాల ఆవరణలో మృతదేహం కలకలం.

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 30):



నాగర్ కర్నూల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాల గ్రౌండ్ లోని గదుల వెనుక భాగంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వెనకవైపు వెళ్లిన కొందరు వ్యక్తులు వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి ఉపాధ్యాయులకు సమాచారం అందించారు వెంటనే ఉపాధ్యాయులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహం వివరాలు తెలియాల్సి ఉంది.

అలంకారప్రాయంగా మిగిలిన పైలాన్


మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 30):



అచ్చంపేట నియోజకవర్గం లోని మండలాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల పైలాన్ ప్రస్తుతం అలంకారప్రాయంగా మారింది. 2023 ఎన్నికల ముందు టిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ ప్రధాన రహదారి పక్కన పైలాన్ ను ఆర్భాటంగా ఆవిష్కరించింది నాటి ప్రభుత్వం. దాదాపు మూడేళ్లు కావస్తున్న ప్రాజెక్టు పనులు ముందుకు సాగడం లేదని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైలాన్ మాత్రం దిష్టిబొమ్మలా దర్శనమిస్తుందని వాపోతున్నారు.

జలసిరి పనులు ఎక్కువ చేపించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 30:రామన్నపేట,ప్రతినిధి



బుధవారం రోజు రామన్నపేట రైతు వేదిక లో పంచాయతీ రాజ్ మంత్రి అందరు సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్ లకు వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ తీసుకున్నారు.ఈ మీటింగ్ లో మేడం మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాలలో ఎక్కువ మంది కూలీలతో పనులు చేపించాలని జల సిరి పనులు ఎక్కువ చేపించాలని వారు తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాములు,ఎంపీవో రఫీ,ఏపీవో వెంకన్న, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అమూల్ డెయిరీతో పాడి రైతులకు మరింత ప్రయోజనం

రైతులకు అవగాహన కల్పించిన అమూల్ ప్రతినిధులు,

జగదేవపూర్ :సెప్టెంబర్ 30 (మీడియా టుడే):



తెలంగాణలో అమూల్ భాగస్వామ్యంతో నిర్మించనున్న సబర్ డెయిరీ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అమూల్ ప్రతినిధులు అలీరాజపేట తో పలు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డెయిరీ ప్రాజెక్టు వల్ల పాడి రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.రానున్న రోజుల్లో సబర్ డెయిరీ పాడి రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం అమూల్ ద్వారా రైతులకు సకాలంలో పాల బిల్లులు అందడంతో పాటు నాణ్యమైన దాణా లభిస్తోందని రైతులు పేర్కొన్నారు. సబర్ డెయిరీ ఏర్పాటుతో పాడి రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జి ధీరాజ్, ఆంధ్రప్రదేశ్ హెడ్ కే. ఎల్వీ, రాయగిరి, అలీరాజపేట దీప్ పటేల్, అలీరాజపేట కిషన్ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అక్టోబర్ 4న జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి పాడిరైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

నాలుగవ అంగన్వాడి సెంటర్ లో బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం అవసరం

ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ

భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 30



గణపురం, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం అవసరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ అన్నారు.మండల కేంద్రంలోని 4వ అంగన్వాడీ కేంద్రంలోసెక్టార్ స్థాయిలో పోషణ మాసం కార్యక్రమాన్ని బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్య ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన బాల్యం, తల్లి--శిశు ఆరోగ్యం సాధ్యమవుతుందని కార్యక్రమంలో వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. పోషణతోనే ఆరోగ్యం. ఆరోగ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అరుణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని అంగన్వాడి కేంద్రాల టీచర్లు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పారదర్శకంగా నిర్వహించాలి

బి ఎల్ వో లు ధృవీకరణ పత్రాలను వెంటనే అప్లోడ్ చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 30

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) లో భాగంగా ఇంటింటికి వెళ్లి ధృవపత్రాలను స్వీకరించి వెంటనే ఆన్ లైన్ అప్ లోడింగ్ చేయాలని, అందులో ఏలాంటి తప్పులు జరుగకుండా పటిష్టంగా, వేగవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అదేశించారు. బుధవారం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ధృవపత్రాల ఆప్ లోడింగ్ ప్రక్రియలో భాగంగా కూకట్ పల్లి మండలంలోని ప్రగతి నగర్ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ా×= ప్రక్రియను జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటును నిర్దారించే ప్రక్రియ, ఎన్నికల సంఘం నిర్దారించిన ధృవీకరిణ పత్రాల సమర్పణ, క్షేత్రస్థాయి సహాయం, రికార్డుల పరిశీలన మరియు ధృవీకరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. బిఎల్ఓలు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ధృవీకరణలు స్వీకరించాలని, వారితో పాటు సూపర్ వైజర్ కూడా వెళ్లి పరిశీలించాలని సూచించారు. ధృవీకరణ పత్రాలను వెంటనే ఆప్ లోడ్ చేయాలని బిఎల్ఓలను ఆదేశించారు. బిఎల్ఓలు ఏవిధంగా ఆన్ లైన్ అప్లోడ్ చేస్తున్నారనే ప్రక్రియను సిఈఓ స్వయంగా పరిశీలించారు. ఏయే ధృవీకరణలు ఎక్కువగా ఇస్తున్నారని బిఎల్ఓలను అడుగగా ఎస్ఎస్ఐ మెమో, పాస్ పోర్టు ఎక్కువగా ఇస్తున్నారని బిఎల్ఓ సమాధానమిచ్చారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిబంధనల మేరకు పకడ్బందీగా, పారదర్శకంగా వేగవంతంగా నిర్వహించాలని సంబంధిత ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను, సూపర్వైసర్లను, బిఎల్ఓలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలు క్రమపద్ధతిలో నమోదు అయ్యేలా, సంబంధిత పత్రాల పరిశీలన లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు తగినంత సిబ్బందిని నియమించి, రోజువారీ లక్ష్యాలు, ప్రామాణిక విధానాలు, సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పనులను కొనసాగించాలని సూచించారు. హియరింగ్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన, అభ్యంతరాల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించి, ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోనల్ కమీషనర్ మయాంక్ సింగ్, కూకట్ పల్లి తహసీల్దార్ అశోక్, డిప్యూటి కమీషనర్, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్ వైజర్లు , బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30 :

కరీంనగర్ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి. బుధవారం రోజు కరీంనగర్ కలెక్టర్ రేట్ లోని సిఎం రేవంత్ రెడ్డి మొదటగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం కలెక్టరేట్ ప్రారంభోత్సవం చేసి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను సీటు లో కూర్చొమ్మని శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేశారు . అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ భవనం పేదవాడికి ఒక నమ్మకం కల్పించాలి .పేదల సమస్యల చిక్కుముడులు విప్పడానికి ఈ కార్యాలయం ఉపయోగపడాలి.సంక్షేమపథకాలు పేదలకు చేరవేసే ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులే అని అన్నారు . చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశాం.సహాయం కోసం నిస్సహాయంగా వచ్చే వారిలో మన కుటుంబ సభ్యులుగా చూడండి .అప్పుడే సహాయం కోసం వచ్చే వారికి నూటికి నూరు శాతం న్యాయం జరుగుతుంది.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నాం మీ సహకారంతో వీలైనంత మేరకు మీ సమస్యలను పరిష్కరిస్తున్నాం.మనం ప్రజలకు సేవలు అందిస్తూనే సమస్యలను పరిష్కరించుకుందాం అప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం బలపడుతుందని అన్నారు.మీరంతా కష్టపడితేనే పేదలకు న్యాయం జరుగుతుంది రాష్ట్ర ముఖ్యమంత్రికైనా, ప్రధానమంత్రికైనా మంచి పేరు రావాలంటే ఉద్యోగుల సహకారంతోనే మంచి పేరు వస్తుందని అన్నారు ప్రజలకు సేవలు అందించే మీకు మౌలిక వసతులు కల్పించాలని ఈ భవన సముదాయ నిర్మాణం పూర్తి చేశాం. మాకు కేంద్రంతో ఇచ్చి పుచ్చుకునే ధోరణితో ముందుకు వెళ్తాం వందల కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టులు నిర్మించినా కేంద్రం అనుమతులు ఇవ్వకపోతే ప్రయోజనం ఉండదు.కానీ కొందరు మా పర్యటనలను లెక్కలేస్తున్నారుసమస్యలు పరిష్కరించుకునేందుకు ఎన్నిసార్లైనా కేంద్రాన్ని కలవాల్సిందే.. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆరు నెలల్లోనే 170 ఎకరాలు డిఫెన్స్ భూములను రాష్ట్ర అభివృద్ధి కోసం బదలాయించేలా చేశాం బేగంపేట రన్ వే కింద నుంచి రోడ్డు వేసుకునేందుకు అనుమతులు సాధించాం.సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి కోసం



ఒకరికొకరం సహకరించుకుంటాం అని అన్నారు మరోసారి జిల్లా అభివృద్ధిపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తాని అన్నారు ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్, రాష్ట్ర మంత్రులు, పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరు లక్ష్మణ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు మెడిపెల్లి సత్యం , మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , తో పాటు జిల్లా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

చిన్నారుల ఆరోగ్యం, మహిళల సంక్షేమంలో అంగన్‌వాడీ, ఆశా సిబ్బంది కీలక పాత్ర

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా సిబ్బందికి ఘన సన్మానం

క్షేత్రస్థాయిలో సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం: డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట, మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 30

అంగన్‌వాడీ టీచర్లు, ఆయా వర్కర్లు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నర్సంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్ మిలన్ నర్సంపేట కన్వీనర్ సూత్రపు సరిత అధ్వర్యంలో నిర్వహి ంచిన కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి సిరికొండ కవిత, జిల్లా అధ్యక్షురాలు టేకుమట్ల రేణుక, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పిరాల శైలశ్రీ, ఉపాధ్య క్షురాలు శోభ, మార్తా ఉషారాణి, బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరి రోజారాణి, కళ్యాణి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట ఎంపీడీఓ కార్యాల యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయా వర్కర్లు, ఆశా కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందిం చారు.డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతల సంక్షేమం కోసం అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిరంతరం సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, చిన్నారుల సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందిని ప్రధాని నరేంద్ర మోదీ తరఫున గౌరవించడం సంతోషంగా ఉందన్నారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, పోషకాహార కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్నారులకు చిన్న వయసు నుంచే సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చని తెలిపారు.దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు ఆర్థిక సహాయం, పోషకాహార కార్యక్రమాలకు మద్దతు, మౌలిక వసతుల అభివృద్ధికి సహకారం అందిస్తూ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజల ఆరోగ్యం, మహిళా సంక్షేమం, బాలల అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయా వర్కర్లు, ఆశా కార్యకర్తలను గౌరవించడం ద్వారా వారి సేవలను సమాజం గుర్తిస్తోందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా వర్కర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ టవర్ సర్కిల్ పరిధిలో 25 కోట్ల తో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు కు ప్రారంభోత్సవం

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30 :

కరీంనగర్ కలెక్టరేట్ వద్ద బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ840 కోట్ల రూపాయల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ యూసీఎఫ్ నిధులతో చేపట్టిన అనేక పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది.నగరంలో చెత్త నిర్వహణ, పాత చెత్త డంప్‌యార్డుల శుద్ధీకరణ, నదీతీర అభివృద్ధి, పట్టణ రవాణా మెరుగుదల, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి, పునరావాసం, వరదల ప్రభావాన్ని తగ్గించే మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులున్నాయి.స్మార్ట్ సిటీ మిషన్ కింద 5 కోట్ల 70 లక్షల రూపాయల వ్యయంతో సెంట్రల్ లైబ్రరీని ప్రారంభించాం.16 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, డీఆర్ఎఫ్ బిల్డింగ్ ను ప్రారంభించుకున్నాం.కశ్మీరీ గడ్డలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించుకున్నాం.వర్షపు నీటి డ్రెయిన్ల నిర్మాణం కోసం 21 కోట్ల రూపాయలతో పనులకు శంకుస్థాపన జరిగిందికరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద పార్కింగ్ సమస్య లేకుండా 25 కోట్ల రూపాయలతో మల్టీ లెవల్ కార్ పార్కింగ్ నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది.ఈనెల 4న కేంద్ర హోంమంత్రి అమిత్ షా కరీంనగర్ వస్తున్నారు.సంఘ్ పరివార్ నీడలేని సిలబస్ ఎందుకు మార్చాలిసంఘ్ పరివార్ లేని భారత్ ను ఊహించుకునే స్థితిలో ప్రపంచమే లేదు.కాంగ్రెస్ లేని భారత్ ను చూడాలని దేశ ప్రజలంతా ఎదురు చూస్తున్నారుఅందుకే కాంగ్రెస్ 3, 4 రాష్ట్రాలకే పరిమితమైంది370 ఆర్టికల్ ను మళ్లీ ప్రవేశపెట్టాలని సిలబస్ లో చేరుస్తారా, కాశ్మీర్ పాకిస్తాన్ లో అంతర్భాగమని చెబుతారాఅయోధ్యలో రామ మందిరం లేదు బాబ్రీ మసీదు ఉందని చెబుతారా, సర్జికల్ స్ట్రయిక్స్ లేవు పాకిస్తాన్ వాళ్లే వచ్చి దాడులు చేయాలని చెబుతారా, సైనికులకు మోదీ స్వేచ్ఛ ఇచ్చారు ఇవ్వొద్దని సిలబస్ లో చెబుతారా, నిజాం చాలా గొప్పోడని సిలబస్ లో చెబుతారాహిందు దేవాలయాలపై దాడులు చేయాలని, మహిళలను అర్ధ నగ్నంగా బతకమ్మలా ఆడించాలని చెబుతారా, రజాకార్ల దాడుల్లో అసువులు బాసిన వారి చరిత్రను తెరమరుగు చేస్తారా, సర్దార్ పటేల్ వద్దు నిజాం ముద్దు అని చెబుతారా? దేశాన్ని కాంగ్రెస్ పార్టీ



చీలుస్తోందిహిందూ సమాజాన్ని చీల్చాలని కుట్ర చేస్తోంది దేశమంతా హరహర మహాదేవ్ అని మార్మోగుతోందిమోదీ ప్రాతినిధ్యం వహిస్తోంది వారణాసి నుండే కదా.సర్వే జన సుఖినోభవంతు అన్నదే హిందూ ధర్మంరాముడిని బీజేపీకే పరిమితం చేసినందుకు సీఎంకు థ్యాంక్స్ చెప్పాలేమోదేవుళ్లను విభజిస్తున్న సీఎంను చూసి కాంగ్రెస్ నేతలే అసహ్యించు కుంటున్నారు.ముఖ్యమంత్రి బాధ్యతాయుతంగా మాట్లాడాలి. రాముడు, శివుడి పేరుతో దైవాన్ని చీల్చాలనుకుంటే హిందూ సమాజం తిరగబడటం తథ్యం అన్నారు.

నవాబుపేట శివారు గుట్ట మట్టిని మింగేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు

కరిగిపోతున్న నవాబుపేట గుట్టను పట్టించుకునేవారు కరువైనారు''

సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 30:



జిల్లాలోని చిట్యాల మండలం నవాబ్ పేట గ్రామ శివారులోని నవాబ్ పేట శివారు గుట్ట మట్టిని మింగేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు,నవాబ్ పేట గుట్ట మట్టి కరిగిపోతున్న పట్టించుకునేవారు కరువైనారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలంలోని నవాపేట శివారులోని గుట్ట గ్రీన్ ఫీల్డ్ హైవే పేరట అనుమతులు తీసుకున్నామని చెప్పేసి తీసుకున్నది గోరంత తీసేది కొండంత అని ఆయన అన్నారు. తహసిల్దార్‌చూసి ూడనట్టుగావ్యవహరిస్తున్న రాని, తక్షణమే స్థానిక తహసీల్దారును సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.40 ఎకరాల వెడల్పుతో గుట్ట చుట్టూ తవ్వుతూ అక్రమంగా మొరాన్ని తీస్తూ గుట్టను లూటీ చేస్తున్న పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారి నిర్లక్ష్యం వహిస్తున్నారు అని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సహజ వనరులైన ఇసుక గుట్టలు మొత్తం అంతమైపోతా ఉన్నాయి.ఇది మాటల ప్రభుత్వము చేతల ప్రభుత్వం కాదు అధికారులకు వత్తాసు పలుకుతూ కార్పొరేట్ వ్యవస్థకు వత్తాసు పలుకుతూ ఈరోజు సహజ వనరులను లూటీ చేస్తున్నారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వలన ఏ చిన్న సన్న కారు రైతుకు ఉపయోగం లేదన్నారు. ఏ నిరుపేద ప్రజలకు ఉపయోగం లేదు కానీ ఎక్కడునుండో వచ్చి ఇక్కడ ఉన్నటువంటి సహజ వనరులు లూటీ చేస్తున్నా పట్టించకపోవడం అనేది దుర్మార్గమైన చర్య అని చెప్పేసి అంటున్నాం .1956 వరకు ఈ భూమి అసైన్మెంట్ భూమి కానీ ప్రభుత్వాలు మారినప్పుడల్లా పట్టా భూమి అయింది అయినప్పటికీ గుట్టను మట్టి తీయాలంటే కొంతమేరకు మాత్రమే పర్మిషన్ ఉంటుంది కానీ గుట్టే కాలి చేసే పర్మిషన్ ఎవరు ఇయ్యరు కానిస్తున్నారు. ఇది ఎవరి తప్పిదము అని తెలుసుకోవాలని అధికారులకు, ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.గుట్ట ప్రాంతాన్ని సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ వైపు నుంచి సందర్శించడం జరిగింది అన్నారు.తక్షణమే మట్టి తవ్వకాలను ఆపాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంబాల అశ్వద్ధామ, సంగీ రాజు, అంజయ్య,అనిల్ తదితరులుపాల్గొన్నారు.

ములుగులో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

ములుగు సెప్టెంబర్ 30 (మీడియా టుడే)



జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు.సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.ప్రధాన కూడలి లేదా అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థలం, అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. గౌడ, బీసీ సంఘాలు, యువత కలిసి ఈ డిమాండ్ సాధనకు ముందుకు రావాలని భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు.

పరిశోదనా కేంద్రం కొరకు ముఖ్యమంత్రిని కలసి వినతిపత్రం సమర్పించిన ఉపకులపతి

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30 :



కరీంనగర్ జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డిని శాతవాహన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ విశ్వవిద్యాలయంలో నూతన పరిశోధనా కేంద్రాన్నిఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి వినతిపత్రం సమర్పించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థుల భవిష్యత్తును, ఉన్నత విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని శాతవాహన విశ్వవిద్యాలయంలో అధునాతన రీసెర్చ్ సెంటర్‌తో పాటు మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పరిశోధనా వసతులు మెరుగుపడితే స్థానిక విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఎంతో మేలు జరుగుతుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శాతవాహన విశ్వవిద్యాలయాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని వీసీ తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చిన్నారి చైత్రికను ఆశీర్వదించిన బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట , సెప్టెంబర్ 30(మీడియాటుడే)

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట గ్రామానికి చెందిన రిపోర్టర్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి కూస సుదర్శన్--సరిత దంపతుల కుమార్తె చైత్రిక పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ చిన్నారి చైత్రికను ఆశీర్వదించారు. చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పాత్రికేయులు భేతి రజాకర్, చెలుకలపెల్లి రాజు, మల్లాడి వీరారెడ్డి, కొయ్యల భాస్కర్, బీసీ నాయకులు తోట రమేష్, గడ్డం సాయిలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిన్నారి చైత్రికకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

బనిగండ్లపాడు పాడు వికసిత విలేజ్ మ్యాప్



మీడియా టుడే ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండలం పరిధిలోని బనిగిండ్లపాడు గ్రామపంచాయతీ లో వికసింత గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా విలేజ్ మ్యాప్ మరియు రిసోర్స్ మ్యాప్ ఏర్పాటు చేయడం జరిగింది. వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామపంచాయతీ ప్రణాళిక పథకం పనుల గురించి స్థానిక గ్రామ సర్పంచి బలుసుపాటి జయరాజ్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ గ్రామపంచాయతీ వికసిత మ్యాప్ ను రూపొందించారు. పంచాయతీ పురోగతి తదితర అంశాలను సమక్షించారు. కార్యక్రమంలో పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షుడు శీలం అక్కిరెడ్డి, ఉపసర్పంచి వేమిరెడ్డి వెంకటరామిరెడ్డి, వార్డ్ మెంబర్స్, సెక్రెటరీ అశోక్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ కాంతమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మిద్దే స్వరాజ్యలక్ష్మి, గ్రామ దీపికలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

గుంతల రోడ్డుకు మొరం పోసి చదును చేసిన సర్పంచ్

ప్రజలకు ఇబ్బందులు కలుగుతుండటంతో స్పందించిన గ్రామ సర్పంచ్



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా

హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో గుంతలుగా మారిన రహదారులకు మొరం పోసి చదును చేయించినట్లు గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. పందిళ్ళ నుంచి కుచనపల్లి గ్రామం రోడ్డుకి వివిధ ప్రధాన రహదారులపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి వెంటనే స్పందించినట్లు చెప్పారు. ప్రజలకు, వాహనదారులకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా గుంతలను మొరంతో పూడ్చి రహదారులను చదును చేయించినట్లు తెలిపారు. రహదారులపై గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడటంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు అవసరమైన చోట తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తూ, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులకు ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ తోడేటి రమేష్ పేర్కొన్నారు.

కల్యాణ లక్ష్మి దరఖాస్తులు ఎందుకు పెండింగ్‌లో పెడుతున్నారు

ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్లలో వివక్ష ఎందుకు

నాగల్‌గిద్ద తహసీల్దార్‌ను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



నారాయణఖేడ్, సెప్టెంబర్ 30:

అర్హత ఉన్న నిరుపేదలకు అందాల్సిన కల్యాణలక్ష్మి పథకం దరఖాస్తులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచి ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి నాగల్‌గిద్ద తహసీల్దార్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని ప్రకటించి, ప్రస్తుతం పథకం అమలులో జాప్యం చేస్తోందని ఆయన విమర్శించారు.నాగల్‌గిద్ద గ్రామానికి చెందిన నౌసీన్ బేగం కల్యాణలక్ష్మి దరఖాస్తు మార్చి నెల నుంచి సుమారు ఆరు నెలలుగా తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉండటంపై భూపాల్‌రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అర్హత ఉన్నప్పటికీ దరఖాస్తును ఎందుకు క్లియర్ చేయడం లేదని, ఆరు నెలలుగా ఫైల్‌ను ఎందుకు పెండింగ్‌లో ఉంచారని అధికారులను ప్రశ్నించారు. నిరుపేద కుటుంబాలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు.అర్హులైన వారికి పథకం అందకుండా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల కల్యాణలక్ష్మి పథకం ఉద్దేశం దెబ్బతింటుందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తులను వెంటనే పరిశీలించి, ఎలాంటి అనవసర జాప్యం లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్లపై ప్రశ్నలు

నాగల్‌గిద్ద మండలంలో ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్ల విషయంలో కొందరికి ఒక విధంగా, మరికొందరికి మరో విధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తహసీల్దార్‌ను భూపాల్‌రెడ్డి ప్రశ్నించారు. అన్ని రిజిస్ట్రేషన్లకు ఒకే నిబంధనలు వర్తిస్తే కొన్ని రిజిస్ట్రేషన్లు ఎందుకు నిలిపివేస్తున్నారని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ చేయడానికి, నిలిపివేయడానికి ఉన్న అధికారిక నిబంధనలు, ప్రమాణాలు ఏమిటో స్పష్టం చేయాలని కోరారు.ప్రజాప్రతినిధుల సూచనల మేరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయా? ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్ణయాలు తీసుకుంటున్నారా? లేక ఇతరుల ఒత్తిళ్లతో నిర్ణయాలు మారుతున్నాయా? అంటూ తహసీల్దార్‌ను నిలదీశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనిచేయాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30 :

కరీంనగర్ జిల్లా స్థానిక నూతన సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రోటోకాల్, భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్యం, రవాణా తదితర విభాగాల సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో తమ వంతు సహకారం అందించిన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా చేసిన కృషి అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేసి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి సహకారం కీలకంగా నిలిచిందన్నారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా కనిపించిన సమష్టి స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు కరీంనగర్ జిల్లాను అభివృద్ధి సూచికల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.



పేట ఎల్ఎస్‌బేకరిలో ఫుడ్ సెప్టీ అధికారుల విస్తృత తనిఖీలు

- బేకరి సీజ్ చేసి రూ 10వేల జరిమాన విధించిన ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్.



సూర్యాపేట, సెప్టెంబర్ 30 (మీడియా టుడే)

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డీమార్ట్ సమీపంలో ఉన్న ఎల్.ఎస్.బేకరీపై వినియోగదారులు చేసిన ఫిర్యాదు మేరకు ఫుడ్ సెప్టీ అధికారి ప్రభాకర్ తన సిబ్బందితో పాటు మున్సిపల్ అధికారులు, పోలీసుశాఖ సంయుక్తంగా బుధవారం బేకరీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. బేకరిలో ఆహార పదార్థాల తయారీ శాలను పరిశీలించి కేక్లు, బేకరి ఆహార పదార్థాల తయారీకి వినియోగిస్తున్న రా మెటీరియల్ను పరిశీలించారు. బేకరికి ఐటమ్స వేడి చేసే ప్లేట్స్ అపరిశుభ్రంగా ఉండడంతో పాటు రా మెటీరియల్ పై ఎలాంటి తయారీ, ఎక్స్పైరీ తేదీలు లేక పోవడంతో అట్టి రా మెటీరియల్ ను పరిశీలిన నిమిత్తం ల్యాబు కు పంపించారు. బేకరిలో నెలకొన్న అపరిశుభ్రతకు గాను రూ 10వేలు జరిమాన విధించి బేకరీని సిజ్ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ సెప్టీ అదికారి ప్రభాకర్ మాట్లాడుతూ బేకరిలో ఆహార పదార్థాలు తయారు చేసేందుకు వినియోగిస్తున్న రా మెటీరియల్స్ ఎలాంటి వివరాలు లేక పోవడంతో వాటిని పరిశోదన నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరుగుతుందన్నారు. ల్యాబ్ రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలుంటాయన్నారు. పట్టణంలోని ప్రతి హోటల్, బేకరిల యజమానులు ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆహారపదార్థాల్లో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు లోపించిన వెంటనే వినియోగదారులు ధైర్యంగా ఫుడ్ సెప్టీ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, బాలెంల సాయితో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని బిజెపి నిరసన

విద్యుత్ కోతలపై నిరసన

భూపాలపల్లి / గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 30

గణపురం మండల కేంద్రంలో తెలంగాణలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు గణపురం మండలం కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ ముందు నిరసన చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి మండల కన్వీనర్ మంద మహేష్ మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని – రైతులకు జరుగుతున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని పంటలకు సాగునీరు అందేలా విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారువిద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో సరఫరాను పర్యవేక్షించాలని అన్నారువిద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాభావ పరిస్థితులు, అనుకూలించక రైతులు ఇబ్బంది పడుతున్నారని వేసిన వరి నాట్లను కాపాడుకోవడానికి నాన తంటలు పడవలసిన పరిస్థితి వస్తుందని ఆరోపించారువిద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల పంటలకు నీరు పెట్టలేక రైతులు నష్టపోతున్నారని అరాకొర కరెంటుతో ఇచ్చే త్రీఫేస్ సక్రమంగా ఇయ్యక మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . వ్యవసాయ విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. విద్యుత్ కోతలు కొనసాగితే మరింత విస్తృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సోమ దామోదర్ బోర్దుల మొగిలి, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి మాదాస మొగిలి గౌడ్, నాయకపు నరసింహారాములు, మాడి శెట్టి సాంబశివుడు, బిజెపి మండల నాయకులు వడ్డం రాజశేఖర్, వేముల రమేష్ గౌడ్, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు



స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 30 :




కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కాటారం మండలం లోని ప్రతాపగిరి గ్రామపంచాయతీ లో పారిశుద్ధ కార్మికులకు స్థానిక సర్పంచ్ పూర వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య ఆధ్వర్యంలో బుధవారం పూలమాలలతో, శాలువతో సీట్లతో ఘన సన్మానం చేశారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.సందర్భంగా సర్పంచ్ ఊర వెంకటేశ్వరరావు మాట్లాడుతూగ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం పరిశుభ్రంగా ఉంటుందన్నారు. కార్మికులకు రక్షణతో పాటు ఆరోగ్యంగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఈ కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి శంకరయ్య మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలే గ్రామ అభివృద్ధికి పునాదులన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు బీసుల స్వరూప, వైద్య సిబ్బంది,గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పినపాక నూతన తహసీల్దార్‌గా అప్క రమేష్

శుభాకాంక్షలు తెలియజేసిన సత్య మేవ జయతే ప్రెస్ క్లబ్

పినపాక, సెప్టెంబర్ 30(మీడియా టుడే)



మండల నూతన తహసీల్దార్‌గా అప్క రమేష్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా, రెవెన్యూ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.నూతన తహసీల్దార్ అప్క రమేష్ స్పందిస్తూ ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు కృషి చేస్తానని, ప్రెస్ క్లబ్ సహకారం తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారులు నిమ్మ లింగా రెడ్డి, కన్నె రమేష్, కోటేశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

సీఎం ప్రజా పాలన పర్యటన విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే, సెప్టెంబర్ 30 :



రాజన్న సిరిసిల్ల నూతన సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారం భోత్స వంతో పాటు పలు అభివృద్ధి కార్య క్రమాల ప్రారం భానికి రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవం త్‌రెడ్డి జిల్లా పర్య టనకు విచ్చేసిన సంద ర్భంగా అన్ని కార్యక్ర మాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు సమన్వయంతో పనిచేసిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనర్, జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రోటోకాల్, భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్యం, రవాణా తదితర విభాగాల సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో తమ వంతు సహకారం అందించిన జర్నలిస్టులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవంతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా చేసిన కృషి అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేసి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరి సహకారం కీలకంగా నిలిచిందన్నారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు. సీఎం పర్యటన సందర్భంగా కనిపించిన సమష్టి స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి సూచికల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

ముగ్గురు కుమారులు ఉన్నా అన్నం పెట్టక వృద్ధ దంపతుల ఆత్మహత్య



నారాయణఖేడ్, సెప్టెంబర్ 30:

ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ తమను పట్టించుకోవడం లేదనే మనస్తాపంతో ఓ వృద్ధ దంపతులు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన నారాయణఖేడ్ మండలంలోని చాప్ట గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముంగి నర్సారెడ్డి (90), ఆయన భార్య అంజవ్వ (85) మంగళవారం బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.కన్న కొడుకులు తమకు సరిగా అన్నం పెట్టడం లేదని, పట్టించుకోవడం లేదనే మనస్తాపంతోనే ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో చాప్ట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ముగ్గురు కుమారులు ఉన్నప్పటికీ వృద్ధ దంపతులు ఇలాంటి పరిస్థితికి చేరుకోవడం బాధాకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, కుటుంబ సభ్యుల ఆదరణ లేక ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం శోచనీయమన్నారు.వృద్ధ దంపతుల పరిస్థితికి కారణమైన వారిపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

సూర్య--సేతు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి: పినపాక ఏఈ వేణుగోపాల్

పినపాక సెప్టెంబర్ 30(మీడియా టుడే)



గృహ విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వినియోగం, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సౌకర్యాలపై అవగాహన కల్పించేందుకు “సూర్య--సేతు” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పినపాక ఏఈ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన పినపాక మండలం ఈ బయ్యారంలో గల సబ్‌స్టేషన్ వద్ద మాట్లాడారు. పీఎం సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజన కింద అర్హులైన వినియోగదారులకు 1 కిలోవాట్‌కు రూ.30 వేల వరకు, 2 కిలోవాట్లకు రూ.60 వేల వరకు, 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి గరిష్టంగా రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ అందుతుందని వివరించారు.భద్రాచలం డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 1, 2 తేదీల్లో, మణుగూరు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో అక్టోబర్ 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సూర్య--సేతు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సోలార్ వెండర్లు, బ్యాంకు లీడ్ మేనేజర్లు పాల్గొని సౌర విద్యుత్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలు, సబ్సిడీ, రుణ సౌకర్యాలపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. అర్హులైన వినియోగదారులకు అక్కడికక్కడే స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఏఈ వేణుగోపాల్ కోరారు.

దళితులను చిన్నచూపు చూడొద్దు

డిప్యూటీ తహసీల్దార్ ఇంజమూరి పవన్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, గీసుకొండ,సెప్టెంబర్ 30

మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో లో సమాజంలో దళితులను చిన్నచూపు చూడకుండా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని డిప్యూటీ తహసీల్దార్ ఇంజమూరి పవన్ అన్నారు.మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ గ్రామాల్లో దళితులను అంటరానివారిగా చూడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎవరైనా వివక్షకు గురిచేస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంటరానితనం, పౌర హక్కులు, సమానత్వంపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, గ్రామ సర్పంచ్, వంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొని మహిళ మృతి

కోదాడ, సెప్టెంబర్ 30 (మీడియా టుడే)-:



కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొనడంతో మహిళ మృతి చెందింది.అనురాగ్ కాలేజీలో విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. బస్సు కింద పడటంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతురాలిని కోదాడ పట్టణానికి చెందిన ఉపేంద్రమ్మగా గుర్తించినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తల సేవలు అభినందనీయం

డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, వరంగల్,సెప్టెంబర్ 30

చిన్నారుల ఆరోగ్యం, ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతల సంక్షేమంలో అంగన్‌వాడీ,ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా నర్సంపేట పట్టణంలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్ మిలన్ నర్సంపేట కన్వీనర్ సూత్రపు సరిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డితో పాటు మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట ఎంపీడీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు .డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, చిన్నారుల సంరక్షణలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సేవలు ఎంతో కీలకమన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, పోషకాహార కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు .చిన్నారులకు బాల్యం నుంచే పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించవచ్చన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం, పోషకాహార కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా ఇన్‌చార్జి సిరికొండ కవిత, జిల్లా అధ్యక్షురాలు టేకుమట్ల రేణుక, ప్రధాన కార్యదర్శి కొప్పిరాల శైలశ్రీ, ఉపాధ్యక్షురాలు శోభ, మార్తా ఉషారాణి,బీజేపీ ఫ్లోర్ లీడర్ జూలూరి రోజారాణి, కళ్యాణి, సౌందర్య, బీజేపీ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించిన మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్



పాలడుగుల నాగరాజు, మీడియా టుడే,
గీసుకొండ,సెప్టెంబర్ 30

మండలం లోని మచ్చాపురం గ్రామీణ ప్రాంత ప్రజలు, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు బ్యాంకు లావాదేవీలు, డిజిటల్ చెల్లింపులు, రుణాలు,సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం అవసరమని పలువురు వక్తలు పేర్కొన్నారు.మచ్చాపురం గ్రామంలో సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ అధ్యక్షతన ఆర్బీఐ సౌజన్యంతో ధరణి సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల ప్రాజెక్టు మేనేజర్ ఈశ్వర్ ముక్కెర మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా సులభంగా రుణాలు పొందే అవకాశం ఉందని, తీసుకున్న రుణాలను ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించి సకాలంలో చెల్లిస్తే ఆర్థిక సాధికారత సాధించవచ్చన్నారు. సిబిల్ స్కోర్‌ను మెరుగ్గా నిర్వహిస్తే బ్యాంకుల నుంచి రుణాలు పొందే అవకాశం పెరుగుతుందని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ వంటి సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎల్‌డీఎం జీవన్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలను ఇతరులు వినియోగించేందుకు అనుమతించవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని, సబ్సిడీ రుణాల కోసం ఎవరికి లంచాలు ఇవ్వవద్దని తెలిపారు.భాస్కరాచారి డిజిటల్ లావాదేవీల విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ బీమా సౌకర్యాలపై అవగాహన కల్పించారు.ధరణి ఫౌండేషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ గ్రామీణ మహిళల్లో ఆర్థిక చైతన్యం, డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సర్పంచ్ మానస ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆర్థిక క్రమశిక్షణతో కుటుంబాలు, గ్రామాలు,దేశం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ నర్సయ్య, వీవోఏలు నిర్మల, జ్యోతి, సరిత, ధరణి కోఆర్డినేటర్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజలను పోలీసులమని బెదిరించే చర్యలు మానుకోవాలి

గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 30

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామం వికర్ సెక్షన్ సమీపంలోని ఖాళీ స్థలంలో భారీగా చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేస్తూ, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగండ్ల, నానక్‌రామ్‌గూడ, కోకాపేట తదితర ప్రాంతాల్లోని చెరువుల పూడికతీత మట్టిని గత మూడు, నాలుగు నెలలుగా వందలాది ట్రిప్పుల ద్వారా గోపన్‌పల్లి వికర్ సెక్షన్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలోకి తీసుకొచ్చి డంపింగ్ చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో భారీగా మట్టి కుప్పలు ఏర్పడి, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.ఈ విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడంతో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానికులతో కలిసి అక్కడ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, గోపన్‌పల్లి వికర్ సెక్షన్ సమీపంలోని ఖాళీ స్థలంలో నల్లగండ్ల చెరువు సుందరీకరణలో భాగంగా పూడికతీత మట్టిని తరలిస్తున్నామని హైడ్రా అధికారులు చెబుతున్నప్పటికీ, ఒక్క నల్లగండ్ల చెరువు నుంచే కాకుండా కోకాపేట, నానకరామ్‌గూడ తదితర ప్రాంతాల నుంచి కూడా మట్టిని తీసుకొచ్చి ఇక్కడ డంపింగ్ చేస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వస్తున్నాయని అన్నారు.ఏ చెరువు నుంచి ఎంత మట్టి తరలిస్తున్నారు? ఎన్ని ట్రిప్పులు వచ్చాయి? వాటికి ఎవరి అనుమతులు ఉన్నాయి? అనే విషయాలను సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. మట్టి తరలింపునకు సంబంధించిన వర్క్ ఆర్డర్, అనుమతులు, వాహనాల వివరాలు, డంపింగ్‌కు కేటాయించిన స్థలం తదితర వివరాలను అధికారులు బహిరంగపరచాలని కోరారు.ఇక్కడ సహజంగా ఉన్న వర్షపు నీటి ప్రవాహ మార్గం, నాలాను మట్టితో పూడ్చివేస్తున్నారని స్థానికులు చెబుతున్నారని, ఇది భవిష్యత్తులో భారీ వర్షాలు, వరదల సమయంలో తీవ్ర సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని గంగాధర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.వర్షపు నీరు వెళ్లాల్సిన నాలాలను, సహజ నీటి ప్రవాహ మార్గాలను కాపాడాల్సిన అధికారులే వాటిని మట్టితో పూడ్చివేయడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.భారీ వర్షాలు కురిసిన సమయంలో ఈ మట్టి కుప్పలు కదిలినా, నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడినా, సమీపంలోని ఇళ్లలోకి వరద నీరు చేరినా ప్రజలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లకు మట్టి కుప్పల వల్ల ప్రమాదం ఏర్పడితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.ప్రజలను వరదల నుంచి కాపాడాల్సిన వంటి హైడ్రా సంస్థల అధికారులు ప్రజల భద్రతకు సంబంధించిన ఇలాంటి ఫిర్యాదులను అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని కోరారు.అంతేకాకుండా, మట్టి డంపింగ్‌ను ప్రశ్నించిన స్థానికులను “పోలీసులమని” బెదిరించడం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రశ్నించిన సామాన్య ప్రజలపై పోలీసు కేసులు పెట్టడం సరికాదన్నారు. ప్రజలు తమ సమస్యను ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నారని, వారిని బెదిరించడం కాకుండా వారి సమస్యకు అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు.స్థానిక ఎమ్మార్వోను సంప్రదించినప్పుడు తాత్కాలికంగా మట్టి వేసుకోవడానికి అనుమతి ఇచ్చినట్లు కొంతమంది అధికారులు చెబుతున్నారని, నిజంగా అలాంటి అనుమతి ఇచ్చారా? ఇస్తే ఏ ప్రాతిపదికన ఇచ్చారు? ఎంత కాలం వరకు అనుమతి ఉంది? అనే విషయాలను అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.తాత్కాలికంగా మట్టి వేయడానికి అనుమతి ఉన్నప్పటికీ, ప్రజల ఇళ్లకు, రహదారులకు, వర్షపు నీటి ప్రవాహానికి ప్రమాదం కలిగే విధంగా వందలాది ట్రిప్పుల మట్టిని పోగు చేయడానికి ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు.మట్టి డంపింగ్ వల్ల ఏదైనా ఇల్లు దెబ్బతిన్నా, ప్రాణనష్టం జరిగినా బాధ్యత ఎవరు వహిస్తారు? అని అధికారులను ప్రశ్నించారు.ఇప్పటికే ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని గంగాధర్ రెడ్డి తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే మట్టి డంపింగ్‌ను నిలిపివేయాలని, ఇప్పటికే వేసిన మట్టి కుప్పలను తొలగించాలని డిమాండ్ చేశారు.అవసరమైతే రెవెన్యూ, జీహెచ్ఎంసి , హైడ్రా,



ఇరిగేషన్ తదితర సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, అక్కడి పరిస్థితిపై పూర్తి నివేదిక ఇవ్వాలని కోరారు.మట్టి డంపింగ్‌కు సంబంధించిన అనుమతులు, మట్టి ఎక్కడి నుంచి వస్తోంది, ఎక్కడికి తరలించాల్సి ఉంది, ఎన్ని ట్రిప్పులు వచ్చాయి అనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా మట్టి డంపింగ్ కొనసాగిస్తే స్థానిక ప్రజలతో కలిసి మరింత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని గంగాధర్ రెడ్డి హెచ్చరించారు .వేసిన మట్టిని పూర్తిగా తొలగించే వరకు ప్రజల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజల ఇళ్లకు, ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.అనంతరం అక్కడే ఉన్న ఆర్ఐ ఇంద్రసేన రెడ్డి స్థానికులతో కలిసి వినతిపత్రం అందజేసి, మట్టి డంపింగ్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి గోపన్‌పల్లి ప్రాంతంలోని పరిస్థితిని పూర్తిగా వివరించి, ఇప్పటికే వేసిన మట్టి కుప్పలను తొలగించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి డంపింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు, శ్రీనివాస్, ప్రభాకర్, శేఖర్, ప్రకాష్,సుమన్, శ్రీశైలం, నరసింహ, గిరి, గోవర్ధన్, రవి, నరేష్, శ్రీకాంత్, స్థానిక నేతలు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూక్ష్మ నీటి సేద్యంతో పంట దిగుబడి, రైతుల ఆదాయం పెరుగుతుంది

డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి: నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో,సెప్టెంబర్ 30.

సూక్ష్మ నీటి సేద్యం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల దిగుబడిని పెంచుకోవచ్చని నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ పేర్కొన్నారు. డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని రైతులు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు .బుధవారం నాబార్డ్ జిల్లా అధికారి క్రిష్ణ తేజ, జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వరరావుతో కలిసి సంగారెడ్డి జిల్లాలోని చౌటకూరు, కంది, సంగారెడ్డి, సదాశివపేట తదితర మండలాల్లో పర్యటించారు. ఉద్యానశాఖ ద్వారా నాబార్డ్ సహకారంతో అమలు చేస్తున్న తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద లబ్ధి పొందిన రైతుల ఆయిల్‌పామ్, చెరుకు తదితర పంట తోటలను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా తోటల్లో ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థల పనితీరును పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడారు. డ్రిప్ ఇరిగేషన్ వినియోగం ద్వారా పంటలకు అందుతున్న ప్రయోజనాలు, నీటి వినియోగం, దిగుబడి, సాగు ఖర్చులలో వస్తున్న మార్పుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు .డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలకు అవసరమైన నీటిని సమర్థవంతంగా అందించడం వల్ల 20 నుంచి 30 శాతం వరకు అదనపు దిగుబడి పొందుతున్నామని రైతులు తెలిపారు. అంతేకాకుండా కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంట సాగు వ్యయం తగ్గి, నికర ఆదాయం పెరుగుతోందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యానశాఖ అధికారి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ, తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను సమర్థవంతంగా అందించేందుకు సూక్ష్మ నీటి సేద్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్, చెరుకు వంటి పంటల్లో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటి పొదుపుతో పాటు పంటల ఉత్పాదకత, రైతుల ఆదాయం పెంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ప్రభుత్వం అందిస్తున్న సూక్ష్మ నీటి సేద్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు సమత, అనూష రెడ్డి, సునీత, డ్రిప్ ఇంజినీర్ ఉమ, ఫినోలెక్స్ మరియు కుమార్ డ్రిప్ కంపెనీల ప్రతినిధులు మహేష్, రాహుల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపించాలి

గతంలో ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి”

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే నివసిస్తున్న పేద కుటుంబాలనుభయభ్రాంతులకు గురిచేయడంఇబ్బంది పెట్టడం దుర్మార్గమైన చర్య”

మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి



భూపాలపల్లి మీడియా టుడే సెప్టెంబర్ 30:

భూపాలపల్లి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపెట్టకుండా దుకాణాలను తొలగించడంచాలాబాధాకరమని మాజీ సభ్యులు గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ఎవరూ వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో పేద చిరు వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయడం సరికాదని అన్నారు. రోడ్డు విస్తరణ చేపట్టే ముందు వారికి తగినంత సమయం ఇచ్చి,ప్రత్యామ్నాయ స్థలాలు లేదా జీవనోపాధికి అనుకూలమైన ఏర్పాట్లు చేసిన తర్వాతే తొలగింపు చర్యలు చేపట్టి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు .కూరగాయలు, పండ్లు, చికెన్ సెంటర్లు, టీ స్టాల్స్, సెలూన్లు తదితర చిన్న వ్యాపారాలపై ఆధారపడి అనేక కుటుంబాలు జీవిస్తున్నాయని,వారి పరిస్థితిని ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు.ఇప్పటికైనా బాధిత చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కల్పించి,వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో భూపాలపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా టెండర్లు పిలిచి ప్రారంభించిన అనేక అభివృద్ధి పనులు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నా గతంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను ఎందుకు నిలిపివేశారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఎన్నికల సమయంలో పనులు చేస్తున్నట్లు చూపించి,ఎన్నికల అనంతరం వాటిని పెండింగ్‌లో పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులుఎదురవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులు భూపాలపల్లి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించి,వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అభివృద్ధి కార్యక్రమాలు అందరికీ మేలు చేసే విధంగా ఉండాలి తప్ప, కొంతమంది పేదలను ఇబ్బందులకు గురిచేసేవిధంగాఉండకూడదని అన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం హయాంలో భూపాలపల్లి పట్టణంలోని పేదల కోసం సుమారు 1,000 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్లు తెలిపారు.అందులో సుమారు 500 ఇళ్లను తమ హయాంలోనే పేద కుటుంబాలకు అందించామని చెప్పారు.ఇళ్లను పొంది నాలుగేళ్లుగా అక్కడే నివాసం ఉంటున్న కుటుంబాలను ఇప్పుడు మళ్లీ విచారణ పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఉదయం వ్యవసాయ కూలీలుగా, ఇతర వృత్తుల్లో పనిచేయడానికి వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఉంటే, మమ్మల్ని కలవకపోతే మీ ఇల్లు పోతుంది అంటూ కొంత మంది భయపెడుతున్నారని తెలిపారు.ఇలాంటి పరిస్థితులపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం వెంటనే దృష్టి సారించాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఇప్పటికే నివసిస్తున్న పేద కుటుంబాలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయకుండా వారిపైచర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. పేదల ఇళ్లను ఆసరాగా చేసుకుని మధ్యవర్తులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. పేదలకు ప్రభుత్వం అండగా ఉండాలి, భయపెట్టే పరిస్థితులు సృష్టించకూడదుప్రజల జీవనోపాధిని కాపాడుతూ, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలి. ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యలను తక్షణమే నిలిపివేయాలి అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే సెప్టెంబర్ 30

చిట్యాల మండలం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వై. సతీష్ ని ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులుభూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఓరం సమ్మయ్య ,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, టీపీసీసీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ దళిత రత్న, దబ్బేట రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దబ్బేట అనిల్, నాయకులు సుద్దపెల్లి రవి, పప్పుల చేరాలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలి

- ఎంసీపీఐయు డిమాండ్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,
గీసుకొండ,సెప్టెంబర్ 30

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎంసీపీఐయు డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గీసుకొండ మండల కార్యాలయం ఎదుట ఎంసీపీఐయు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఆటో కార్మికులకు జీవనభృతి, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులకు ఆర్థిక సహాయం వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపట్టాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్య,వైద్యం,నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయాలని కోరారు.ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం గీసుకొండ తహసీల్దార్ మహ్మద్ రియాజుద్దీన్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయు గీసుకొండ మండల కార్యదర్శి కనకం సంధ్య, సహాయ కార్యదర్శి గూడ సురేష్, మండల కమిటీ సభ్యుడు సుధాకర్, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు పెండాల లలిత, కూర కుమార్ స్వామి, కొమ్ము సంపత్, గాదె బుచ్చయ్య, బొల్ల మల్లేష్, వెంకటమ్మ, మాదేవి, రమ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలపై బిజెపి నాయకులు నిరసన

రేగొండ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్

భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే సెప్టెంబర్ 30

రేగొండ మండలం తెలంగాణలో విద్యుత్ కోతలను నిరసిస్తూ బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలో భాగంగా. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు రేగొండ మండలం కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ ముందు బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషీద్ధర్ రెడ్డి బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి పాపయ్య హాజరై వారు మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని – రైతులకు జరుగుతున్న విద్యుత్ కోతలను వెంటనే నిలిపివేయాలని పంటలకు సాగునీరు అందేలా విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారువిద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో సరఫరాను పర్యవేక్షించాలని అన్నారువిద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాభావ పరిస్థితులు, అనుకూలించక రైతులు ఇబ్బంది పడుతున్నారని వేసిన వరి నాట్లను కాపాడుకోవడానికి నాన తంటలు పడవలసిన పరిస్థితి వస్తుందని ఆరోపించారువిద్యుత్ సరఫరాలో అంతరాయాల వల్ల పంటలకు నీరు పెట్టలేక రైతులు నష్టపోతున్నారని అరాకొర కరెంటుతో ఇచ్చే త్రీఫేస్ సక్రమంగా ఇయ్యక మోటర్లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . వ్యవసాయ విద్యుత్ విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. విద్యుత్ కోతలు కొనసాగితే మరింత విస్తృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి ప్రసాద్ రావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొల్సాని తిరుపతి రావు,



జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు, జిల్లా నాయకులు కాంతాల నారాయణరెడ్డి, ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి తూర్పటి మల్లేష్, దయ్యాల కిరణ్, మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, కోశాధికారి, పింగళి రవీందర్ రెడ్డి, మండల నాయకులు కూరాకుల మల్లయ్య ,బిజెవైయం జిల్లా నాయకులు మాత శంకర్,శివరాజు,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

తాజ్పూర్ లో సఫాయి మిత్ర సురక్షా సమ్మాన్ శిబిరం

ముఖ్య అతిథులు గా భువనగిరి ఎంపీడీఓ విజయలక్ష్మి



ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు 30/మీడియా టుడే:

ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల వైద్యాధికారులు కుంటా సురేష్ మరియు వారి వైద్య బృందం నేతృత్వంలో గ్రామ పారిశుధ్య సిబ్బందికి మరియు వృద్దులకు సమగ్ర వైద్య పరీక్షల నిర్వహించి మందులు పంపిణీ చేశారు మరియు సిబ్బంది పనుల్లో భద్రత కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు, సేఫ్టీ కిట్ లు అందజేశారు. వాటితో పాటు ఆయుష్మాన్ భారత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సామాజిక ఆరోగ్య భద్రత కార్డులు మరియు నమస్తే గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగింది. వారి సేవలను గుర్తించి శాలువాతో సన్మానించి గౌరవించుకోవడం జరిగింది. అదేవిదంగా “ నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైస్డ్ శానిటేషన్ ఈకో సిస్టమ్” గురించి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్య అతిథులు పాల్గొన్న భువనగిరి మండల ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం సహకారంతో నిత్యం గ్రామ పరిశుభ్రత బాధ్యతలు నిర్వర్తిస్తూ, ప్రజల ఆరోగ్యం కోసం చేసే వారి సేవలు ఎంతో అమూల్యమైనవి అని ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయడం, వారికి ఆరోగ్య భద్రత మరియు నమస్తే కార్డులు ఇవ్వడం ఎంతో మంచి విషయమని వారు అన్నారు. అదేవిధంగా పారిశుధ్య సిబ్బంది విధి నిర్వహణలో మాస్కులు, గ్లౌజులు, కాళ్లకు బూట్లు, వంటి జాగ్రత్తలు పాటించి తమ ఆరోగ్యం కాపాడుకోవలసిన అవసరం ఎంతో ఉంది అని సూచించారు.గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ మా తాజ్ పూర్ గ్రామ పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు సకాలంలో విధులకు హాజరై చెత్త సేకరణ,మొక్కలకు నీరు పోయడం, చెత్తతో డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువు తయారీకి సంబంధించి చురుకుగా పనిచేయడం, ఎప్పటకప్పుడు డ్రైనేజీల శుభ్రత,పర్యవేక్షణ వంటి ఎన్నో పనులు సూచించిన విధంగా చేస్తూ ప్రజల ఆరోగ్యం కోసం పనిచేసే వారి ఆరోగ్యం మాకు ఎంతో అవసరమని అందులో భాగంగా వైద్య శిబిరం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వారికి ఆరోగ్య భద్రత భీమా కార్డులు మరియు నమస్తే గుర్తింపు కార్డులు జారీచేయడం జరిగింది అని పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం బాగుంటేనే సమాజం సురక్షితంగా ఉంటుంది అని ఈ సందర్భంగా వారిని సగౌరవంగా సన్మాంచుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. అదేవిదంగా ప్రధాన మంత్రి పిలుపునిచ్చిన విధంగా ఏక్ రోజ్ ఏక్ గంటా ఏకీ కామ్ నినాదంతో గ్రామ ప్రజలు పరిసరాల పరిశుభ్రత మరియు స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ఆరోగ్య తాజ్ పూర్ గా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు,ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు,దూరదర్శన్ మీడియా, గ్రామపెద్దలు గ్రామప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభకు కదిలిన చిగురుమామిడి కాంగ్రెస్ శ్రేణులు

చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే ,
సెప్టెంబర్ 30 :

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నుండి రాజన్న సిరిసిల్లలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.బుధవారం చిగురుమామిడి మండల కేంద్రం నుండి ప్రత్యేక బస్సుల్లో వారు సభకు స్వచ్ఛందంగా తరలిపోయారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపు మేరకు మండల ప్రజలు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కదిలివచ్చారని తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,డిసిసి జిల్లా కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, పార్టీ ప్రతినిధి పొన్నం శ్రీనివాస్,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తోపాటు మండలంలోని



వివిధ గ్రామాల సర్పంచులు,ముఖ్య నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో రైతులకు మరింత ప్రయోజనం

ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి -అనువైన స్థలం కోసం లక్కంపల్లి సెజ్ భూముల పరిశీలన

రైస్ బ్రాన్ ఆయిల్, సోయా పరిశ్రమల ఏర్పాటుకు సైతం కృషి చేస్తామని వెల్లడి

నిజామాబాదు సెప్టెంబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి):

: జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే స్థానిక రైతాంగానికి మరింత ప్రయోజనాలు చేకూరుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, అదనపు కలెక్టర్ రాజాగౌడ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం ఆయిల్ పామ్ ఇండస్ట్రీ నెలకొల్పేందుకు నందిపేట మండలం లక్కంపల్లి సెజ్ కు ఆనుకుని ఉన్న స్థలాలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. సెజ్ ప్రాంతంలో ఫ్యాక్టరీ కోసం గుర్తించిన స్థలం అనుకూలతపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో ఇదే ప్రాంతంలో రిఫైనరీ ఏర్పాటుకు సైతం స్థలం అందుబాటులో ఉండడం, పొరుగున ఉన్న నిర్మల్ జిల్లాకు 50 కిలోమీటర్ల లోపే చేరువగా ఉండడం, రెండు జిల్లాలలో ఇప్పటికే 17వేల ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగులో ఉండడం, మరో ఐదు వేల ఎకరాల వరకు సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు ఉండడం వంటి అంశాలు స్థానికంగా ఫ్యాక్టరీ ఏర్పాటుకు అనుకూలంగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు. సమగ్ర వివరాలతో నివేదిక సమర్పించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. స్థల నిర్ధారణ జరిగిన వెంటనే ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంసిద్ధత తెలిపారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు కూడా ఆయిల్ పామ్ సాగుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అధిక లాభాలు సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తోందని, ఈ అవకాశాన్ని జిల్లా రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. దేశ వ్యాప్తంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా 75 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు జరగాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం పది శాతం విస్తీర్ణంలోపే ఈ పంట సాగు చేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఇతర దేశాల నుండి వంట నూనె నిల్వలను పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవాల్సి రావడం భారంగా పరిణమించిందని, స్థానికంగానే ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించడంతో పాటు ప్రజలకు కూడా మేలు చేసిన వారవుతారని అన్నారు.జిల్లాలో ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుతో రైతులకు గణనీయమైన లాభాలు సమకూరడమే కాకుండా, ఆయిల్ పామ్ ఇండస్ట్రీ ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆశాభావం వ్యక్తం

చేశారు. లక్కంపల్లి సెజ్ ప్రాంతంలోని రైస్ బ్రాన్ ఆయిల్, సోయా పరిశ్రమలను కూడా నెలకొల్పేందుకు స్థలాలు అందుబాటులో ఉన్నందున వీటి ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని అన్నారు. అంతేకాకుండా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రీయ విధానం ద్వారా చేపడుతున్న కూరగాయల సాగు పద్ధతులను అధ్యయనం చేసి, ఇక్కడ కూడా అదే తరహాలో కూరగాయ పంటలు సాగు చేసేలా ప్రోత్సహిస్తామని అన్నారు. ఇదిలాఉండగా, ఎల్ నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురియనందున రైతులు నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా చూసుకోవాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. నీటి లభ్యత అంతగా లేనందున యాసంగిలో వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు. స్థల పరిశీలన జరిపిన వారిలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గడ్డపోతారంలో ఎఫ్ఎస్సీ స్మార్ట్ కార్డుల పంపిణీ

భారీగా తరలివచ్చిన మహిళలు

కార్డులు అందజేసిన ప్రజాప్రతినిధులు



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 30.

గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఎఫ్ఎస్సీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10.30 గంటలకు జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గద్దె సుష్మ గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు ఎఫ్ఎస్సీ స్మార్ట్ కార్డులను అందజేశారు.కార్డులు పొందేందుకు మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో కార్యాలయానికి తరలివచ్చారు. దీంతో మున్సిపల్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది. అర్హులైన మహిళలకు ఎఫ్ఎస్సీ స్మార్ట్ కార్డులను అందజేసే ప్రక్రియను అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గద్దె సుష్మ గణేష్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలుగారి మమత, మధులత, శీను, సాయిగారు, మాజీ ఎంపీటీసీ జానాబాయి, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎఫ్ఎస్సీ స్మార్ట్ కార్డులు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.

రెడ్లరేపాకలో గొర్రెలను అపహరించిన గుర్తుతెలియని వ్యక్తులు

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ :30

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ మంగళవారం గొర్రెలను మేపి రోజువారిగా గొర్ల కొట్టంలో ఉంచగా మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు 20 గొర్రెలను అపహరించారు.ఇట్టి విషయంపై బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు నోముల మల్లేష్ తెలిపారు. రైతులు గొర్ల కాపరులు వ్యవసాయ బావుల వద్ద,గొర్ల కొట్టాల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. 0

మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా జక్కుల బాబు ఏకగ్రీవ ఎన్నిక

-రెండోవసారి అధ్యక్షుడిగా ఎన్నికైన బాబు..

-నూతన కార్యవర్గానికి మాజీసర్పంచ్ ఘన సత్కారం



చిగురుమామిడి మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30 :

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఎన్నికల అధికారి,జూనియర్ ఇన్స్ట్రక్టర్ లత ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.ఈ ఎన్నికల్లో సంఘ సభ్యులందరూ ఏకాభిప్రాయంతో జక్కుల బాబును సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జక్కుల బాబు అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఇది వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా నాగుల రాజేందర్,కార్యదర్శిగా జక్కుల మల్లేష్,డైరెక్టర్లుగా జక్కుల స్వామి,దుర్ముట్ల కనకయ్య, జక్కుల కనకయ్య,జక్కుల రవి, యాట వెంకటయ్య,యాట రాజయ్య,జక్కుల బాబు రెండోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ జక్కుల రవి నూతన అధ్యక్షుడిని,మిగిలిన కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అండర్14 బాలికల కబ్బడ్డి విభాగంలో బోయిని రేష్మ జిల్లా స్థాయికి ఎంపిక

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 14 బాలికల కబడ్డీ విభాగంలో జడ్పీహెచ్ఎస్ కూరెళ్ళ విద్యార్థిని బోయిని రేష్మ జిల్లా స్థాయికి ఎంపికైనారనీ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఏ రామానుజమ్మ తెలిపినారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినికి ప్రధానోపాధ్యాయులు ఏ వెంకట్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం, పలువురు అభినందనలు తెలిపినారు.

కెసిఆర్ ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు చేసినారనడం

సిగ్గుచేటు:కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు చేసినారు అనడం సిగ్గుచేటు. ఆత్మకూరు(ఎం)మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసి ఇచ్చినట్టు రుజువు చేస్తారా? ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగినది.రెండో విడత కూడా పార్టీలకు అతీతంగా మంజూరు చేయడము జరుగుతుంది. రాజకీయ లబ్ధి కోసం ప్రెస్ మీట్లతో డ్రామాలు చేయడం ప్రజలు గమనిస్తారు తస్మాత్ జాగ్రత్త అంటున్నారు.

ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామం బుధవారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉప సర్పంచ్,తహశీల్దార్, ఎస్సై,ఎంఆర్ఐ,జీపీఓ,గ్రామస్తులు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం



ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు30/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామం బుధవారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,ఉప సర్పంచ్, తహశీల్దార్,స్సై,ఎ ంఆర్ఐ,జీపీ ఓ,గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల సకాలంలో రుణాలు చెల్లించాలి

యాచారం, సెప్టెంబర్ 30(మీడియా టుడే):



ైతులు రుణాలను సకాలంలో చెల్లించి రూటర్ నూతన రుణాలు పొందాలని పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పిఎసిఎస్ బ్యాంక్ ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో సంఘం రూ. 28.32 లక్షల నికర లాభం సాధించిందన్నారు. 1,349 మంది సభ్యులకు రూ. 26.88 కోట్ల స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయగా, 1,180 మంది రైతుల రూ. 12.56 కోట్ల రుణాలు రెన్యువల్ అయ్యాయని వివరించారు. రైతులు సకాలంలో రుణాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిఏసి ఉపాధ్యక్షులు కారింగు యాదయ్య, మేనేజర్ ఎ. నాగ లక్ష్మి, సొసైటీ సిఈఓ (కార్యదర్శి) యమ్. నాగరాజు, డైరెక్టర్లు బొమ్మిడిక పురుషోత్తంరెడ్డి, కత్తిరెడ్డి మాధవి, కొండా మధుకర్ రెడ్డి, గోలిగే ఐలయ్య, కరంభోతు నరేందర్, పాచ్చ బాషా, మక్కపల్లి స్వరూప, ముద్దెల శశికల, కంబాలపల్లి మల్లారెడ్డి, కొండాపురం కళమ్మ, అంబోజు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

మహిళపై హత్యాయత్నం కేసులో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష

నిజామాబాద్ సెషన్స్ కోర్టు సంచలన తీర్పు

నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన పోలీస్ కమిషనర్



నిజామాబాదు సెప్టెంబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి):
నిజామాబాద్ నగరంలోని బూరుడుగల్లీ ప్రాంతానికి చెందిన జంబిలం దిలీప్ అనే నిందితుడికి మహిళపై హత్యాయత్నం చేసిన కేసులో ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి జీవీఎన్ భారత లక్ష్మీ బుధవారం తీర్పు వెలువరించారు.సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు దిలీప్ తన తల్లి , భార్య పూజ , కుమార్తె , కుమారుడితో కలిసి బూరుడుగల్లీలో నివాసం ఉంటున్నాడు. తండ్రి మరణించడంతో వారసత్వ ప్రాతిపదికన నిజామాబాద్ నగర పాలక సంస్థలో కార్మికుడిగా ఉద్యోగం పొందాడు. అయితే మద్యానికి బానిసైన దిలీప్ తరచూ మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని తన తల్లి , భార్యను వేధిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేసేవాడు. ఈ విషయం గమనించిన పక్కింటి మహిళ రేషం లక్ష్మీ, దిలీప్‌ను పలుమార్లు మందలిస్తూ తల్లి , భార్యను వేధించకుండా , మద్యం సేవించడం మానుకుని కుటుంబంతో ప్రశాంతంగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలో 2024 డిసెంబర్ 9న సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో దిలీప్ తన తల్లి , భార్యను వేధిస్తున్న సమయంలో రేషం లక్ష్మీ అక్కడికి వెళ్లి ఎందుకు ఇలా చేస్తున్నావని ప్రశ్నించింది. దీంతో ఆగ్రహించిన దిలీప్ ఆమె మెడను పట్టుకుని తిప్పుతూ గొంతు పిసికాడు. అంతేకాకుండా , గతంలో శస్త్రచికిత్స జరిగిన ఆమె కుడి కాలుపై కాలితో తన్నడంతో ఆమె కిందపడిపోయింది. అనంతరం ఆమె ఛాతిపై కూర్చుని హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు ప్రాసిక్యూషన్ అభియోగాలు నమోదు చేసింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి , నిందితుడిపై మోపిన అభియోగాలకు సంబంధించిన ఆధారాలను సేకరించి కోర్టులో సమర్పించారు.నేర విచారణలో హత్యాయత్నానికి సంబంధించిన అభియోగాలు రుజువు కావడంతో జిల్లా సెషన్స్ జడ్జి జీవీఎన్ భారత లక్ష్మీ నిందితుడు జంబిలం దిలీప్‌కు ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా వేయి రూపాయల జరిమానా కట్టని యెడల అదనముగా మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.నిందితుడిపై మరో నాలుగు క్రిమినల్ కేసులు వివిధ కోర్టుల్లో విచారణ దశలో ఉన్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. వాటిలో తన నాలుగేళ్ల కుమారుడిని బ్లేడ్‌తో గాయపరిచిన కేసు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి , సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించడంలో కృషి చేసిన బ్రీఫింగ్ ఆఫీసర్ యాదగిరి యస్.ఐ , కేసు యొక్క ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎం.డి యాసిర్ అరాఫత్, ఎస్.ఐ , కోర్టు లైజన్ ఆఫీసర్ గోవింద్, ఎస్.ఐ , పి.ఎమ్.ఎస్ కోర్టు కానిస్టేబుల్ లను , సిడిఓ పోలీసు సిబ్బందిని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అభినందించారు. నేరస్తులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా పోలీసులు వృత్తిపరమైన నైపుణ్యంతో దర్యాప్తు నిర్వహించాలని , న్యాయస్థానాల్లో కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ప్రత్యామ్నాయ సాగుతోనే భూసార పరిరక్షణ, అధిక ఆదాయం

- వాతావరణ మార్పులను తట్టుకునేందుకు 'పంట మార్పిడి' తప్పనిసరి
- ఉద్యాన పంటలు, చిరుధాన్యాలపై దృష్టి సారించాలి: తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్‌లో కోలాహలంగా సాగిన జిల్లా స్థాయి 'కిసాన్ మేళా'

తరలివచ్చిన 1100 మంది రైతన్నలు.. ఆకట్టుకున్న ప్రత్యేక స్టాళ్లు



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
(పన్నాల వివేకానంద రెడ్డి (సెప్టెంబర్ 30):
మారుతున్న తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావ ముప్పును తట్టుకోవాలంటే రైతన్నలు ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎమ్. కోదండ రెడ్డి స్పష్టం చేశారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా నీటి వనరులను ఆదా చేసే ఉద్యాన పంటలు, మిల్లెట్లను సాగు చేయడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు ఆర్థికంగా స్థిరపడవచ్చని పిలుపునిచ్చారు. బుధవారం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో వ్యవసాయ మరియు అనుబంధ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో బృహత్ 'కిసాన్ మేళా' ప్రదర్శన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ ఎమ్. కోదండ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి మేళాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మణికంట భవానీ రెడ్డి, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల నుంచి సుమారు 1100 మంది రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రైతులకు సర్కార్ ప్రోత్సాహం -- పథకాల వినియోగం పెరగాలి: సభా ప్రాంగణంలో చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ,... ఎల్ నినో వంటి ప్రతికూల ప్రభావాలను తట్టుకునేందుకు పంట మార్పిడి పద్ధతి శ్రీరామరక్ష అన్నారు. ఉద్యాన పంటలు, కూరగాయలు, పండ్ల తోటలు పెంచే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలు అందిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం విరివిగా అందిస్తున్న పచ్చిరొట్ట ఎరువు విత్తనాలు, ఫెర్టిలైజర్ బుకింగ్ అప్లికేషన్, రైతు భరోసా, రైతు భీమా, సాయిల్ హెల్త్ కార్డ్ (భూసార పరీక్ష పత్రాలు) తదితర సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని కోరారు.ఆకట్టుకున్న సాంకేతిక విజ్ఞాన ప్రదర్శన: కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ ప్రైవేట్,ప్రభుత్వ రంగానికి చెందిన ప్రదర్శన స్టాళ్లను ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించారు. రైతులకు ఆధునిక యంత్ర పరికరాలు, జీవ ఎరువులు, సేంద్రీయ ఎరువుల వాడకం, విత్తన రకాలు మరియు పురుగు మందుల సమర్థ వినియోగంపై నిపుణులు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ సంక్షేమ పథకాల అమలు గురించి, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుమోహన్ పొలం బడి, క్షేత్ర ప్రదర్శనల గురించి వివరించారు. క్రీడా (కేవీకే) శాస్త్రవేత్త శ్రీకృష్ణ శాస్త్రీయ కూరగాయల సాగుపై, ఉద్దమర్రి గ్రామానికి చెందిన రైతు ప్రసాద్ రెడ్డి ప్రకృతి వ్యవసాయంలో తన అనుభవాలను పంచుకున్నారు. ఈ బృహత్ మేళాలో కమిషనర్ ఆఫీస్ స్పెషల్ ఆఫీసర్/డిడిఏ జి. అనిత, డిహెచ్ఎస్ఓ ఎన్. శ్రీధర్, డివిఎస్ఓ వెంకయ్యలతో పాటు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆర్టీఏ కమిటీ సభ్యులు జైపాల్ రెడ్డి, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ మన్నె రాజు, మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, ఎల్లంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ లావుద్య శ్రీదేవి, జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, మేడ్చల్ ప్యాక్స్ చైర్మన్, వివిధ మండలాల ఏఓలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు రైతన్నలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవాలు.. గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

బాలల హక్కులు, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : అధికారులు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా
హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసోత్సవాలతో పాటు గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి సంపత్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లల పోషణ, ఆరోగ్యం, బాలల రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ప్రాజెక్టు సీడీపీఓ సుశీల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్య, పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. శిశువు జన్మించినప్పటి నుంచి తొలి వెయ్యి రోజుల్లో పోషణకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యతను వివరించడంతో పాటు



అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, ఇంటికి అందించే పౌష్టికాహారం, వేడి వండిన భోజనాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీపై చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజు అవగాహన కల్పించారు. బాలల హక్కులు, బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం శిక్షార్హమని వివరించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, లైంగిక వేధింపుల నుంచి బాలల రక్షణ కోసం రూపొందించిన పోక్సో చట్టం-2012, పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం-2009పై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే బాలల పరిరక్షణ కమిటీ బాలల సమస్యలను గుర్తించి వారి రక్షణ కోసం కృషి చేస్తుందని తెలిపారు. బాలలకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొలిపాక తిరుపతి, వార్డు సభ్యులు కిష్టయ్య, ఉమా, సీడీపీఓ సుశీల, అంగన్వాడీ సూపర్‌వైజర్ జయప్రద, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు గణేష్, రమేష్, అంగన్వాడీ టీచర్ రాజమణి, కార్యకర్త రేణుక, మహిళా సంఘాల సభ్యులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి సభకు తరలిన హుస్నాబాద్ కాంగ్రెస్ శ్రేణులు

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం:-
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్న సభకు హుస్నాబాద్ మండల కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్న రాజు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సిరిసిల్లకు వెళ్లి సీఎం రేవంత్‌రెడ్డి సభలో పాల్గొన్నారు. సభకు వెళ్లిన వారిలో



హుస్నాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు సిరిసిల్ల సభకు తరలివెళ్లడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

ఐక్యతతో శివాలయ పునర్నిర్మాణం

లింగంపేట్‌లో ఆధ్యాత్మిక శోభ

జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 30
జగిత్యాల పట్టణం లోని 13వ వార్డు లింగంపేట్‌లోని శ్రీ శివాలయం టెంపుల్ మరమ్మత్తు కార్యక్రమాలను బుధవారం వైభవంగా చేపట్టారు.ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా స్థానిక గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని తమ పవిత్రమైన సేవలను అందించారు.భక్తులు తమ సొంత ట్రాక్టర్ల ద్వారా ఆలయ ఆవరణకు అవసరమైన మొరం ను ఉచితంగా తరలించి తమ ఉదారతను చాటుకున్నారు.మరోవైపు, జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగంపేట్ శ్రీనివాస్ ప్రత్యేక అభ్యర్థన మేరకు కొండ లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. ఆలయ మరమ్మత్తుల నిమిత్తం తన వంతు సహాయంగా మూడు టిప్పర్ల మొరం లభించేలా తగిన ఏర్పాట్లు చేశారు.ఆధ్యాత్మిక చింతనతో ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పూనుకోవడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.ఆలయ అభివృద్ధికై నిస్వార్థంగా ముందుకు వచ్చి సహకరించిన గ్రామస్తులకు,



ప్రజాప్రతినిధులకు నాయకులకు 13వ వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి-శ్రీనివాస్ దంపతులు ధన్యవాదాలు తెలియజేశారు.

సిర్గాపూర్ పోలీస్ స్టేషన్, కంగ్టి సర్కిల్ కార్యాలయాల తనిఖీ





నారాయణఖేడ్ సిర్గాపూర్ పోలీస్ స్టేషన్‌తో పాటు కంగ్టి సర్కిల్ కార్యాలయాన్ని సంగారెడ్డి జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీస్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అనంతరం కంగ్టి సర్కిల్ కార్యాలయాన్ని కూడా తనిఖీ చేసి, పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.

వికసిత్ భారత్ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు.

వీడియో టుడే అచ్చంపేట
(సెప్టెంబర్ 30):



బీజేపీ సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా అచ్చంపేట నియోజకవర్గం వంగుర్ మండలం రంగాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం మండలాధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి అధ్యక్షతన వికసిత్ భారత్ 2047 పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.మొదటి,ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు,జిల్లా ఉపాధ్యక్షులు రాగి రామకృష్ణారెడ్డి,భీమయ్య, శంకర్ మాదిగ, సైదులు,జగన్మోహన్ రెడ్డి,గొడుగు మల్లేష్,శివ, శేఖర్,నరేష్,నాగేష్.తదితరులు పాల్గొన్నారు. అనంతరం గున్న ఆనంద్ రెడ్డి, మరియు రాచూరి బీరయ్య, కలిసి ప్రాథమిక పాఠశాలలోని ద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ ను 90 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.

సర్పంచ్ రవి నాయక్‌ను పరామర్శించిన టీజేపీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ నాయక్



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే,చెన్నారావుపేట, సెప్టెంబర్ 30
మండలంలోని ధర్మతండ గ్రామపంచాయతీ సర్పంచ్ బోడ రవి నాయక్‌ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జాటోతు యాకూబ్ నాయక్ పరామర్శించారు.రవి నాయక్ తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన సమయంలో గడ్డితో కూడిన చిత్తడి ప్రదేశంలో పాము కాటుకు గురయ్యారు. వెంటనే చికిత్స నిమిత్తం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న జాటోతు యాకూబ్ నాయక్ ఆసుపత్రికి వెళ్లి రవి నాయక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మనోధైర్యం కల్పించడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిత్తరంజన్, కరోబార్ శ్రీనివాస్, డాక్టర్ మోర్రీ రాజు, జాటోతు సునీత, బోడ సునీత తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి పాటకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డ్యాన్స్

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30 :



సిరిసిల్ల ముఖ్యమంత్రి పర్యటన లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్యకర్తలతో కలిసి రేవంత్ రెడ్డి పాట పై డ్యాన్స్ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు, ఆది శ్రీనివాస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి సభకు స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన వేదుకల్లో ఆది శ్రీనివాస్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక గీతం వినిపించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆది శ్రీనివాస్ ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. తమ నియోజకవర్గ ప్రజాప్రతినిధి స్వయంగా కార్యకర్తల మధ్య చేరి పాటల తాళానికి అనుగుణంగా అడుగులు వేయడంతో అక్కడి శ్రేణుల్లో రెట్టింపు జోష్ కనిపించింది. సభా ప్రాంగణానికి వెళ్లే మార్గంలో జరిగిన ఈ సందడి, శాసనసభ్యుల డ్యాన్స్ స్థానికులను, పార్టీ కార్యకర్తలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ ముఖ్య నేతలు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా కోహెడ మండలం:-
కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మహిళా అత్యాచారం కేసులో నిందితుడు దండవేని ఇస్తారి (58) సంవత్సరాలు అనే వ్యక్తికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు 5,01,000 రూ॥లు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి వై. జయప్రసాద్ తీర్పు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, ఒంటరిగా ఉన్న మహిళపై దండవేని ఇస్తారి (58) అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోహెడ పోలీస్ స్టేషన్‌లో 2019 ఏప్రిల్ 27న కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసులో దర్యాప్తు అధికారి అప్పటి హుస్నాబాద్ సీఐ ఎ. శ్రీనివాస్ సమగ్ర దర్యాప్తు నిర్వహించి, పూర్తి సాక్ష్యాధారాలను సేకరించి పటిష్టమైన ఛార్జిషీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేయడమైనది. విచారణ సందర్భంగా లిప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మరాములు వాదనలు వినిపించగా, ప్రస్తుత హుస్నాబాద్ సీఐ కే. శ్రీధర్ , సాక్షాలు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి , సీడీఓ జె. వేణు గోపాల్ , భరోసా ఇన్చార్జ్ అధికారి ఇన్స్పెక్టర్ బి.దుర్గా, భరోసా లీగల్ అధికారి సౌమ్య, భరోసా సిబ్బంది సమన్వయంతో కేసు విచారణలో సహకారం అందించరు.సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు ఇతర ఆధారాలను పరిశీలించిన సిద్దిపేట 1ర్ ూణజీ న్యాయస్థాన న్యాయమూర్తి వై. జయ ప్రసాద్ లి నిందితుడిని దోషిగా నిర్ధారించి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 5,01,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులను, సిబ్బందిని సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. సమాజంలో మహిళల భద్రతకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, నేరస్థులకు శిక్ష పడేలా చేయడంలో రాజీ పడబోమని ఈ సందర్భంగా సిపి స్పష్టం చేశారు.

సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం

- చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి



పాలడుగుల నాగరాజు,మీడియా టుడే, చెన్నారావు పేట, సెప్టెంబర్ 30
మండలం లోని అమీనాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి పాలకవర్గం, సభ్యులందరం కలిసి కృషి చేస్తామని సంఘం చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు.చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 72వ వార్షిక సర్వసభ్య సమావేశం చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ద్వారా స్వల్పకాలిక రుణాలు పొందిన రైతులు సకాలంలో రుణాలు చెల్లిస్తే 3 శాతం వడ్డీ రాయితీ పొందే అవకాశం ఉందన్నారు. రైతులందరూ సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.అమీనాబాద్‌లో యూనియన్ బ్యాంక్ నూతన శాఖ మంజూరైందని, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో బ్యాంకు శాఖ ఏర్పాటు కానుందని తెలిపారు. బ్యాంకు శాఖ కోసం సంఘానికి చెందిన గదులను లీజుకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు ఏర్పాటుతో రైతులు, గ్రామ ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని అన్నారు.సంఘ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతూ రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధన రమేష్, సర్పంచ్ దార రంజిత్, ఉపసర్పంచ్ బండి హరీష్, సహకార శాఖ నెక్కొండ సర్కిల్ సీనియర్ ఇన్స్పెక్టర్ దార విమల, డైరెక్టర్లు ఊరుగొండ లింగస్వామి, మంద యాకయ్య గౌడ్, బొంపల్లి ప్రసాద్, మంద సోమయ్య, అంబాల రవి, రాదారపు బిక్షపతి, పెంతల రమ, జోరు వీరయ్య, భూక్య నీల, పానుగంటి వీరమ్మ, దరావత్ భద్రు, రైతులు, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బకాయి చెల్లించాలని వినతి



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 30:
రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం రాయికల్ సహకార సంఘానికి బకాయి పడ్డ 12లక్షల పైచిలుకు రూపాయలను చెల్లించాలని కోరుతూ సంఘం పాలకవర్గం, రైతులు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. 12లక్షల రూపాయలను వీలైనంత తొందరలో చెల్లించాలని సభ్యులు కోరగా కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి అందుబాటులో ఉన్న నిధుల లభ్యత మేరకు ప్రతినెలా కొంత మేర చెల్లిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రవికుమార్, రైతులు పడగల రవీందర్ రెడ్డి, కురుమ మల్లారెడ్డి, కొయ్యేడి మైపాల్, జిల్లాల సుధాకర్, బేతి సత్యం, ముత్యంరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 30:
రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో బుధవారం అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో సంఘ సిఈఓ రవికుమార్ గత సంవత్సరం ఆడిట్ జమ ఖర్చుల వివరాలు...సంఘం ఆర్థిక సంవత్సరంలో 16501472 రుపాయల నికర లాభం సాదించి ఏ గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. సంఘం ఎఫ్ఈఓ గ్రాంట్ క్రింద 15,00,000 సెంట్రల్ గవర్నమెంట్ సభ్యుల వాటాకు జమ చేసిందని...ఎస్ఏఓ అండ్ ఎల్టి అప్పులు ఉన్న ఏడుగురు రైతులు సహజ మరణం చెందడంతో ఒక్కొక్కరికి పది వేల చొప్పున వారి వారసులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బేతి మోహన్ రెడ్డి, మండల వ్యవసాధికారి ముక్తేశ్వర్, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

అమృత్ 2.0 పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 30:
రాయికల్ పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశము బుధవారం మున్సిపల్ చైర్మన్ కటకం రవి అధ్యక్షతన జరిగింది. ఇందులో పట్టణములోని అన్ని వార్డులలో అమృత్ ప్రాజెక్టు నీటి సరఫరా సంబంధిత పనులు, సిసి రోడ్ల మరమ్మత్తులు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, వీధి దీపాల సమస్య గురించి చర్చించినారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మనోహర్, వైస్ చైర్పర్సన్ తురగ సౌజన్య, కౌన్సిలర్లు భుక్యా రాకేష్, ఎలిగేటి లతిక, బత్తిని మహేశ్వరి, మచ్చ గంగలక్ష్మి, కోఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ అలీ, సుదవేని లత, ఇంత్యాజ్ పర్వీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరు కాని బిజెపి కౌన్సిలర్లు..

సర్వసభ్య సమావేశానికి బిజెపి కౌన్సిలర్లు హాజరు కాలేదు. మొత్తం పన్నెండు మంది కౌన్సిలర్లలో ఐదుగురు బిజెపి కౌన్సిలర్లు ఉన్నారు. ఐదుగురు కౌన్సిలర్లు హాజరు కాకపోవడంపై పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు

-ప్రమాదాలకు ఆస్కారం

రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 30:



రాయికల్ మండలం అల్లీపూర్ నుండి శ్రీరాంనగర్ వెళ్ళే దారిలో చేతికందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతూ కనిపిస్తున్నాయి. దీంతో అటుగా వెళ్లే రైతులకు, వాహనదారులు ప్రమాదం పొంచి ఉంది. ముఖ్యంగా భారీ వాహనాలు వెళ్లే సమయంలో తీగలు తగిలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 30:
రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పంచాయతీ కార్యదర్శుల సమావేశం జరిగింది. ఇందులో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజారెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజశ్రీ, అమీర్, ప్రధాన కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా రమ్యకృష్ణలను ఎన్నుకోన్నారు. నూతన కార్యవర్గానికి ఎంపిడివో చిరంజీవి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు

అక్రమంగా మట్టి డంపింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : గంగాధర్ రెడ్డి

సెప్టెంబర్ 30.: గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామం వికర్ సెక్షన్ సమీపంలోని ఖాళీ స్థలంలో భారీగా చెరువు పూడికతీత మట్టిని డంపింగ్ చేస్తూ, స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగండ్ల, నానక్‌రామ్‌గూడ, కోకాపేట తదితర ప్రాంతాల్లోని చెరువుల పూడికతీత మట్టిని గత మూడు, నాలుగు నెలలుగా వందలాది ట్రిప్పుల ద్వారా గోపన్‌పల్లి వికర్ సెక్షన్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలోకి తీసుకొచ్చి డంపింగ్ చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

భూపతి రెడ్డి.. ఎవరి చెవుల్లో పువ్వు పెడ్తున్నావ్

హెచ్చరించిననిజామాబాద్ ఎంపీధర్మపురి అర్వింద్

అర్సపల్లి ఆర్ ఓ బికి 100% కేంద్ర ప్రభుత్వ నిధులే



నిజామాబాదు సెప్టెంబర్ 30 (మీడియా టుడే ప్రతినిధి):
రాష్ట్రం ద్వారా బిల్లులు విడుదల చేసి, కేంద్ర ప్రభుత్వానికి బిల్లులు రైజ్ చేసిన 48--72 గంటల్లో కేంద్రం నుంచి నిధులు విడుదల అవుతాయి.నిన్న విడుదలైన రూ.14.77 కోట్లలో రూ.13.65 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులే అన్నారు నిజామాబాద్ ఎంపీధర్మపురి అర్వింద్.ఆర్ ఓ బిబిల్లుల విడుదల కోసం రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలను పలుమార్లు నేను కోరాను అన్నారు.మాధవ్ నగర్ విషయంలో రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అదనపు నిధులకు పరిపాలనా అనుమతులు ఎవరు ఇప్పించాలి?అన్నారు .భూపతిరెడ్డి ఇప్పిస్తావా ? లేదా?అనుమతులు రాకపోతే ఆర్ ఓ బి రెండో వైపు కాంట్రాక్టర్ పనులు కొనసాగించే పరిస్థితి లేదుప్రజలకు అవసరమైన ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది అన్నారు.కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకురావాలో మాకు తెలుసు. మాకు సలహాలు అవసరం లేదు,రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పని రాష్ట్ర ప్రభుత్వం చేయాలి అన్నారు.రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పరిపాలనా అనుమతులను వెంటనే ఇప్పించాలి, అనుమతులు ఇవ్వకపోతే త్వరలోనే పెద్ద ఎత్తున పోరుబాట చేపడతాం. మాధవ్ నగర్ ఆర్ ఓ బి పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగిస్తాం అన్నారు.

సేవే లక్ష్యం... సమాజమే కుటుంబం

అనంతగిరి సెప్టెంబర్ 30 మీడియా టుడే-: చచచ చీ=× రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులుచచ లిబెల్లంకొండ రవి గారుని పోలవరం సర్పంచ్ పట్టపల్లి నరేష్‌సొంత ఊరిపై మమకారం... సమాజంపై బాధ్యత... ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలనే సంకల్పం ఈ ఆలోచనలతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న వ్యక్తి లిబెల్లంకొండ రవి గారుని.విదేశాల్లో ఉన్నప్పటికీ తన పుట్టిన గడ్డను, తన ప్రజలను మరచిపోకుండా లిచీ=× రవి ఫౌండేషన్‌ని ద్వారా అనేక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్నారు. పాలవరం గ్రామంతో పాటు కోదాడ నియోజకవర్గ పరిధిలో అవసరమైన సందర్భాల్లో పేద కుటుంబాలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు సహాయం అందిస్తూ తన సేవా దృక్పథాన్ని చాటుతున్నారు. ఆధ్యాత్మిక సేవలో ముందడుగుపాలవరం గ్రామంలో పురాతన ఆలయ నిర్మాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందిస్తూ గ్రామ ప్రజల విశ్వాసాలకు, సంప్రదాయాలకు తన వంతు ప్రోత్సాహం అందిస్తున్నారు. ఆలయాలు కేవలం నిర్మాణాలు కాకుండా ప్రజల ఆధ్యాత్మిక భావాలకు ప్రతీకలనే ఆలోచనతో సేవ చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా...అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలు సహాయం కోరినప్పుడు తన వంతు చేయూత అందించడం ద్వారా లి"మనిషికి మనిషే అండ"లి అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తున్నారు. గ్రామాభివృద్ధికి సహకారంపాలవరం గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నీటి సమస్యల పరిష్కారం, సామాజిక మరియు గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.బెల్లంకొండ రవి గారి సేవా ప్రయాణం ఒక వ్యక్తి చేసిన సహాయం మాత్రమే కాదు...సమాజం కోసం ముందుకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఒక స్ఫూర్తి."సంపాదించడం మాత్రమే కాదు... మన సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి తిరిగి ఇవ్వడమే నిజమైన సేవ." రవి ఫౌండేషన్‌లిలిసేవే లక్ష్యం ్ల సమాజమే కుటుంబం ్ల ప్రజలే బలం

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు..!

జగదేవ్పూర్ :సెప్టెంబర్ 30 (మీడియా టుడే)
జగదేవపూర్ : అప్పుల బాధతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న యువ రైతు కుటుంబానికి స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అండగా నిలిచారు.మండలం లోని పలుగు గడ్డ గ్రామానికి చెందిన లోకుల సాయిరాం వారం రోజుల క్రితం అప్పులు తీరక, తీవ్ర మనస్తాపంతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే.విషయం తెలుసుకున్న గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల అంజయ్య ఆధ్వర్యంలో గ్రామ నాయకులు,అందరూ కలిసి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. పార్టీ తరపున మానవతా దృక్పథంతో తక్షణ సహాయంగా రూ. 5000 /- ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పిట్టల అంజయ్య మాట్లాడుతూ యువ రైతు మరణం అత్యంత విచారకరమని పేర్కొన్నారు,భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత రైతు కుటుంబాన్ని అన్ని విధాలా అందుకోవాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి,బిఆర్ఎస్ నాయకులు నర్ర పెద్ద కనకయ్య,గువ్వ రమేష్,సుధాకర్,లక్ష్మణ్, ప్రవీణ్,కృష్ణ, నర్సింలు, కనకయ్య, నర్సింలు, స్వామి, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు



పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సముదాయం ప్రారంభోత్సవం

రాష్ట్ర ముఖ్యమంత్రి.ఎనుముల రేవంత్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే , సెప్టెంబర్ 30
రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సముదాయం ప్రారంభోత్సవం పాటు పలు అభివృద్ధి పనులు శంఖు స్థాపన చేశారు ఈ సిరిసిల్ల బహిరంగ సభలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి మొదటి అడుగు పడిందని రెండవ అడుగు సిద్దిపేట మూడో అడుగు గజ్వేల్ లో పడుతుందని అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.గతపాలకులు పడవ పెట్టిన మలక్పేట రిజర్వాయర్ కాలువ భూసేకరణ పనులకు ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారు. వేములవాడ దేవాలయానికి గత పాలకులు సంవత్సరానికి 100 కోట్లు ఇస్తామని చెప్పి మోసం చేస్తే నేటి ప్రభుత్వం 250 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తుంది. గత ప్రభుత్వం నేతన్నలకు పెట్టిన 375 కోట్ల బకాయిలు చెల్లించడం తో పాటు గత సంవత్సరం 6 కోట్ల 90 లక్షల మీటర్ల చీర ఉత్పత్తి ఆర్డర్ ఇచ్చి చేతినిండా పని కల్పించాం. అని అన్నారు.ముంపు గ్రామాల బాధితులకు పెండింగ్ ఉన్న 35 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారు. 4600 కుటుంబాలకు పైగా ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని మరో 6000 కుటుంబాల వరకు వేచి చూస్తున్నాయని వారికి కూడా ముఖ్యమంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తారు.సిరిసిల్ల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు కాలేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 9,10, 11, 12, కాలువల నిర్మాణానికి భూసేకరణ నిధులు మంజూరు చేసినందుకు సీఎం కృతజ్ఞతలు అది శ్రీనివాస్ తెలిపారు.అనంతరం సిరిసిల్ల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నేరెళ్ల బాధితులకు నేడు 5 లక్షల రూపాయల పరిహారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరకట్ట వద్ద దళితులకు సంబంధించి 300 ఎకరాల భూమి ఉందని, ఆ భూమిని పేదలకు అసైన్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రి కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను దాదాపు 200 కోట్ల రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ డిసెంబర్ 2023 లో ప్రజా పాలన రాష్ట్రంలో వచ్చిన తర్వాత రైతుల సంక్షేమం, ప్రజలకు మౌలిక వసతుల కల్పన, ప్రజల సంక్షేమం నేతన్నల సంక్షేమం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నేతన్నలకు, ముంపు గ్రామాల ప్రజల చాలాకాలం పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు.10 సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమాత్రం అమ్మలు చేయని దౌర్భాగ్యపు పాలన నడిపారు. ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన అన్ని గ్యారెంటీలను ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు





చేస్తున్నాం.నేరెళ్ల ఘటన జరిగిన సమయంలో లోక్సభ మాజీ స్పీకర్ మీరా కుమారి తీసుకొని వచ్చి న్యాయం చేయాలని పోరాటం చేశాం మా ప్రభుత్వం రాగానే నేరెళ్ల బాధితులకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకున్నాం. వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం అని అన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సస్యశ్యామలం చేసేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కోసం ఎస్సారెస్పీ వర్ధకాలువ, మిడ్ మానేరు ఎల్ఎండి ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులను నిర్మించింది. సిరిసిల్ల బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ .ధైర్యం, దైవం కలిసి వెలిసిన ప్రాంతమే సిరిసిల్లవేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో దైవ చింతన, మన పూర్వీకులు నిజాం రధాకర్లపై చేసిన విరోచిత పోరాటానికి మీరు వారసులు. సిరిసిల్ల అంటే సిరులకు నిలయం, కానీ 10 సంవత్సరాల టిఆర్ఎస్ హయాంలో ఉరి సిల్లగా మారిందని అన్నారు మనిషి నాగరికతకు మొదటి అడుగు వస్త్రం. వస్త్ర పరిశ్రమకు అసలైన చిరునామా సిరిసిల్ల. వేలాది కుటుంబాలు వస్త్ర పరిశ్రమలు నమ్ముకుని జీవనం సాగిస్తున్నాయి. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన చీరలు, అగ్గిపెట్టెలు చీరను పెట్టగల నైపుణ్యం ఇక్కడి చేనేత కార్మికుల సొంతంని సిరిసిల్ల ఉరిసిల్లగా మారితే 2009లో చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరినట్లు కేకే మహేందర్ రెడ్డి తయారు చేసుకున్న స్థితిలో కేటిఆర్ చేరి 171 ఓట్లతో చావు తప్పి గెలిచారు. సిరిసిల్ల ప్రజలు వేసిన ఓట్లతో వేల కోట్లు అక్రమ సంపాదన సంపాదించుకొని ప్రపంచంలోనే ధనిక కుటుంబంగా కేసిఆర్ కుటుంబం ఆవిర్భవించింది.2009 నుంచి 2023 వరకు అరడజనుసార్లు.. జరిగిన ఎన్నికలలో కేటీఆర్ గెలిచినప్పటికీ చేనేత కార్మికుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేదు? కార్మికుల గల్ఫ్ వలసలు ఎందుకు ఆగలేదు ప్రజలు ఆలోచన చేయాలి. గల్ఫ్ వెళ్లిన కార్మికులు అక్కడ ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం శవాలను తెచ్చుకునే పరిస్థితి కూడా లేదు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ఒక క్షణమైన ఆలోచన చేయలేదు. గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ చేయాలని ఇక్కడి స్థానిక నాయకులు కోరితే ప్రమాదవశాత్తు విదేశాలలో ఇక్కడ కార్మికులు మరణిస్తే శవాన్ని తేవడంతో పాటు సంబంధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు సహాయం అంది చెప్పాల్సిన ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని అన్నారు. 2004,2006,2008 మూడుసార్లు కరీంనగర్ జిల్లా ప్రజలు కేసీఆర్ను ఎంపీగా గెలిపించారని అయినప్పటికీ 2009 లో పాలమూరుకు కేసీఆర్ వలస వచ్చారు. ప్రజలను మోసం చేసిన కల్వకుంట్ల కుటుంబం లక్ష కోట్ల అవినీతి చేసింది. అమెరికాలో ఎన్ని బాత్రూం కడిగిన వేల కోట్లు ఎలా సంపాదించారో సంబంధిత కేటీఆర్ బయట పెట్టాలి. గోదావరి జలాలను అడ్డం పెట్టుకొని రవీందర్ రావు సంతోష్ రావు తారకరామారావు మానేరు ఇసుకను దోచుకున్నది వాస్తవం కాదా, వీటికి సజీవ సాక్ష్యం నేరెళ్ల బాధితులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు కీలకపాత్ర పోషించిన లోక్సభ మాజీ స్పీకర్ మీరా కుమారి జగ్జీవన్ రామ్ బిడ్డను ఇక్కడికి తీసుకుని వస్తే పోలీసులతో నిర్బంధించిన మాట వాస్తవం కాదా. మేడ్ మానేరు డ్యాం ముంపులో కొంప పోయిందని కెసిఆర్ కుటుంబ సభ్యులు ఇండ్ల స్థలాలు పొందలేదా? అని అన్నారు సిరిసిల్ల ప్రజల ఓట్లు కేటీఆర్ కు పచ్చ నోట్లుగా తయారయ్యాయి. వేములవాడ శివయ్య, భద్రాచలం రామయ్యను మోసం చేసినవాడు కేసీఆర్ ఒక్కడు మాత్రమే. అన్నారు వెయ్యి రోజుల ప్రజా పాలనలో 1741 కోట్లు నేత కార్మికుల కోసం ఖర్చు చేయడం జరిగింది. వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లాకు 1700 కోట్లు నిధులు మంజూరు చేసాం. నూలు డిపో వేములవాడలో ఏర్పాటు చేశాం. వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. ఎమ్మార్వో కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాం. సిరిసిల్లలో మార్పు రాబోతుంది. ప్రజల కలలో ఆనందం కనిపిస్తుంది. రాబోయే శాసనమండలి ఎన్నికలలో ఒక పద్మశాలి బిడ్డను శాసన మండలికి పంపించాలి. రాబోయే ఎన్నికలలో సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన అభ్యర్థికి మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తాం. మానేరు నది మీద కట్టిన చెక్ డాంలు కొట్టుకపోయి కేసీఆర్ ఇంట్లో నోట్ల కట్టలుగా తేలాయి. కాలేశ్వరం ప్యాకేజీ 9 10, 11,12 పూర్తి చేయకుండా పెండింగ్ పెట్టడం వల్ల ఇక్కడ రైతులకు గోదావరి నీళ్లు చేరలేదు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే హరీష్ రావు కేటీఆర్ ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రులు అయితే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క మంత్రులు అయ్యారు.కుటుంబ పాలన కావాలో ప్రజా పాలన కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి. గత పాలకులు ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించారా? 10 సంవత్సరాలు పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించేందుకు సరిపోలేదా?గత పాలకులు కనీసం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆడపిల్లలకు ఇచ్చే బతుకమ్మ చీరలో కమిషన్ కొట్టేసారని సీఎం ఆరోపించారు. బతుకమ్మ చీరలకు 350 కోట్ల రూపాయల బకాయిలు ప్రజా ప్రభుత్వం చెల్లించింది. రేషన్ కార్డులు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సన్నబియ్యం వంటి పథకాలు గత పాలకులు అమలు చేయలేదు. కోటి ఆరు లక్షల కుటుంబాలకు మూడు కోట్ల 46 లక్షల లబ్ధిదారులకు నేడు సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేస్తున్నాం. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారు. మహిళల కోసం 12 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఉచిత బస్సు కింద చెల్లించింది. గత పాలకులు ఇచ్చిన బతుకమ్మ చీరలు ఎప్పుడు ఆడపిల్లలు కట్టుకోలేదు. ఈ పండుగకు చిలక చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. రైతు భరోసా కింద 36000 కోట్లు రుణమాఫీ కింద 20614 కోట్లు రైతులకు చెల్లించాము. 75 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు చెల్లిస్తున్నాం, రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు చెల్లించాం. నేటి పాలనలో శ్రీకాంతచారి తల్లి మహిళా కమిషన్ సభ్యురాలు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాం. ప్రత్యేక సలహాదారులు సుదర్శన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ వేమూరి నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లురవి, చామల కిరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, ప్రభుత్వ సలహాదారు వర్కర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం బీర్ల ఐలయ్య, మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మేడిపల్లి సత్యం కవంపల్లి సత్యనారాయణ, మదన్మోహన్ రావు లక్ష్మీ కాంతరావు డాక్టర్ సంజయ్ శ్రీ గణేష్ నాగరాజు, కుంభం అనిల్ రెడ్డి నవీన్ యాదవ్, సంపత్ కుమార్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.